9-11Pg1exHMNWJQE 1 GNT_9-11Pg1exHMNWJQE.qxd 09/Nov/25 12:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us:
www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 278 పేజీలు: 12 వెల: 8.00



శనివారం మంగళం ఎర్రచందనం డిపోలో చెట్లు పరిశీలిస్తున్న డిసిఎం పవన్‌కళ్యాణ్

ప్రతి ఎర్రచందనం దుంగకు

## ఇక బార్ కోడ్

జియో ట్యాగింగ్ ద్వారా లైవ్ ట్రాకింగ్

ఎన్ని లక్షల ఎర్రచందనం చెట్లు కొట్టేశారో ప్రపంచానికి తెలియాలి: డిసిఎం పవన్

**సచివాలయం,నవంబరు 8,ప్రభాతవార్త:** స్మగ్లర్ల చేతిలో అక్రమంగా నరకగా అటవీశాఖ అధికారులకు పట్టుబడిన ప్రతి ఎర్రచందనం దుంగకు ప్రత్యేక బార్ కోడ్,జియో ట్యాగింగ్‌తో లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,అటవీ పర్యావరణ >>2

# ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి

వారంలో ఒకరోజు ప్రజాప్రతినిధులంతా ప్రజావేదికద్వారా అర్జీలు స్వీకరించాలి

పింఛన్ల కార్యక్రమంలో ప్రతి ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపిలు పాల్గొనాలి

'పేదలకు సేవలో' కార్యక్రమంలో నాయకులందరూ పాల్గొనాలి

పార్టీ కార్యాలయ విభాగాల సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు



శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన టిడిపి అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు

**గుంటూరు, నవంబరు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ కార్య క్రమాలు ప్రజలందరికీ చేరేలా పార్టీ నాయకులు సమన్వయం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లోని పార్టీ కార్యాలయ విభాగాలతో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక సూచనలు చేశారు. పార్టీ కార్యకలాపాలు, ప్రజా సమస్యల పరిష్కారం, నాయకుల బాధ్య తలపై ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ >>2



శనివారం కళ్యాణదుర్గంలో భక్త కనకదాసు విగ్రహావిష్కరణలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్

ఆర్డీటి సంస్థకు

# అనుమతి సాధిస్తాం

రాష్ట్రపండుగగా భక్త కనకదాసు జయంతి

కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేష్

కురుబలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం

**కళ్యాణదుర్గం, నవంబరు 8 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి అన్న నందమూరి తారక రామారావును, పిల్లనిచ్చిన మామ మన అందరి బాలయ్యను మూడుసార్లు, మరో మామ నందమూరి హరికృష్ణను ఒకసారి గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపిన గొప్ప ప్రజలున్న జిల్లాగా అనంతపురం ఉమ్మడి జిల్లా నిలుస్తోందని జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కూటమి ప్రభుత్వ రాష్ట్ర విద్య ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో శనివారం భక్త కనకదాసు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న జయంతోత్సవాలు, విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈసందర్భంగా భక్తకనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించ >>2



## డిసెంబరు 1నుంచి శీతాకాల పార్లమెంటు

19 రోజులు సమావేశాలు

**న్యూఢిల్లీ, నవంబరు 8:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌ద్వారా ప్రకటిస్తూ,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు >>2

## పోలవరం అథారిటీ కార్యాలయం అమరావతికే

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించనున్నారు. ఈ మేరకు అథారిటీ ప్రతిపాదనను రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు ఆహ్వానించారు. కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖతో చర్చించి ఓ నిర్ణయానికి వచ్చి కార్యాలయాన్ని తరలించవచ్చేనే అభిప్రాయానికి వచ్చారు. గతంలో ప్రాజెక్ట్ అథారిటీ కార్యాలయాన్ని రాజమహేంద్రవరం తరలించాలనే ప్రతి పాదన ఉంది. ఇప్పటికే పోలవరం అథారిటీ చీఫ్ ఇంజనీర్ (పీ అండ్ డీ) ఆయన సిబ్బందిని రాజమహేంద్రవరం తరలించారు. ఇతర పాలనాపరమైన వ్యవస్థలతో కూడిన అథారిటీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని >>2



## సోమవరంలో కారు బీభత్సం

ముగ్గురు మృతి, ఏడుగురికి గాయాలు

మృతుల కుటుంబానికి తక్షణ సాయం రూ.25 వేలు అందచేత

**గండేపల్లి(కిర్లంపూడి)నవంబరు 8 ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం కారు బీభత్సాన్ని సృష్టించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం అన్నవరం వైపు నుండి రాజమేంద్రవరం వైపుకు వెళ్తున్న పెళ్లి బృందం కారు టైరు ఫంక్చర్ అయ్యి హైవే బస్ స్టాప్ వద్ద బస్సు కోసం చూస్తున్న వారిపైకి దూసుకుపోయింది. అంతటితో ఆగకుండా హైవే పక్కన బైకు ను, మూడు చక్రాల రిక్షాను ఢీకొట్టింది. దీంతో సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు (60) మోర్త కొండయ్య (30), ఏలేశ్వరం గ్రామానికి చెందిన బొప్పాయి కాయలు అమ్ముకునే కాకాడ రాజు (60) మృతి చెందారు. అలాగే బస్సుకోసం వేచి చూస్తున్న కొండ్రపు చైతన్య, చీపురుపల్లి స్రవంతి, బత్తిన భద్రరావు తీవ్రగాయాలు కాగా మరో నలుగురుకి గాయాలయ్యాయి. ఘటన స్థలానికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ చేరుకుని క్షతగాత్రులను ప్రత్తిపాడు,జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రులకి పంపించారు. ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో >>2

## హైకోర్టులో కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పలు ప్రభుత్వ రంగ సంస్థలు, విశ్వవిద్యాలయాల తరఫున వాదనలు వినిపించేందుకు ప్రభుత్వం కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లను నియమించింది. ఈ మేరకు పలువురు న్యాయవాదులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇకపై ఆయా సంస్థలకు సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాలను వీరు పర్యవేక్షించనున్నారు. నియమితులైన వారి వివరాల్లోకి వెళితే.. ఏపీ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బసు నాం >>2

కల్తీనెయ్యి నిందితుడు

# కటకటాల్లోకి

ఢిల్లీకి చెందిన అజయ్‌ని అరెస్టు చేసిన సిట్



**తిరుమల,నవంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమల లడ్డూల తయారీలో గతంలో కల్తీనెయ్యి సరఫరాకు రసాయనాలు సరఫరాచేసి కల్తీచేసిన కీలకనిందితుడ్ని సిబిఐ సిట్ అధికారులు కటకటాల్లోకి పంపారు. ఢిల్లీకి చెందిన అజయ్‌కుమార్ సుగంధ్‌ను సిట్ అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు పంపింది. ఈ కేసులో ఇదో కీలకంగా మారడంతో సిట్ మరో అడుగు ముందుకువేసింది. నాలుగేళ్ల ఢిల్లీనుండి ఉత్తరాఖండ్‌కు >>2



9-11pg2exHMNWJQE 2_9-11pg2exHMNWJQE.qxd 09/Nov/25 12:04 AM Page 1





బీహార్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

# బీహార్‌లో మరోసారి ఎన్డీయే ప్రభుత్వమే

## ఎన్నికల ప్రచారంలో మంత్రి లోకేష్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి ఘన విజయం సాధిస్తుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై ప్రజలు అత్యంత విశ్వసనీయత్తో ఉన్నారని వ్యాఖ్యానించారు. శనివారం బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పాట్నాలో పర్యటించిన ఆయన, రాష్ట్రంలో ఎన్డీయే కూటమికి మళ్లీ అధికారం కట్టబెట్టాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్షాల హామీలపై విమర్శలు గుప్పించారు. 'నేను బీహార్ రావడం ఇదే మొదటిసారి. ఇక్కడికి నేను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా రాలేదు, ఒక భారతీయుడిగా వచ్చాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నాయకత్వంపై నాకు పూర్తి విశ్వాసం ఉంది' అని లోకేశ్ అన్నారు. బీహార్ ప్రజలు మరోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసేందుకే తాను వచ్చానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళుతోందని లోకేశ్ పేర్కొన్నారు. కానీ, బీహార్‌లోని ప్రతిపక్షాలు ఒక ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగంఇస్తామని హామీ ఇస్తున్నాయన్నారు. అది నిజాయితీగా చెప్పాలంటే ఎప్పటికీ సాధ్యం కాదని విమర్శించారు. 'ప్రతిపక్షాలు ప్రజలను పరాధీనంగా మార్చాలని చూస్తున్నాయి. అందుకే ఒక ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం అంటున్నారు. మేము ఎన్డీయేలో సాధికారతను నమ్ముతాం. అందుకే మా నినాదం, ఒక ఇంటికి ఒక పారిశ్రామికవేత్త' అని లోకేశ్ వివరించారు. ఎన్నికల తొలి దశలో మాదిరిగానే, రాబోయే దశలోనూ ఎన్డీయే అద్భుతమైన ప్రదర్శన చేస్తుందని, బీహార్‌లో మళ్లీ ఎన్డీయే జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ ఏపీలో రూ.5,642 కోట్ల పెట్టుబడులు : మంత్రి లోకేష్ వెల్లడి

**విజయవాడ,నవంబరు 8,పభాతవార్త ప్రతినిధి:** తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ రూ.5,942 కోట్ల పెట్టుబడులతో 5 గిగావాట్ల సిలికాన్ ఇంగోట్,4 గిగావాట్ల టాప్‌కాన్ సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుందని మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఆ సంస్థ నాయుడుపేట ఇండస్ట్రియల్ పార్క్‌లో ఏర్పాటు చేసే యూనిట్ ద్వారా సుమారు 3,500 మందికి ఉపాధి అవకాశాలు...సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టం అభివృద్ధి చెందుతుంది.ఆ సంస్థకు 269 ఎకరాల భూములను ఏపీఐఐసీ ద్వారా రికార్డు సమయంలో అందించాం. 2024 అక్టోబరులో సంస్థతో సంప్రదింపులు ప్రారంభించాం.2025 ఫిబ్రవరికి భూములు కేటాయించాం.ఆ ప్రాంతం పోర్టుకు సమీపంలో ఉండటంతో పాటు ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రోత్సాహకాల వల్ల ఈ యూనిట్ రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ప్లాంటు సామర్థ్యాన్ని 7 గిగావాట్లకు విస్తరించాలన్న ప్రణాళిక ఉంది. దేశంలోనే రెండో అతిపెద్ద సోలార్ సెల్.మాడ్యూళ్ళ తయారీ సంస్థ రాష్ట్రానికి రావడం గర్వకారణంగా ఉంది. ఆ సంస్థకు ఏపీ స్వాగతం పలుకుతోంది. రాష్ట్రం లోని యువతకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ఉపాధి అవకాశాలను సంస్థ కల్పిస్తుంది'అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# డబ్బుకోసమే జనార్ధనరావు, సోదరునికి సాయం చేశా

## నకిలీ మద్యం కేసు విచారణలో నిందితుడు రవి వెల్లడి

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ వ్యవహారంలో ఆర్థిక ప్రయోజనాలను ఆశించే తాను అద్దేపల్లి జనార్ధనరావు, అతని సోదరుడు జగన్మోహన్‌రావులకు సాయం చేసినట్లు నిందితుడు రవి విచారణలో వెల్లడించాడు. తనకు ఇద్దరితో పది ఏళ్ల నుంచి పరిచయం ఉందనీ, ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పుడు రుణం ఇప్పించి సాయం చేశారని చెప్పాడు. 5 రోజుల కస్టడీలో భాగంగా సిట్, ఎక్సైజ్ పోలీసులు నిందితుడిని విజయవాడలోని తూర్పు ఎక్సైజ్ స్టేషన్‌లో విచారించారు.రవితో పాటు మిగిలిన నిందితులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, శ్రీనివాస్‌రెడ్డి, కల్యాణ్, రమేష్ బాబు, అల్లాభక్షలను కస్టడీకి తీసుకున్నారు. నెల్లూరులోని కేంద్ర కారాగారంలో ఉన్న రవిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి నిన్న (శుక్రవారం) విజయవాడ తీసుకు వచ్చారు. మిగితా వారికి విజయవాడ జైలు నుంచి తీసుకుని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించారు. అనంతరం వీరిని ఎక్సైజ్ స్టేషన్‌లో వేర్వేరుగా విచారించారు. తాము ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీలో భాగంగా సీసాల్లోకి మద్యాన్ని నింపామని ఒడిశా కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లు వెల్లడించారు. తమను జనార్ధనరావు రెండు చోట్ల ఉపయోగించుకున్నాడని చెప్పారు. విద్యాధరపురంలోని శ్రీనివాస వైన్స్‌లో మేనేజ్‌మెంట్ బాధ్యతలను పర్యవేక్షి ంచిన కల్యాణ్ నకిలీ మద్యం సీసాలను విక్రయించాడు. నకిలీ మద్యం సీసాలను ఎవరు సరఫరా చేశారని పోలీసులు ప్రశ్నించగా ఏఎన్ఆర్ బార్ నుంచి జగన్మోహన్‌రావు ఆటోల్లో పంపించేవాడిని అని వివరించాడు. నకిలీ సరకు అమ్మగా వచ్చిన డబ్బులను వాటా పంచుకునే వారమన్నారు. జగ్గయ్యపేటలో తనకు గతంలో పేపర్ మిల్లు ఉందనీ, నష్టాల కారణంగా జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు చెప్పాడు. 2023లో జనార్ధనరావుతో కలసి తాను గోవా వెళ్లానని విచారణలో అంగీకరించాడు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ల ఏర్పాట్లలో కీలకంగా వ్యవహరించానని చెప్పాడు. జనార్ధనరావుతో పాటు అంగోలా ఎందుకు వెళ్లావని పోలీసులు ప్రశ్నించగా డిస్టిలరీ ఏర్పాటు చేసేందుకు పరిశీలన కోసమే సెప్టెంబరు 25న వెళ్లినట్లు సమాధానమిచ్చాడు. ములకలచెరువు వ్యవహారం బయటకు రాగానే జనార్ధనరావు సూచనల మేరకు తాను అతని కంటే ముందే ఇండియాకు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో వివరించాడు. సీసాలకు అంటించే లేబుళ్లను హైదరాబాద్‌లో డిజైన్ చేయించడంలో తిరుమలశెట్టి శ్రీనివాసరావు సాయం తీసుకున్నామని అన్నాడు. లావాదేవీల వివరాలను నిందితుడి ముందుంచి వివరాలను రాబట్టారు. లేబుళ్ల తయారీ చేసిన వారికి చెల్లించినట్లు చెప్పాడు.

# ప్రతి ఎర్రచందనం దుంగకు ఇక బార్ కోడ్

>> శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టంచేశారు.ఎర్రచందనం దుంగలు పట్టుబడిన దగ్గర నుంచి అమ్మకం జరిపే వరకు అనుమతి లేకుండా ఒక్కదుంగ కూడా పక్కదారి పట్టడానికి వీల్లేదని అటవీశాఖ అధికారులకు ఆదేశించారు.లాట్లు,నంబర్లు ఇచ్చే పాత విధానాల స్థానంలో అధునాతన సాంకేతికతతో విలువైన ఎర్రచందనం దుంగలకు భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.శనివారం తిరుపతి జిల్లా,మంగళంలోని ఎర్రచందనం డిపోని పవన్ కల్యాణ్ సందర్శించారు.డిపోలో మొత్తం 8గోడౌన్లు ఉండగా,ప్రతి గొడౌన్‌ను ప్రతి దుంగను నిశితంగా పరిశీలించారు.

**దుంగల గ్రేడ్లు,స్టాక్ రిజిస్టర్ల పరిశీలన:** ఎర్రచందనం దుంగల గోడౌన్ పరిశీలనకు వెళ్లిన పవన్‌కళ్యాణ్ మొదటి గోడౌన్‌లో భారీ సంఖ్యలో ఉన్న దుంగలను చూసి ఆశ్చర్యం వ్యక్తంచేశారు.ఎర్రచందనం స్మగ్లింగ్ కోసం ఇంత పెద్ద ఎత్తున వృక్ష సంపద విధ్వంసం జరుగుతోందా? అని అంటూ అధికారులను ప్రశ్నించారు.అక్కడ సందర్శనకు ఉంచిన దుంగలను గ్రేడ్ల వారీగా పరిశీలించారు.ఎర్రచందనంతో తయారు చేసిన విగ్రహాలు,బ్రీడ్స్,చిన్న చిన్న వస్తువుల తయారీ కోసం కట్‌చేసి అమ్మకానికి ఉంచిన చిన్నచిన్న ముక్కలు,ఔషధాల తయారీలో వినియోగించే ఎర్రచందనం రంపపు పొట్టును పరిశీలించారు.అనంతరం అదే గోడౌన్‌లోని దుంగల రిజిస్టర్‌ను పరిశీలించారు.

**ప్రతి గోడౌన్ కలియదిరుగుతూ..ప్రతి దుంగని పరిశీలిస్తూ..** మంగళం ఎర్రచందనం డిపోలో ఉన్న మొత్తం 8గోడౌన్లలో పవన్ కలియదిరిగారు.దుంగలు పుచ్చు పట్టడం,పాడవడం లాంటివి జరిగే అవశాకం ఉందా అని అధికారులను అడగ్గా పుచ్చు పట్టకపోవడమే ప్రత్యేకత అని అధికారులు వివరించారు.

**జరుగుతున్న విధ్వంసం ప్రపంచానికి తెలియాలి:** డిపోలో పెద్దఎత్తున నిల్వ ఉంచిన దుంగలను చూసి అక్రమార్జన కోసంఅడవుల్లో ఇంత పెద్దఎత్తున విధ్వంసం జరుగుతుందా అని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని లక్షల చెట్లను చందనస్మగ్లర్లు నరికి వేయడం కారణంగా డిపోల్లోకి ఇన్ని లక్షల దుంగలు చేరాయన్నారు.స మ్గర్లు ఎంతసంపద దోచుకోవడానికి ప్రయత్నించారో, ఎన్ని లక్షల చెట ్లను నరికేశారో ప్రపంచం మొత్తానికి తెలియాలన్నదే తన తపన అని అన్నారు.డిపోలో కలియదిరుగుతూనే ఆ ప్రాంగణలో ఆటవీశాఖ ఆధ్వర్యంలో పెంచిన మొక్కలను పరిశీలించారు.టెరోమా జెరా అనే విదేశీ జాతి మొక్కను ఆసక్తిగా తిలకించివివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఏపుగా,ఎత్తుగా ఎదిగే స్వభావం ఉన్న ఈ మొక్క ఆకులు మొత్తం రాలిపోయాక పూలతో కనువిందు చేస్తుందని అధికారులు వివరించారు.

# సోమవరంలో కారు బీభత్సం

>>మరణించిన కుటుంబాలకు ప్రభుత్వ తక్షణ సహాయం రూ. 25 వేలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందచేత: జగంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం లో శనివారం ఉదయం కారు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలు పాలైన నలుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ప్రమాద విషయం తెలిసిన వెంటనే జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘటన స్థలానికి చేరుకుని సకాలంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాటు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుకు విషయం తెలియజేసిన వెంటనే చనిపోయిన కుటుంబాలకు మట్టి ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలు తక్షణ సహాయంగా అందించాలని ఆదేశించడంతో జగ్గంపేట మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్త కొండయ్య కుటుంబానికి 25000 అందించారు.

అనంతరం ప్రత్తిపాడు మార్చురీ వద్దకు చేరుకుని చనిపోయిన సోమవరం గ్రామానికి చెందిన మోర్త ఆనందరావు కుటుంబానికి ఏలేశ్వరం గ్రామానికి చెందిన కాకాడ రాజు కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున అందజేశారు. అనంతరం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి జి జి హెచ్ సూపరెంటెండెంట్‌ని కలుసుకుని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

కిర్లంపూడి ఇంఛార్జ్ ఎస్ఐ రఘునందరావు కేసు నమోదు చేయగా జగ్గంపేట సిఐ వైఆర్. కె శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను మాజీ మంత్రి తోట నరసింహం,మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు లు పరామర్శించి మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని కోరారు.



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో వందేభారత్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో రైల్వే మంత్రి అశ్వని వైష్ణవ్

# భక్త కనకదాసుకు నివాళి అర్పించిన సిఎం చంద్రబాబు



శనివారం భక్త కనకదాసు చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** భక్త కనక దాస జయంతి సందర్భంగా ఆయనకు ఏపీ సీఎం చంద్రబాబు నివాళిని అర్పించారు.తన కార్యాలయం లోని ఆయన చిత్రపటానికి పూల మాలతో అలం కరించి,అంజలి ఘటించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు భక్త కనకదాస జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి

>> పేదల సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు కార్యకర్తల బీమా, చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. పార్టీ కార్యకర్తల బీమాకు సంబంధించిన లెటర్లు ఇంకా అందించని వారి వివరాలను సేకరించి తనకు అందజేయాలన్నారు."పేదలకు సేవలో" కార్యక్రమానికి క్రమం తప్పకుండా తాను హాజరవుతున్నానని, నాయకులు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రజా సేవలో నేతలు నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యక్రమాలకు నాయకులు తప్పనిసరిగా హాజరై ఫీల్డ్‌లో ఉండాలని స్పష్టం చేస్తూ, ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా తీసుకెళ్లాలని గుర్తుచేశారు.ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. నిన్న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి అనూహ్య స్పందన, విశేష ఆదరణ లభించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రతి నాయకుడు ప్రత్యేక సమయం కేటాయించాలని కోరారు. ఇక నుండి ప్రతి ప్రజాప్రతినిధి వారంలో ఒకరోజు ఖచ్చితంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించాలి. అర్జీల పరిష్కారాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాకు నియమించిన ఇంఛార్జి మంత్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్న గ్రీవెన్స్ వివరాలను తెప్పించుకొని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని సమస్యల పరిష్కారం వేగవంతం చేయాలని, నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయిలో, అక్కడా పరిష్కారం చూపకపోతే రాష్ట్ర స్థాయిలో పరిష్కారం చూపించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. పార్టీ నేతలు జవాబుదారీతనంతో వ్యవహారిస్తే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఉన్న పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా వైసీపీ నుండి వచ్చిన వారికి కొందరు ఎమ్మెల్యేలు ప్రాధాన్యత ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, సీనియర్లను, పార్టీ శ్రేణులను పక్కనబెట్టి కొత్తగా బయట నుంచి వచ్చిన వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. ఎమ్మెల్యేలకు నచ్చిన కార్యకర్తలే కాకుండా పార్టీలోని సీనియర్స్‌ను కూడా కలుపుకొని పోవాలని సూచించారు. ప్రతి రోజు కార్యాచరణను అమలు చేసి, వారానికోసారి విశ్లేషించి, నెలకోసారి సమీక్షించి, ప్రజల అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలు తీసుకుంటున్నానని, ప్రతిఒక్కరి పనితీరుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని చంద్రబాబు తెలిపారు.వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం వల్ల పేదలకు నాణ్యమైన వైద్యం అందడంతో పాటు పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు. శరవేగంగా మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే అసత్యాలతో అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను సమయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు, ప్రజలకు అండగా నిలబడితే జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నాడన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ శ్రేణులను చైతన్యం చేయడంపై నాయకులు దృష్టి సారించాలని కోరారు. కూటమి నాయకులతో సమన్వయం, పార్టీలో క్రమశిక్షణ, సేవా దృక్పథంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో పార్టీపై నమ్మకాన్ని మరింత బలపరచాలని సూచించారు. కూటమిలోని పార్టీలతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అదే విధంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీలను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో పార్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్డీటి సంస్థకు అనుమతి సాధిస్తాం

>> దంతోపాటు కనకదాసు సర్కిల్‌గా నామ కరణం చేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తూ భక్త కనకదాసు సామాజిక తత్వవేత్తని, ఆయన స్ఫూర్తిని కొనియాడారు. శ్రీ భక్త కనకదాసు వారసులైన కురుబలను తెలుగుదేశం పార్టీల రాజకీయంగా అన్ని స్థాయిలలో పదవులు ఇచ్చి ప్రోత్సహించిందని ఆర్థిక పథకాలు కూడా అందించి కురుబల జీవితాలను చక్కదిద్దిందని అన్నారు. కురువలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికపరమైన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గొర్రెలకు బీమా పథకాలు అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే పూర్తి చేసేది కూడా పూర్తి చేసేది కూడా మనమే కళ్యాణదుర్గం నియోజకవర్గం బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి శంకుస్థాపన చేసింది తెలుగుదేశమేనని, ఆ ప్రాజెక్టును పూర్తి చేసేది కూడా మనమేనని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు బిటిపి ప్రాజెక్టు పట్ల ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని సొంత డబ్బులు కూడా వ్యయం చేసి ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆర్డిటికీ అనుమతలు సాధిస్తాం కరువు జిల్లాలో సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తాం వెనుకబడిన అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ డి టి సంస్థకు ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం ఫైళ్ళని తానే తీసుకొని ఢిల్లీకి వెళ్లి మంజూరు చేయించేందుకు కృషి చేశామని, అనుమతులు సాధించడమే కాదు జిల్లాలో ఆర్డిటి సేవలను ప్రోత్సహిస్తామని అందుకు తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత భావితరాల భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అకుంఠిత దీక్ష దక్షతలతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల ప్రతిపక్షం పాలనలో బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు పట్టించుకోలేదని గంపెడు మట్టిని కూడా తీయలేకపోయారని విమర్శించారు. కరువు పీడిత ప్రాంతంగా అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల జీవనాడి రైతుల కలల ప్రాజెక్టు బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీకి బీసీలే బలమని అందుకే బీసీ సామాజిక వర్గాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అభివృద్ధి బాటలో నడుపుతున్నారని అన్నారు. కురుబల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కురుబలకు జీవనాధారమైన గొర్రెల పెంపకానికి రుణాలు గొర్రెలకు భీమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరం అథారిటీ కార్యాలయం అమరావతికే

>>అమరావతికి తరలి స్తామంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అథారిటీ సీఈవో,కార్యదర్శితో పాటు ఇతర సిబ్బంది, ఈ సంస్థ కార్యక లాపాలను అమరావతి నుంచి చేపట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో శుక్రవారం సీఈఓ అతుల్‌జైన్ అధ్యక్షతన పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ 17వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పనుల పురోగతి,పునరావాసం,భూసేకరణతో పాటు అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఒప్పందం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ఏపీ నుంచి జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ ఛీఫ్ నర్సింహమూర్తి పునరా వాస కమిషనర్ ప్రశాంతి హాజరయ్యారు.

# కల్తీనెయ్యి నిందితుడు కటకటాల్లోకి

>> బోలేబాబా డెయిరీకి మోనోగ్లిజారాయిడ్స్, అసిటిక్‌యాసిడ్ వంటి రసాయనాలను డ్రమ్ముల్లో పంపాడనేది ఆధారాలు రాబట్టింది. 90శాతం కల్తీనెయ్యిలో పామాయిల్ కలిపాడనేది ఇప్పుడు సంచలనం. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన సూత్రధారిలో మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిన్న అప్పన్నను సిట్ కటాకటాల్లోకి పంపింది. 2022వ సంవత్సరం నుండి 2024వరకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కుట్రలో ఇంకా సిట్ దర్యాప్తు కొనసాగిస్తూనే ఉంది. వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై సిట్ అధికారులు మరింత లోతుగా విచారణ సాగిస్తూ నిందితులను అరెస్ట్‌చేస్తుండటం జరుగుతోంది. 2020 నుండి 2024వరకు గతంలో వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏ మేరకు నిబంధనలు పాటించి నెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి అసలు సూత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే సిట్ టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను విచారణ చేసింది. ఇప్పుడు గత టిటిడి బోర్డు పెద్దలకు, అధికారులకు నోటీసులు జారీ చేసే కోణంలో అవసరమైన కీలక సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తోంది.

**మరింత లోతైన విచారణ దిశగా అడుగులు:** తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి ఎంత కాలంగా కల్తీనెయ్యి వినియోగించారు?అసలు నెయ్యిసరఫరా చేయాల్సి న సంస్థలు, కాంట్రాక్టర్ల స్థానంలో మరొకరు సరఫరా చేశారనేది సిట్ కీలకంగా సేకరించిన సమాచారం. 2024 జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన అప్పటి టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం కూడా విదితమే. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది.ఎందుకు కేసులునమోదు చేయించలేదనేది సూత్రధారుల నుండే రాబట్టేందుకు చూస్తున్నారు.

# డిసెంబరు 1నుంచి శీతాకాల పార్లమెంటు

>> అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమోదైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8శాతం ఉత్పాదకతను మాత్రమే నమోదుచేశాయి. ఆసెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

# హైకోర్టులో కొత్తగా స్టాండింగ్ కౌన్సిళ్లు

>> చారయ్య నాయుడును నియమించారు. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ తరఫున జి. సాయి నారాయణ రావు, రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) తరఫున ఎం. శివకుమార్ వాదనలు వినిపించనున్నారు. అలాగే, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి స్టాండింగ్ కౌన్సిల్‌గా వల్లభనేని శాంతిశ్రీ నియమితులయ్యారు. రాయలసీమతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలోని ఏపీ గిరిజన, సాంఘిక, బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సొసైటీలతో పాటు ఏపీ ఆశ్రమ పాఠశాలల సొసైటీకి కలిపి న్యాయవాది తర్లాడ వినోద్‌కుమార్‌ను స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి రానున్నాయి.

# యుపిలో నీట్ విద్యార్థి ఆత్మహత్య

**కాన్పూర్, నవంబరు 8:** నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థి తీవ్ర ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో చోటుచేసుకుంది. ఆత్మహత్యకు ముందు తన తల్లిదండ్రులను క్షమించమని కోరుతూ విద్యార్థి రాసిన సూసైడ్ నోట్ కంటతడి పెట్టిస్తోంది. రాంపూర్‌కు చెందిన మహమ్మద్ ఆన్ (21) నీట్ కోచింగ్ కోసం కాన్పూర్‌లోని రావత్‌పూర్‌లో ఉన్న ఓ హాస్టల్‌లో నాలుగు రోజుల క్రితమే చేరాడు.అతని రూమ్‌మేట్ ఇమ్దాద్ హసన్ ప్రార్థనలకు వెళ్దామని పిలవగా,మహమ్మద్ నిరాకరించాడు. ఇమ్దాద్ తిరిగి వచ్చి చూసేసరికి గదికి లోపలి నుంచి గడియ పెట్టి ఉంది.

# వారం - వర్జ్యం

09-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
పంచమి రా.1.59
ఆరుద్ర రా.8.10, విశాఖ కార్తె
వర్జ్యం : ఉ.7.32 - 9.03
దు.సా.4.04-4.46
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - సా.4.30-6.00

# వారఫలం

**మేషం :** రాజకీయ, పారి శ్రామిక కళారంగాల లోని వారికి కొంత అనుకూలం. అయో మయం, అస్పష్టత అనుమానాలకు దారితీస్తాయి.

**వృషభం:** జీవితభాగస్వామితో స్పర్థలు ఏర్పడ కుండా జాగ్రత్తలు తీసుకోండి. భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** సుదూర ప్రాంత ప్రయాణాలకు తాత్కాలిక విరామం ఏర్పడుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**కర్కాటకం:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడు తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగు పడు తుంది.పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**సింహం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆప్తుల నుండి ముఖ్య సమాచారం అందు కుంటారు. స్త్రీ మూలంగా ధనలాభం. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**తుల :** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం:** ఆకస్మిక ప్రయాణాలలో చేదు అనుభవాలు చవి చూడాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** స్వంత మనుషుల మీద ఆరోపణ లను ఏకపక్షముగా నమ్మకండి. పెట్టుబడులలో తొందరపాటు వద్దు. వస్త్రలాభం పొందుతారు.

**మకరం:** శత్రు వర్గము నుండి పరోక్షముగా చికాకులు ఏర్పడినా సులువుగానే తప్పించు కుంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం:** సమయమును వృథాకానివ్వకుండా అంశా లను అనుకూలముగా మార్చుకుంటారు. కీలక నిర్ణ యాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**మీనం :** ఆర్థికంగా ఋణాలు తీర్చకపోయి కొత్త ఋణాలు చేయరు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

09-11Pg3exHMNWJQET 3_09-11Pg3exHMNWJQET.qxd 09/Nov/25 12:00 AM Page 1





## కార్తికమాసం శివదర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబర్ 8 ప్రభాతవార్త** కార్తీక మాసం శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయం శివ రాత్రిని మరపించింది. ఎటు చూసినా భక్త జనమే. ఉదయం నుంచి ఆలయంలో శివ నామస్మరణతో మార్మోగింది. అయితే కార్తీక మాసంలో భక్తజనులకు సంబంధించి అవ గాహన ఉన్న ఇఒ డి.బాపిరెడ్డి చక్కటి ఏర్పాట్లు చేసారు. ఉదయం నుంచి ఆలయంలోని క్యూలైన్ల వద్ద భక్తులకు సత్వర దర్శనం-సుదర్శనం కల్పించుటకు చర్యలు తీసుకున్నారు. సాధారణంగా శని, ఆది, సోమవారాల్లో ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. అయితే కార్తీక మాసం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ సిబ్బందిని జాగృతపరచారు. ఎవ్వరికి ఇబ్బంది లేకుండా లఘుదర్శనంతో సుదర్శనం ఏర్పాటు చేసారు. కార్తిక మాసంలో శివదర్శనం శ్రేష్టమని చెబు తారు. అయితే దక్షిణ భారత దేశంలోని శైవ క్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిసు _న్నాడు. అయితే భక్తిభావంతో పంచభూత లిం గాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు సరైన సమాచారం లేదన్నారు.

# అమరావతి నుంచి జనవరిలో క్వాంటం కంప్యూటర్ ఆవిష్కరణ!

**- కుప్పంలో 7 పరిశ్రమలకు రూ. 2,203 కోట్లతో వర్చువల్ శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు**



అమరావతినుంచి కుప్పం ప్రజలు, రైతులతో వర్చువల్ విధానంలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**కుప్పం, నవంబర్ 8 ప్రభాతవార్త** పిల్లలకు ఆస్తికంటే మంచి చదువు, సంప్రదాయాలు ఇవ్వాలని తన తపన అంతా భావితరాల కోసమేనని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం అమరావతి నుంచి వర్చువల్ విధానంలో కుప్పంలో రూ2203కోట్లతో ఏర్పాటయ్యే ఆదిత్య బిర్లా, మదర్ డెయిరీ, శ్రీజ డెయిరీ, ఎస్‌విఎఫ్ సోయా, ఏస్ ఇ ంటర్నేషనల్, ఇ-రాయిస్, అలీప్ తదితర ఏడు పరిశ్రమలకు సిఎం శ ంకుస్థాపన చేశారు. అనంతరం పారిశ్రామికవేత్తలు, కుప్పం ప్రజలనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. కుప్పంలో ఇంకా 6339కోట్లతో మరో ఎనిమిది పరి శ్రమలు రానున్నాయని ప్రకటించారు. తమది సంక్షేమ ప్రభుత్వం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేశామని పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఈజ్‌ఆఫ్ డూయింగ్ విధానంలో ముందుకుసాగుతున్నామన్నారు. శు క్రవారం ఒక్కరోజే ఎస్‌ఎపిజి ద్వారా లక్ష కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇంటికో పారిశ్రామికవేత _, ఇంటికో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ)నిపుణుల ద్వారా చరిత్ర సృష్టిస్తామన్నారు. జనవరినెలలో రాజధాని అమరావతి నుంచి క్వాంటం కంప్యూటర్‌ను ఆవిష్కరిస్తామని ప్రకటించారు. రాష్ట్రానికి మున్ముందు భారీపరిశ్రమలు రానున్నట్లు చెప్పారు. వైజాగ్‌కు గూగుల్ డేటా సెంటర్ తెచ్చామని అలాగే వైజాగ్‌కు యాభై బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సేఫ్‌సిటీ, ఏరోస్పేస్, క్వాంటంవా ్యలీ, డ్రోన్ సిటీలనుఏర్పాటుచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హై డ్రోజన్ హబ్‌గా మార్చుతున్నట్లు సిఎం ప్రస్తావించారు. గతంలో తాను హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ప్రారంభించగా నేడు దేశంలోనే ప్రముఖ స్థానానికి వెళ్లిందన్నారు. గతంలో తీసుకువచ్చిన ఐ.టి.పాలసీతో నేడు విదేశాల్లో ఎంతోమంది తెలుగువారు స్థిరపడ్డారనే విషయం గుర్తు చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతులు 33వేల ఎకరాలు ల్యాండ్ పూలి ంగ్ విధానంలో ఇచ్చారన్నారు. వారికి భూములు అభివృద్ధి చేశాక కొంతమేర అప్పగించామని తద్వారా భూముల ధర అమాంతం పెరిగిందన్నారు. ప్రజలు పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తే ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం : రాష్ట్రంలో తొలిదఫా లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇందుకై డ్వాక్రా సంఘాల మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు_ చెప్పారు. పాతికేళ్ల క్రితం మహిళల అభివృద్ధికి చర్యలుచేపట్టామన్నారు. నేడు మహిళల ఖాతాల్లో 25వేల కోట్ల కార్పస్ ఫండ్ ఉందన్నారు. ఇ ంటికో పారిశ్రామికవేత్త రావాలనేది తన ఆశయమన్నారు. విద్య అనేది సమస్య కాదని ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలు ప్రోత్సహించాలని సూచించారు. స్థానిక ఉత్పత్తులు, స్థానిక వనరులను పారిశ్రామికవేత _లు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు కూడా పరిశ్రమలకు సోలార్ రూఫ్‌టాప్‌లపై దృష్టి సారించాలని సూచించారు. కుప్పంలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు నీటి ఇబ ్బంది లేకుండా కృష్ణాజలాలు తీసుకువచ్చామన్నారు. కుప్పం నుంచే బిందుసేద్యాన్ని దేశానికి పరిచయం చేశామని సిఎం గుర్తు చేశారు. కుప్పంలో పాల ఉత్పత్తి పది లక్షల లీటర్లకు చేరేలా చర్యలుచేపట్టామన్నారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్ ఛేంజర్ : కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సంజీవని ప్రాజెక్ట్ దేశానికి గేమ్ ఛేంజర్ లాంటిదని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర సన్నిధిలో రుద్రహోమం



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి కపిలేశ్వర ఆలయంలో ప్రముఖ శైవాలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా శనివారం రుద్రహోమం ఆరంభమైంది. గతనెల నుండి పలు హోమాలు చేపడుతున్నారు. శనివారం రుద్రహోమంలోభక్తులు పాల్గొన్నారు. 500 రూపాయలు చెల్లించి గృహస్థ భక్తులు ఈ హోమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## కల్యాణకట్ట, లడ్డూకౌంటర్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు

**- పరిశుభ్రత విషయంలో రాజీలేదు : అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు, సమాచారం కోసం కల్యాణకట్ట, లడ్డూవితరణకౌంటర్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు ప్రారంభిస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. లడ్డూకౌంటర్‌ల వద్ద, వైకుంఠం కంపార్టుమెంట్లలో పరిశుభ్రత విషయంలో రాజీలేదన్నారు. గోపార్క్‌టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తిరుమలలో పార్కింగ్ సమస్య, స్మార్ట్‌ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రీబుకింగ్ వంటివాటి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ తెలిపారు. అన్నప్రసాదం, క్యూలైన్లనిర్వహణ, లడ్డూకౌంటర్ విభాగాలపై భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించే సమయంలో చేతులకు గ్లౌజ్‌లు ధరించాలన్నారు. శనివారం తిరుమలలో జరిగిన సమావేశంలో సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్(ఆర్1), సోమన్నారాయణ(ఆరోగ్యం), రాజేంద్ర(అన్నదానం), ,క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## పరకామణి చోరీ కేసులో కీలక నిందితుడు సివి రవికుమార్, అతని కుటుంబసభ్యులను విచారించిన సిఐడి అధికారులు



**తిరుమల,నవంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 2023లో జరిగిన అమెరికన్ డాలర్లు చోరీ కేసులో సిఐడి అధికారులు దర్యాప్తుపురోగతి సాధిస్తున్నారు. ఈ కేసులో కీలకనిందితుడు సివి రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో అత్యంత భద్రతనడుమ విచారణ చేశారు. సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీ, న్యాయసలహాఅధికారి అడిగిన చోరీకి సంబంధించిన ప్రశ్నలకు రవికుమార్ సమాధానాలు దాటవేశారని తెలుస్తోంది. పరకామణితోబాటు పెద్దజీయర్‌మఠంలో ఉద్యోగిగా 45వేల రూపాయలు జీతం తీసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న నీకు 14కోట్ల రూపాయలకుపైగా విలువైన ఆస్తులు ఎలా సంపాదించావు ?ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు స్టాంప్‌డ్యూటీ ఫీజుకు 42లక్షలు రూపాయలు ఎక్కడ నుండి ఎవరి నుండి తీసుకున్నావు అనే ప్రశ్నలు సంధించారు. అయితే వీటన్నిటికీ అతని నుండి సమాధానాలు పొంతనలేకుండా వినిపించాడని సమాచారం. కాగా ఇదే కేసులో 2023లో తిరుమలలో పనిచేసిన గత సిఐ జగన్మోహన్‌రెడ్డిని, సిఐ చంద్రశేఖర్‌ను, ఎస్ఐ లక్ష్మీరెడ్డిలను పోలీసు అధికారులు విఆర్‌కు పంపడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ కేసులో వీరిని త్వరలోనే విచారణ చేపట్టే సూచనలు ఉన్నాయి. ఇంకా శనివారం పరకామణి డిప్యూటీ ఇఒ , కొందరు సిబ్బందిని సిఐడి విచారణ చేపట్టి అవసరమైన సమాచారం రాబట్టింది.

# పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై సిఎం చంద్రబాబుకు శ్రద్ధ లేదు :పిసిసి అధ్యక్షురాలు షర్మిళ



**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబుకు నదుల అనుసంధానంపై ఉన్న శ్రద్ధ. పోలవరం పూర్తి చేయడంపై లేదని పీసీసీ అధ్యక్షురాలు వై.షర్మిళారెడ్డి వాఖ్యానించారు. ఈ మేరకు షర్మిళ పీసీసీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. నిన్న బనకచర్ల, నేడు నల్లమల సాగర్.. పోలవరం లింక్ ప్రాజెక్టుకు అనుమతులు రాకున్నా చంద్రబాబు ఆశ మాత్రం చావలేదని షర్మిల వ్యాఖ్యానించారు. పనికి రాని ప్రాజెక్ట్ కు డీపీఆర్‌ల మీద , నిధుల సమీకరణ మీద పెట్టే దృష్టిని ఇతర ప్రాజెక్టులపై పెట్టడం లేదన్నారుజ పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై పెట్టడం లేదన్నారు. పోలవరంతో పాటు 56 ప్రాజెక్టులు పెండింగ్ లో ఉంటే, వాటిని గాలికొదిలేసి లింక్ ప్రాజెక్ట్ జలయజ్ఞానికి నిధులు లేవు కానీ.. రూ.58 వేల కోట్లతో పోలవరం నల్లమల సాగర్ లింక్ కడతారట అని ఏద్దేవా చేసారు. ఇది భారీ అవినీతికి స్కెచ్ కాకపోతే మరేంటి అని ప్రశ్నించారు. లింక్ ప్రాజెక్ట్ తో ఉపయోగం లేదని నిపుణులు మొత్తుకుంటున్నా.. డీపీఆర్ పేరిట హడావిడి ఎందుకు ? అన్నారు. పోలవరం, పెండింగ్ జలయజ్ఞం ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికున్నది సవతి తల్లి ప్రేమ అన్నారు. ఎత్తు తగ్గించి కేంద్రం అన్యాయం చేసినా నోరు మెదపనిది ఇందుకే. పోలవరం ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 కు కుదించి జీవనాడిలో జీవం తీశారు. రూ.25వేల కోట్ల ఆర్ అండ్ ఆర్ మిగులు కోసం ప్రాజెక్టుని డ్యామ్ గా మార్చారు. 7 లక్షల ఎకరాలకు, 25 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు, 30 లక్షల మందికి మంచి నీరు అందించే పోలవరం ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చి ప్రశ్నార్థకం చేశారన్నారు. బ్యారేజ్ గా తప్ప బహుళార్థక సాధకంగా పనికి రాకుండా చేశారన్నారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం అందక తీరని ద్రోహం చేశారు. జాతీయ హోదా ప్రాజెక్టుకి కేంద్రం ఇంత అన్యాయం చేస్తుంటే, మిగులు బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రయోజనాలకు సమాధి కడుతున్నారన్నారు. కూటమిలో పెద్దన్న పాత్ర పోషించే చంద్రబాబు గారు నోరుమెదపకుండా ,. లింక్ పేరుతో హంగామా చేయడం దుర్మార్గం అన్నారు. బాబుకి ఏటీఎం గా పనికొచ్చేందుకే ఈ కొత్త ప్రాజెక్టు అన్నారు. జరాష్ట్రంలో జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్ట్ ల సంఖ్య 56 అన్నారు. ఇవ్వాల్టి అంచనాల ప్రకారం పూర్తి చేయాలంటే కావాల్సిన నిధులు రూ. 60 వేల కోట్లు అవుతుందన్నారు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే అందుబాటులోకి వచ్చే సాగునీటి లభ్యత 581 టీఎంసీలు అన్నారు. సాగుబడి జరిగే అదనపు విస్తీర్ణం అక్షరాల 54 లక్షల ఎకరాలు అన్నారు. గోదావరి లింక్ ప్రాజెక్టుకు పెట్టే 80 వేల కోట్ల నిధులతో జలయజ్ఞం పూర్తి చేస్తే అదనంగా 30 లక్షల ఎకరాలకు ప్రయోజనం అన్నారు. ఇంత తెలిసి చంద్రబాబు గారు పెండింగ్ ప్రాజెక్ట్ లపై కన్నెత్తి చూడటం లేదంటే.. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంతుందో అర్థమవుతుందన్నారు.

## న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సాయం కోసం రూ. 46 కోట్లు విడుదల

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుం బాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సం బంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.


## జగన్ పేటీయం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

**శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ**

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెంచి పోషిస్తున్న పేటీఎం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. తల్లి, చెల్లిని కూడా వదలకుండా వ్యక్తిత్వ హననం చేయించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి అని విమర్శించారు. కల్తీమద్యంతో 30 వేల మంది ప్రాణాలు తీసి ఎందరో తల్లులకు గుండెకోత మిగిల్చారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టించి వారిని జైలుకు పంపుతూ.. తల్లిదండ్రులకు ఆవేదన మిగుల్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలతో జగన్ చేయిస్తున్న వికృత చేష్టల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అనురాధ సూచించారు. భాస్కర్ రెడ్డి లాంటి చెంచాలను జగన్ ఎందరిని ప్రయోగించినా.. వారంతా కటకటాల వెనక్కి వెళ్లక తప్పదని తెలిపారు. పనికిమాలిన పేటీఎం బ్యాచ్‌తో ఇంకెంత కాలం విషప్రచారం సాగిస్తారు అని ప్రశ్నించారు. తలా తోక లేకుండా అర్థం లేని వ్యాఖ్యలతో మహిళల్ని కించపరిచే మీరు అసలు మనుషులేనా అని నిలదీశారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా బుద్ధి రాలేదా అని ఆక్షేపించారు.

# ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం వైపు ఆకర్షణ పెరుగుతోంది

**- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు**



**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతి నిధి:** ప్రపంచవ్యాప్తంగా సోషలిజం పట్ల ఆకర్షణ పెరుగుతోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. తొలి సోషలిస్టు విప్లవ దినోత్సవం సందర్భంగా విజయవాడలో ఎన్‌టిఆర్ జిల్లా సిపిఎం కమిటీ ఆధ్వర్యాన రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు జరిగింది. అనంతరం మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 'సోషలిజం ఔన్నత్యం సామ్రాజ్యవాద ప్రమాదం' అనే అంశంపై శుక్రవారం రాత్రి బాగా పొద్దుపోయేంత వరకు జరిగిన సభలో బి.వి రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా ఆర్థిక రాజధాని న్యూయార్కులో సోషలిస్టు జోహ్రాన్ మమ్దాని సాధించిన ఘన విజయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్త పెత్తనం కోసం, సామ్రాజ్యవాద విధానాల అమలుకోసం ఒత్తిడి చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా చేసిన పోరాటంలో న్యూయార్క్ ప్రజానీకం సోషలిస్టు మమ్దాని వైపు నిలిచారని చెప్పారు. ఇదొక్కటే కాదని, ఇటీవల అమెరికాలో యువతపై నిర్వహించిన ఒక సర్వేలో 60 శాతం మంది సోషలిజం కావాలని కోరుకుంటున్నారని తేలిం దని చెప్పారు. రాజరికపాలన సాగిస్తున్న ట్రంప్ విధానాలపై అమెరికాలోని 200 పట్టణాల్లో నిరసన ప్రదర్శనలు భారీ ఎత్తున జరిగాయని తెలిపారు. పపంచ సంపదను దోచుకుని అమెరికాలో పెట్టడం తప్ప అక్కడ ప్రజలకు పెట్టుబడిదారీ విధానం చేస్తున్నదేమీ లేదని అర్థం అయిందన్నారు. దీంతో అక్కడి యువ తలో సోషలిజం వైపు మొగ్గు పెరుగుతోందని తేలిందన్నారు. గత 40 రోజుల నుండి అమెరికాలో పాలన నిలిచిపోయిందని, వేతనాలు చెల్లించకపోవడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేస్తున్నారని అన్నారు. అమెరికాలో ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ట్రంప్ ఓడిపోతున్నారని, రాజరికం వద్దనే ప్రదర్శనలు అందులో భాగమేనని తెలిపారు. రష్యాలో సోష లిజం పాలన కూలిపోయిన తరువాత పెట్టు బడిదారీ విధానాన్ని భరించాల్సిం దేనని ప్రజలు భావించారని అన్నారు. ఇప్పుడు వారే సోషలిజం వైపు మళ్లుతున్నారని అన్నారు. ప్రపంచంలో వ్యాపారం 40 శాతం తగ్గిందని, పెట్టుబడిదారీ విధానం క్షీణిస్తోందని చెప్పడానికి ఇదే ప్రత్యక్ష ఉదాహరణని అన్నారు. ఆ విధానం ప్రజలకు ఉపాధి కల్పించ లేకపోతోందని చెప్పారు. కష్టాల పాల్జేస్తున్న పెట్టుబడిదారీ విధానాన్ని తొల గించుకోవాలనే నిర్ణయానికి ప్రజానీకం వస్తోందని, ఈ పరిణామాలన్ని సోషలిజానిదే భవిష్యత్తు అని స్పష్టం చేస్తున్నాయని చెప్పారు. డాలర్ విలువ తగ్గు తోందని, అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత దెబ్బతీస్తోందని అన్నారు.

## అక్షరాలు పొందికగా రాయటం నేర్పిస్తున్న టీచర్ ఫిరోజ్‌బాషాకు అభినందన: మంత్రి లోకేష్




తరగతి గదిలో ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్‌బాషా

**అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పిల్లల తలరాత మార్చే విద్యను అందిస్తూ, అందమైన అక్షరాలు పొందికగా రాయడం నేర్పిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు మెయిన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషాకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా…అంటూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మేరకు శుక్రవారం సాయంత్రం ప్రకటన చేశారు. ప్రతి రోజూ ఉదయం ముందుగా స్కూలుకు వెళ్లి, సాయంత్రం అదనపు సమయం స్కూలులోనే ఉంటూ విద్యార్థులకు క్లాసులు తీసుకునే మీ కమిట్మెంట్‌కు హ్యాట్సాఫ్ అని పేర్కొన్నారు.. మీరు పిల్లలకు నేర్పిన తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ డిజిటల్ ప్రింటింగ్‌లా అందంగా ఉంది. పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో ఉన్న భయాలను పోగొట్టేందుకు, వారిలో ఒకరిగా కలిసిపోతూ ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. స్కూల్లో ప్రస్తుతం 200 మంది పిల్లలు చదువుతుండడం గొప్ప విషయం అని, ఇదే ప్రభుత్వ పాఠశాలల్లో నేను కోరుకుంటున్న మార్పు అని పేర్కొన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు తన శక్తి మేర కృషి చేస్తున్న షేక్ ఫిరోజ్ బాషాకు, సహకరిస్తున్న తోటి టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు అంటూ మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వారిపై సత్వరం చర్యలు తీసుకోవాలి

**- 17న ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ**



**చిత్తూరు, నవంబర్ 8 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడి చేసిన వారిపై సత్వరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిరసనతో పాటు ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ అన్నారు. చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో శనివారం ఎంఆర్‌పిఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరిగి నెల రోజులు కావస్తున్న ఇప్పటి వరకు పోలీసు శాఖ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. దాడికి గురైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళితుడు కావడంతోనే ఇతర శాఖలు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే రౌడీషీటర్లు ఎన్‌కౌంటర్లకు గురైతే స్పందించి సుమోటోగా కేసులు తీసుకునే మానవ హక్కుల కమీషన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని సుమోటోగా తీసుకోకపోవడం దళితులకు జరుగుతున్న అన్యాయాలకు నిదర్శ నంగా నిలుస్తోం దన్నారు. ఇటు పోలీసులతో పాటు న్యాయ విభా గాలు ఈ విషయంను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం సొంత రాష్ట్రానికి వెళ్ళిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అక్కడ సైతం ఆయనకు అధికారులు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహించడానికి ఈ నెల 17వ తేదీన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వ హిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా వున్న మాదిగ సోదరులు ఛలో ఢిల్లీ కార్యక్రమంకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కుటుంబ కలహాలతో భార్యపై హత్యాయత్నం

**- భర్త ఆత్మహత్య, కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 8 (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో దంపతుల మధ్య తలెత్తిన కుటుంబ కలహాల కారణంగా ఏర్పడ్డ వివాదం చివరకు భార్యపై హత్యాయత్నం చేసి ఆపై భర్త ఆత్మహత్య చేసుకోవడంతో హృదయ విధరకంగా సంఘటనగా మారింది . దీంతో వారిద్దరికీ చెందిన కుమారుడు, కుమార్తె అనాధలుగా మిగిలారు. ఒకపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీలో చోటు చేసుకోగా.. మరోపక్క కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ పోలీసు సర్కిల్ కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భార్య డ్రైవర్స్ కాలనీలో హత్యాయత్నానికి గురికాగా.. భర్త తాళ్లరేవు మండలం పటవల గ్రామ శివారులో ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి సంబంధించి కాకినాడ రూరల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రపాలెం ఎస్సై వీరబాబు, కోరంగి ఎస్సై పి సత్యనారాయణ తెలిపిన వివరాలు ప్రకారం ఈ ఘటనలో భార్య చీపురుపల్లి దేవి తీవ్ర గాయాల పాలై కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతుండగా.. ఆమె భర్త చీపురుపల్లి రాజేష్ (38) ఆత్మహత్యకు పాల్పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కోరంగి ఎస్సై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. బార్బర్ వృత్తి చేసుకుంటున్న రాజేష్ భార్యాపిల్లలతో కర్ణాటకలో ఉంటున్నాడు. అయితే ఇటీవల దీపావళి సందర్భంగా రాజేష్ స్వగ్రామమైన కాజులూరు మండలం శీల గ్రామానికి వచ్చారు. రాజేష్ భార్య దేవి కాకినాడ రూరల్ మండలం డ్రైవర్స్ కాలనీకి వాళ్ల పుట్టింటికి వెళ్ళగా శుక్రవారం సాయంత్రం వీరిద్దరి మధ్య కుటుంబ కలహాలు ఎక్కువ అవ్వడంతో న్యాయవాది ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రయత్నించి అనంతరం చాకుతో భార్య దేవిని భర్త రాజేష్ తీవ్రంగా గాయపరిచి వారి ఇద్దరి పిల్లలను తీసుకుని రాజేష్ స్వగ్రామమైన శీల వెళుతూ.. పటవల గ్రామపంచాయతీ పరిధిలోని మంజేరు రోడ్డు సమీపంలో తనతో పాటు తెచ్చుకున్న పాయిజన్ తీసుకుని, భార్యపై దాడి చేసిన కత్తితో అతను పీక కోసుకుని పిల్లలను అక్కడే వదిలేసి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణకు సమాచారం రాగా ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. దీనిపై కోరింగ ఎస్సై సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామపంచాయతీ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద హత్యాయత్నానికి గురైన దేవి తీవ్ర గాయాల పాలవడంతో ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నది.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ సమీపంలోని మీర్జాగూడలో కంకర లారీ, ఆర్టీసి బస్సు ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మంది మృతిచెందిన సంఘటనతో తెలంగాణ ప్రజలు ఉలిక్కిపడి నిద్రలేచి ఉక్కిరి బిక్కిరి అవుతుండగా సోమవారం రోజునే యాదృచికంగా జాతీయ హరిత ట్రిబ్యునల్ ప్రమాద భరితమైన రోడ్డు విస్తరణకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయరహదారి 163రంగారెడ్డి జిల్లాలోనిమొయినాబాద్ నుంచి వికారాబాద్ జిల్లాలోని మన్నెగూడ మధ్య విస్తరణకు అనుమతి ఇచ్చింది. జాతీయ రహదారి 163 రెండు వరుసల నుంచి ఆరు వరుసలుగా విస్తరణచేయడానికి ఎనిమిది ఏళ్ల క్రితం సిద్ధంకాగాహైదరాబాద్‌కు చెందినకొంత మంది పర్యావరణ ప్రియులు జాతీయ



హరిత ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా రోడ్డు విస్తరణలో భాగంగా900 మర్రి చెట్లను నరికి వేసేందుకు సిద్ధం కాగా వాటిని సంరక్షించేందుకు నగరంకు చెందిన పర్యావరణ వేత్తలు అడ్డుచెప్పారు. దీనితో రోడ్డునిర్మాణం విస్తరణ పనులు హరితట్రిబ్యునల్‌లో ఎటు తేలకపోవడంతో సంవత్సరాలుగా నిలిచిపోయాయి. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పట్టు వదలకుండా రోడ్డువిస్తరణకు కేసు ఉపసంహరణకు అనేకమార్గాలు ప్రత్యామ్నాయగా చూపినాఎన్‌జిటి మాత్రం పర్యావరణ, అటవీవాతావరణమార్పుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని పర్యావరణ మదింపు కమిటీమార్చి 2025లో మర్రి చెట్లను కాపాడేందుకు సమగ్ర అధ్యయనం చేయాలని సిఫార్సు నుఅనుసరించి ఎన్‌జిటి రోడ్డువిస్తరణను అబయన్స్‌లో పెట్టింది.

# మరణమృదంగం మోగిస్తున్న రహదారులు

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

జాతీయ రహదారి 163పై చెవెళ్ళ సమీపంలో మీర్జాగూడలో కంకర లారీ, ఆర్టీసి బస్సు ఢీకొన్నసోమవారం నాటి రోడ్డు ప్రమాదం దేశంలో జరిగే అనేక ప్రమాదల తరహాలో బాధిత కుటుంబాలలో విషాదం నింపి ప్రభుత్వం నమోద చేసే ప్రమాదాల చిట్టాలలో చేరుకొంది. రోడ్ల నిర్మాణాలలో లోపాలు, అతివేగం, లైసెన్స్‌ల జారీలో అక్రమాలు, డ్రైవర్ల బాధ్యతారాహిత్యం భద్రతా ప్రమాణాలు అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వెరసి రహదారులు రక్తంతో తడుస్తునాయి. చెవెళ్ళ సంఘటనలు ఎన్ని జరిగినా భారతదేశంలో ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన హేతువైన రోడ్ల స్థితిగతులను సంస్కరించబడవు. దేశంలో రోడ్డు ప్రమాదాలు ఏటేటా పెరుగుతూ యుద్ధం ఉగ్రదాడులకు మించి మరణమృదంగం మ్రోగిస్తున్నాయి. భారత దేశంలో గత సంవత్సరం 4,79,753 ప్రమాదాలు సంభవిచాయి. ఒకలక్షా 73వేల మంది మృతి చెందగా, ఐదులక్షల మంది తీవ్రగాయాలపాలైనారు ఇందులో లక్షా పదివేల మంది జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నారు. ప్రతి గంటకు 55ప్రమాదాలు, 20 మరణాలు సంభవిస్తున్నాయి. అమెరికా, కెనడావంటి అభివృద్ధిచెందిన దేశాలలో వంద ప్రమాదాలలో కనిష్ఠంగా ఒకరు గరిష్ఠంగా ఇద్దరు చనిపోతుంటే భారతదేశంలో వంద ప్రమాదాలకు32నుంచి 33మంది వరకు చనిపోతున్నారట. అంతర్జాతీయ రహదారి సమాఖ్య ప్రకారం, ఒక ప్రాణం కోల్పోతే రూ.4కోట్ల నష్టం జరుగుతుంది. భారత దేశవ్యాప్తంగా రహదారి ప్రమాదంలో రోజుకు పాదాచారులు, బస్సులు, లారీలు నడిపేవారు, కార్లు, జీపులు ద్విచక్రవాహన దారులు సగటున నాలుగు వందల మందికిపైగా చనిపోతున్నారు. అరుదుగా జరిగే ఒక ఖండాంతర విమాన ప్రమాదంలో చినిపోయే ప్రయాణీకుల సంఖ్యకంటే ఇది అధికం. విమాన ప్రమాదాలు సంభవిస్తే ప్రభుత్వాలు వెంటనేపూనుకొని అలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొంటాయి. అనేక సంస్థలతో భద్రతపై విచారణలు జరిపి వాటిని నియంత్రిస్తాయి. రోడ్డు ప్రమాదాలకు కాలం చెల్లిన, సరైన ఫిట్‌నెస్ వాహనాలు, రోడ్లు, మానవ తప్పిదాలు వంటి ప్రధాన కారణాలున్నప్పటికి మన పాలకులు అంత వేగంగా స్పందించరు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయేవారు అత్యధికంగా పేదలు ఉంటారు. అందుకే ఏలాంటి విచారణలు ఉండవు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 15లక్షల కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. తెలుగురాష్ట్రాలను ఇటీవల కర్నూలు జిల్లా చిన్నటేకూరులో బస్సు దగ్ధం సంఘటన కుదిపివేసింది. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా దారులు వెతకడం కంటే యాజమాన్యంను రక్షించడానికి మన ప్రభు



త్వాలు శ్రద్ధవహించాయి. ఓబైకును ట్రావెల్స్ బస్సు ఢీకొన్నది. అనంతరం 300మీటర్ల వరకు బైక్‌ను లాక్కొని వెళ్లిపోయింది. బైక్ బస్సు కిందిభాగంలో చిక్కుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈక్రమంలో బస్సు మొత్తానికి మంటలు వ్యాపించడంతో క్షణాల్లోనే కాలి బూడిదైంది. అయితే బస్సు లో ఉన్న ప్రయాణికుల్లో 19మంది ఎమర్జెన్సీ డోర్ పగులగొట్టుకుని నుంచి బయటకు వచ్చారు. మిగిలినవారు కాలిబూడిదయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 41మంది ప్రయాణికులున్నారు. వారిలో 11మంది సజీవ దహనమయ్యారు. మరణించిన 19మంది మృతదేహాలను వెలికితీసిన అధికారులు అక్కడే పోస్టుమార్టం పూర్తి చేశారు. మృతదేహాల గుర్తింపు కోసం డీఎన్‌ఏ పరీక్షలు చేసి వారి బంధువులకు అప్పగించారు. బస్సు ఫిటెన్స్‌పై అనేక అనుమానాలు అటువైపు ప్రజల దృష్టి మళ్ళించకుండా బైకర్‌దే పూర్తిగా తప్పనే రీతిలో కేసును తప్పుదారి పట్టించడానికి మాత్రమే పూర్తిశక్తి యుక్తులను మన పాలకులు కేంద్రీకరించారు. ప్రైవేటు బస్సులు ప్రమాదానికి గురైనప్పుడు డ్రైవర్లతో పాటు యజమానులను కూడా బాధ్యులను చేసే అంశంపై కూడా ప్రభుత్వం ఉదాసీనత ఉంటుంది. ప్రాణాంతక ప్రమాదాలను తగ్గించడానికి రవాణా శాఖ ప్రత్యేక దృష్టి సారించడంలేదు. కార్తీకపౌర్ణమి రోజు జగిత్యాల డిపో బస్సులో 170మంది ప్రయాణిస్తుంటే దాని రెండు చక్రాలు వూడిపోయి ప్రమాదం సంభవించింది. అదృష్టవశాత్తు ఎవరికి ఏం నష్టం జరగలేదు. 2014 నుండి తెలంగాణలో 2.57 లక్షల ఘటనలు జరిగాయి. ఈ ఘటనలలో 83 వేల మందికి పైగా మరణించారు. పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన యువత, నడివయస్సు వ్యక్తులు ఎక్కువగా బలవుతున్నారు. ప్రమాదం నింపిన శోకం ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా కూడా కుంగదీస్తున్నది. వాహనాల తయరీలో అధునాత భద్రత అంశాలు జోడిస్తున్నప్పటికి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆధునిక బ్రేకింగ్ వ్యవస్థలు, ఎయిర్ బెలూన్లు అందుబాటులోకి వచ్చినా సీట్‌బెల్ట్ వంటివి పెట్టుకోకపోవడంతో అవి సకాలంలో తెరుచుకోని పరిస్థితి నెలకొంది. మనదేశంలోపాదాచారుల భద్రత విషయంలో ఏమాత్రం శ్రద్ధతీసుకోవడంలేదు. అభివృద్ధి చెందిన దేశాలలో పాదాచారులకు ప్రత్యేకంగా విలువ ఇవ్వడంతోపాటు వారి ఫుట్‌పాత్‌లుంటాయి. మోటారువాహనాలకు సైకిళ్ళకు ద్విచక్రవాహనాలకు వేర్వేరు మార్గలు ఉండేలా మనం శ్రద్ధ తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రాణాంతంకంగా అంబులెన్స్ ఆలస్యం ప్రమాదాల బారినపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలిస్తే బాధితుల ప్రాణాలను కాపాడుకోవచ్చు కానీ మనం 108కి ఫోన్ చేసి చేతులు దులుపుకొంటున్నాం. అంబులెన్స్ ఆలస్యంగా రావడంతో అనేక మంది ప్రాణాలు వదులుతున్నారు. ఆసుపత్రికి రోడ్డు ప్రమాదబాధితుడి తరలించడం వల్ల ఏదైనా చట్టపరమైన ఇబ్బందులు ఎదరువుతాయే శంకతో కూడా అనేక మందికి బాధితుడికి సహాయం చేయాలే తపన ఉన్నప్పటికి సాహసం చేయలేకపోతున్నారు. చట్టం ప్రకారం ఎటువంటి ఇబ్బందులు ఉండవు కానీ మనపోలీసుల అత్యుత్సాహ ప్రవర్తన కూడాసాయం చేసే చేతులను కట్టడిచేసేలా చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు. రోడ్డుప్రమాద బాధితులకు సహాయం చేసేందుకు జనంలో చైతన్యం నింపేందుకు అవగాహన పెంచాలి. ప్రమాదాల కారణంగా ప్రాణాలు మాత్రమే పోవడంలేదు మన జిడిపిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. రాష్ట్రరోడ్డు భద్రత నిధికి సుప్రీంకోర్టు భద్రతా కమిటి సిఫార్సు చేవెళ్ల రోడ్డు ప్రమాదం పైదృష్టి సారించిన సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుభద్రత నిధినిఏర్పాటుచేయా లని సూచించింది. సుప్రీంకోర్టు నియమించిన రోడ్డు భద్రతా కమిటీ ఛైర్మన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే తనసభ్యులు సంజయ్ బందోపాధ్యాయ ఇవాళ హైదరాబాద్‌కు గురువారం వచ్చి చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సంబంధిత శాఖల అధికారుల తో సమీక్ష నిర్వహించారు. చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి గల కారణాలను కమిటీ అడిగి తెలుసుకుంది. సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ప్రమాదం జరగడానికిగల కారణాలను కమిటీకి తెలియ జేశారు. ఆర్టీసీబస్సుల ఫిట్‌నెస్ మరోసారి తనిఖీ చేయాలని, వాటితో పాటు ఇతర బస్సులు, కమర్షియల్ వాహనాలను తనిఖీ చేసి ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్‌చేయాలని అధికారులను కమిటీఆదేశించింది. ప్రతివాహనం ఇన్సూరెన్స్, పర్మిట్, ఫిట్నెస్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి విస్తరణ పనులను తొందరగా చేపట్టి పూర్తి చేయాలని ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు సూచించారు. మైనింగ్ క్వారీల నుంచి పరిమితికి మించి లోడ్ వెళ్లకుండా చూడాలని మైనింగ్, రవాణా శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. భారతదేశంలో డ్రైవింగ్ లైసెన్స్ జారీచేయడంలో కూడా అలసత్వం నెలకొంది. ట్రాఫిక్ నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఫోటోగ్రాఫర్లుగా మారికేవలంచాలానాలు వేయ డమే తమ ప్రాథమిక విధిఅన్నట్లు వ్యవహరిస్తున్నారు. డ్రైవింగ్ చేసేవ్యక్తి ఆ వాహనం నిర్వహించే శక్తి యుక్తి ఉందా ఆయనలో రక్షణాత్మక డ్రైవింగ్ విధానం ఉందా డ్రైవింగ్ నైపుణ్యం, రోడ్డుచిహ్నం అర్థం చేసుకొనే పరిజ్ఞానం ఉందా అనేవిషయం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా లైసెన్స్ జారీచేస్తున్నారు. ఇప్పుడు ఎంతోమంది డ్రైవింగ్‌తోఉపాధి పొందుతున్నా వారికి సరైన శిక్షణ లేదు. డ్రైవింగ్ నిర్లక్ష్యంతో చేయకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలి. ●

---

బీహార్

యుద్ధంలో మొదటి అంకం పూర్తయింది. అధికార, విపక్ష శిబిరాలలోని క్షతగాత్రులు తమకు తగిలిన గాయాలకు లేపనం రాసుకొంటూ మలివిడతపోరాటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఎవరి శిబిరాలలో వారు అంచనాలు వేసుకోవడం సాధారణమే అయినా, ఈసారి ఒక అసాధారణ దృశ్యం బీహార్ పోలింగ్ లో కనిపించింది. అది పోలింగ్ దాదాపు పది శాతం పెరగడం. ఈ పెరుగుదల పట్ల పరిశీలకులే కాదు, రాజకీయ పార్టీల నేతలు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఇసి అనుసరించిన 'సర్' వల్ల గత గురువారం (6, నవంబరు) మొదటి విడత జరిగిన 121 నియోజకవర్గాలలో దాదాపు 15 లక్షల ఓట్లు తగ్గడంతో ఓటింగ్ శాతం కూడా తగ్గవచ్చనే అంతా భావించారు. కానీ ఊహించనంతగా పెరగడమే ఈ ఆశ్చర్యానికి కారణం. అయితే ఈ పెరిగిన ఓట్లు ఏ పార్టీకి లభించి ఉంటాయన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అధికార ఎన్డీయే కూటమికే ఆ అదనపు శాతం లభిస్తుందని ప్రధాని మోడీ, అమిత్ షాలు అంటుండగా, ఓటింగ్ పెరిగితే అది ఎప్పుడూ విపక్షానికే అనుకూలమని మహాగఠ్ బంధన్ నేతలు లాలూ, తేజస్వియాదవ్ అంటున్నారు. రాహుల్ గాంధీ సరేసరి. ఆయన చాలా ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఎన్నికల సంఘం సర్ విధానం వల్ల బీహార్‌కు ఏదో అన్యాయం జరిగిపోతోందని కాలికి బలపం కట్టుకుని ఊరూ వాడా ప్రచారం చేసిన రాహుల్ గాంధీ మొదటి విడత పోలింగ్ తర్వాత ఆ ఊసే ఎత్తకుండా ఓటింగ్ పెరుగుదల ప్రజాస్వామ్య విజయమని వ్యాఖ్యానించడం గమనించవలసిన అంశం. పెరిగిన పదిశాతం ఓట్లలో మహిళలు, యువత ఎక్కువగా ఉన్నట్లు ఎన్నికల అధికారులు చెబుతున్నారు. వారు ఆ మాట అనగానే ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ప్రకటన చేస్తూ మహిళా సంక్షేమానికి తాము అహరహం శ్రమిస్తున్నామనీ, గెలుపొందితే వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామనీ హామీఇచ్చారు. రాష్ట్రంలోని దాదాపు 1.21 కోట్ల మంది మహిళలకు ప్రతినెలా పదివేల రూపాయలు 'సంక్షేమం' పేరుతో వారిఖాతాల్లో ఇప్పటికే జమ చేస్తుంటే వారు వచ్చి ఓటు వేయకుండా ఎలా ఉంటారు! తాము అధికారంలోకి వస్తే వచ్చే సంక్రాంతి నాటికిఒక్కో

# ఆ 'పది' ఎవరిది?

**ఎ.వి.వి ప్రసాద్**

మహిళకు 30 వేలు ఇస్తామని మహాగఠ్ బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి అయిన తేజస్వి యాదవ్ ఆశచూపినప్పుడు ఆ మహిళలు మొత్తం కదిలి వచ్చారనే అనుకోవాలి. పట్టపగలే అనేకానేక నేరాలు, ఘోరాలతో అట్టుడుకుతూ 'జంగిల్ రాజ్' గా పేరు మోసిన బీహార్‌లో, 50 శాతం ఓట్లు రావడమే అబ్బురమనుకున్న బీహార్‌లో పరిస్థితి ఎంత మారిందో ఈ ఎన్నికలను బట్టే అర్థమవుతోంది. ఇప్పుడదే రెండు ప్రధాన రాజకీయ శిబిరాల్లో ఆశలను కూడా పెంచుతోంది. రెండు కూటములు వాగ్దానాల వర్షం భారీగానే కురిపించాయి.



పోలింగ్ క్యూ

ముఖ్యంగా యువత, మహిళలు, రైతుల కోసమే తాముపుట్టినట్లుగా రెండు కూటములు విరివిగానే వాగ్దానాలు చేశాయి. ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ కూడా ఎన్నికలపై పెద్ద ఆశలే పెట్టుకుంది. విద్య, వైద్యం వంటి పలు అభివృద్ధి అంశాలపై ప్రశాంత్ కిశోర్ ( పికె) ముమ్మరంగా చేసిన ప్రచారం ఓటర్లలో కొంత మేర 'కదలిక' తెచ్చిందనే భావిస్తున్నారు. పోలింగ్ జరిగిన 121నియోజకవర్గాలలో 60శాతం దాకా గత ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించింది. మిథిల, కోసి వంటి కొన్ని ప్రాంతాలలో స్పష్టత లేకపోయినా, దాదాపు 90 నియోజక వర్గాలలో గత ఎన్నికల ఫలితాలే లభించగల వన్నది పరిశీలకుల అంచనా. తమకు కనీసం 15సీట్లు అదనంగా లభించగలవని ఎన్డీయే నేతలు అంటుండగా, తమబలం కనీసం పదిశాతం పెరుగుతుందని ఇండియా కూటమి నేతలు ఆశాభావంతో కనిపిస్తున్నారు. వారి అంచనాలు ఎలాఉన్నా, యువతను ఆకట్టుకొనడానికితేజస్వి యాదవ్ చేసినయత్నాలకు తగిన ఫలితం లభించగలదనే తెలుస్తోంది. ప్రభుత్వం అందిస్తున్నఉచితవిద్యుత్, ఉపాధి కల్పనల ప్రభావం కూడా ఎక్కువే ఉంది. ఓటింగ్ పెరగడానికి అవికూడా కారణాలే. చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్డీయేకు చేర డంతో ఎస్సీల్లోని పాశ్వాన్ ఓట్లు తమకు కలిసి వస్తాయని బిజెపి భావిస్తుండగా, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముఖేష్ సహానీ మద్దతు లభించడంతో తమకు అదనపు సీట్లు లభిస్తాయని ఆర్జేడీ భావిస్తోంది. ముస్లిం యాదవ్ సమీకరణం తమకు కలిసి వస్తుందనీ, ఇబిసిలు, దళితులు తమవెంటే ఉంటారనీ ఇండియా కూటమి లెక్కలు వేసుకొంటోంది. 1951నుంచి 2020దాకా జరిగిన అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే 42నుంచి 57దాకా మాత్రమే ఓటింగ్ శాతాలుకనిపిస్తాయి. వాటిలో తొలుత కాంగ్రెస్, తర్వాత ఆర్జేడీ, ఆతర్వాత బిజెపిజెడియు కూటమి విజయాలు సాధించి బీహార్ అభివృద్ధికి దారిచూపాయి. ఈసారి ఓటింగ్‌శాతం బాగా పెరగడానికి అభివృద్ధి కంటే పార్టీలు ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువ ప్రభావం చూపాయని అంటున్నారు. తాము తిరిగి అధికారంలోకి వస్తే వచ్చే అయిదేళ్లలో కోటి ప్రభుత్వఉద్యోగాలు కల్పిస్తామని ఎన్డీయే అంటుండగా, తామువస్తే ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని మహాగఠ్ బంధన్ నేతలు హామీలు గుప్పిస్తున్నారు. యువత అధికంగా పోలింగ్ బూత్‌ల వద్దకు రావడానికి ఇదొక కారణంగా కనిపిస్తోంది. అయితే వారిద్దరూ ఇచ్చిన హామీలు నెరవేర్చడం అంత తేలికేనా? అన్నది ఫలితాల తర్వాత, ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తెలుస్తుంది. కోటిప్రభుత్వ ఉద్యోగాలు, లేదా ఇంటికో సర్కారీ కొలువు అందమైన ఊహ మాత్రమే అని తేలితే ఆ తర్వాత ఎన్నికలకు ఇక చెప్పడానికి ఏమీ ఉండదని కూడా తెలుస్తుంది. ఏదిఏమైనా మొదటి విడతలో పెరిగిన పదిశాతం ఓట్ల పైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఆ పది శాతం ఎన్డీయేకు లభిస్తుందా, గఠ్ బంధన్ కా అన్నది 14 వ తేదీన ఫలితాల్లో తేలిపోతుంది. మరో విడతలో 122 స్థానాలకు 11న పోలింగ్ జరుగుతుంది. దానిలో కూడా ఇదే విధమైన ట్రెండ్ కనిపిస్తుందో లేదో చూడాలి. ●

---

అమెరికా

ఎలాన్ మస్క్. ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ పేరు మారుమోగిపోతోంది. నిజానికి డొనాల్డ్ ట్రంప్ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నప్పటి నుంచీ మస్క్‌పేరు వార్తల్లోకి వచ్చింది. అవన్నీ ఒక ఎత్తు. ఇప్పుడు మస్క్ పేరు వాణిజ్యరంగంలో మారుమోగుతోంది. ఇందుకు ప్రధాన కారణం లక్షకోట్ల డాలర్ల వేతన ప్యాకేజి. ఎలాన్ మస్క్ మానస పుత్రికగా భావించే టెస్లా బోర్డు ఆయనకు వేతన ప్యాకేజి లక్షకోట్ల డాలర్లు అంటే వాణిజ్య భాషలో ట్రిలియన్ డాలర్లు అన్న మాట. భారతీయ కరెన్సీలో రూ.84 లక్షల కోట్ల రూపాయలు. ఈ రికార్డు వేతన ప్యాకేజికి షేర్ హోల్డర్లు ఆమోదం తెలిపారు. 75శాతం మంది వాటాదారులు కూడా ఆమోదం తెలిపారు. వాణిజ్య ప్రపంచంలో ఇంతటి భారీస్థాయి వేతన ప్యాకేజి పొందిన మొదటి సిఇఒ బహుశా మస్క్ ఒక్కరే అవుతారు. ఇందుకు వాటాదారుల్లో పెరిగిన విశ్వాసంతోపాటు ఆయన ముందు పెద్ద లక్ష్యాలు కూడా పెట్టారు. టెస్లా విద్యుత్ కార్ల మార్కెట్ విలువలు పదేళ్లలో రెట్టింపుచేయాల్సిన బాధ్యతను ఆయన భుజాలపై ఉంచింది. టెస్లా వాహనాల సేల్స్, ఉత్పత్తి రెట్టింపు చేయడంతో పాటు పది లక్షల రోబోల ఉత్పత్తి, పంపిణీ ఆయన పర్యవేక్షించాలి. వాణిజ్య వినియోగావసరాల కోసం పది లక్షల రోబో ట్యాక్సీ వాహనాలు కూడా ప్రవేశపెట్టాలి. ప్రస్తుతం ఉన్నటెస్లా మార్కెట్ విలువలు 1.4లక్షల ట్రిలియన్ డాలర్లను 8.5లక్షలకోట్ల డాలర్లకు పెంచాల్సి ఉంటుంది. ఈ లక్ష్యాలన్నీ అధిగమిస్తే ఆయనకు 400 మిలియన్ డాలర్లఅదనపు టెస్లాషేర్లు కూడా వస్తాయి. కంపెనీ మార్కెట్ విలువలు పెరిగితే వీటివిలువ లక్షకోట్ల డాలర్లు అవు తుంది. అన్నింటి కంటే ముందు టెస్లా అధినేత 2022లో ప్రోటోటైప్ ఆప్టిమస్ అనే స్వయం చాలిత హ్యుమనాయిడ్ రోబోను రూపొందించారు. టెస్లాకార్లకు అమర్చిన కృత్రిమ మేధవ్యవస్థలే ఇందులోను ఉపయోగించారు. భవిష్యత్తులో ఆప్టిమస్ రోబోలే కీలకం అవుతాయని కూడా ఎలాన్‌మస్క్ ప్రకటించారు. అదే విధంగా స్వయంచాలిత డ్రైవింగ్ వ్యవస్థతో కూడిన టెస్లా కార్లను కూడా అమలులోకి తెచ్చే యోచన ఉంది. సెల్ఫ్‌డ్రైవింగ్ వ్యవస్థ డ్రైవర్లు ఫోన్‌లో సందేశాలు పంపినా ప్రమాదం లేని

# ట్రిలియన్ డాలర్ 'మస్క్'!

**గన్ని మోహన్**

స్థాయికి చేరుకుందని ఆయనే ధీమాగా ఉన్నారు. నిజానికి ఇటీవలికాలంలో మస్క్ వ్యాపార విలువలు మార్కెట్లలో దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో ఆయనకు విభేదాలు పొడసూపడం బహిరంగంగానే ఆయన్ను విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలతో టెస్లా షేర్లు దెబ్బతిన్నాయి. అమెరికా ప్రభుత్వం నుంచి ఆయనకు వచ్చే సబ్సి డీలను వాయిదా వేస్తూ



ఎలాన్ మస్క్

రావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదురయినా మస్క్ తట్టుకోగలిగారు. నిజానికి ట్రంప్‌నకు వెన్నుదన్నుగా నిలిచి 250 మిలియన్ డాలర్ల వరకూ ట్రంప్ విజయం కోసం ప్రచారంలో వ్యయంచేసారు. అలాగే ట్రంప్ పర్యటించిన ప్రతిచోటా కూడా ఆయన్ను వెన్నంటి నడిచి వెళ్లారు. అనూహ్య మెజార్టీతో ట్రంప్ గెలిచిన తర్వాత ఆయన చేపట్టిన గ్రేట్ అమెరికా మేక్ అగైన్ బిల్లుపై మస్క్ అభ్యంతరాలు తెలపడంతో ఇద్దరి మధ్య ఉన్న భేదాలు తారస్థాయికి చేరాయి. అక్కడితే ఆగలేదు ట్రంప్‌తో కటీఫ్ చెప్పెంతవరకూ వెళ్లాయి. అక్కడి నుంచే టెస్లా షేర్ల విలువలు మాత్రం క్షీణిస్తూ వచ్చాయి. ఇకమస్క్ చెపుతున్నట్లుగా హ్యుమనాయిడ్ రోబోలకు భారీ డిమాండ్ ఉంటుందన్న అంశంపై స్పష్టతరాలేదు. ఆటోమొబైల్ రంగంలో ఇతర పెద్ద కంపెనీల నుంచి రోబో ట్యాక్సీ పరిశ్రమలో టెస్లాకు గట్టి పోటీ కూడా ఎదురవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఇక మస్క్‌కు సొంతంగా 13 శాతం టెస్లాషేర్లు ఉన్నాయి. ఇదికాకుండా మార్కెట్ విలువలు పదిరెట్లు పెరిగితే ప్యాకేజి మళ్లీ అందుకునే అవకాశం ఉంది. గతంలో కూడా రెండుస్లారు వాటాదారుల ఆమోదంతో మస్క్ లక్షల కోట్ల ప్యాకేజిని అందుకున్నారు. అయితే న్యాయపరమైన చిక్కులతో డెలావేర్ న్యాయమూర్తి ఈ వేతన ప్యాకేజి ఒప్పందం తిరస్కరించారు. ప్రస్తుతం ఈ ఒప్పందం సుప్రీం పరిశీలనలో ఉంది. మస్క్ ప్యాకేజిని వ్యతిరేకిస్తున్న వారిలో నేషనల్ వెల్త్‌ఫండ్స్‌లో ఒకటైన నార్వే సావరిన్ వెల్త్‌ఫండ్, కాలిఫోర్నియా పబ్లిక్ ఎంప్లాయీస్ రిటైర్‌మెంట్ సిస్టమ్ వంటిసంస్థలు టెస్లాలో వాటాలు కలిగి ఉండటంతో ఈకొత్త ప్యాకేజి వ్యతిరేకిస్తున్నాయి. దీనితో ఇప్పుడు రిటైల్ ఇన్వెస్టర్లవైపు ఫోకస్ పెంచి ఆమోదం పొందగలిగారు. మస్క్ కొత్తప్యాకేజికోసం టెస్లా బోర్డు డైరెక్టర్లు ఒక మార్కెటింగ్ సంస్థతో లాబీయింగ్ చేరారన్న సమాచారంతో కార్పొరేట్ గవర్నెన్స్ నిపుణులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్యాకేజికి విముఖత వ్యక్తంచేసారు. అయితే వోట్‌టెస్లా డాట్‌కామ్‌లో పోస్టుచేసిన ఒక విడియోలో బోర్డు ఛైర్మన్ డెన్‌హోమ్, డైరెక్టర్ కథ్లీన్ విల్సన్ థాంప్సన్‌లు మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ కొత్త పేప్యాకేజితో టెస్లాకు కంపెనీలో ఓటింగ్ పవర్‌ను పెంచుతుందని కూడా నిపుణులు చెపుతున్నారు. యూరోప్ ఇతర ఆసియా దేశాల్లో కూడా తనమార్కు బిజినెస్‌వ్యూహాలుఅమలుచేస్తున్న ట్రంప్ ఇప్పుడు ఈ భారీవేతన ప్యాకేజితో కంపెనీ బోర్డు తనముందుంచిన సవాళ్లను అధిగమించే వ్యూహాలు విధిగా సిద్ధంచేసుకోవాల్సిందే. మొత్తంగా చూస్తే ప్రపంచంలోనే ఎవ్వరూ అందుకోని విధంగా మస్క్ అన్నిచోట్లా రికార్డులు నెలకొల్పిన విధంగానే ఇప్పుడు తన వేతన ప్యాకేజిని నిర్ధారించుకోవడంలో కూడా తన రికార్డు సాధించారు. అయితే తనముందు న్న వాణిజ్య సవాళ్లను ఎలా అధిగమిస్తారన్నది మాత్రం కాలమేచెప్పాలి. కేవలం టెస్లా మాత్రమే కాకుండా స్టార్‌లింక్ శాటిలైట్ సర్వీసులు కూడా ఆయనకు ఉన్నాయి. విభిన్న రంగాల్లోకి విస్తరించిన మస్క్‌కు ఈ వేతన ప్యాకేజి ఒక పెద్ద అంశంగానే భావించడంలేదు. అయితే టెస్లాను వరల్డ్ నంబర్‌వన్‌గా తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎలా ఉంటుందన్నది మాత్రం మిలియన్ డాలర్ల ప్రశ్న అనే చెప్పాలి. ●

---

# చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహకాలేవీ?

**డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు**

దేశం అభివృద్ధి చెందాలంటే పెద్ద ప్రాజెక్టు మాత్రమే కాదు చిన్నపరిశ్రమలు కూడా బలపడాలి కానీ ప్రభుత్వ దృష్టి అంతా లార్జ్ మెగా ఇండస్ట్రీస్ వైపుకే పోతోంది. పెద్ద పరిశ్రమలకు అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి ప్రోత్సాహకాలు, సబ్సిడీలు, భూములు, టారిఫ్ రాయితీలు లభిస్తున్నాయి. అదే సమయంలో కోట్లాది ఉద్యోగాలు కల్పించే ఎంఎస్‌ఎంఈలు నిశ్శబ్దంగా మూతపడుతున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉద్యోగ కల్పనలో ఎంత నిబద్ధత కలిగి ఉన్నదో ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐనీ ప్రవేశపెట్టడమే తెలియజేస్తోంది. టెక్నాలజీ అనేది మనిషి శ్రమను తగ్గించడానికి దోహదం చేయాలి కానీ మనిషికి జీవనాధార అవకాశాలను దూరం చేయడానికి దారి తీయకూడదు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో అదే జరుగుతోంది. ఇదే సోషలిజంలోనైతే ఇటువంటి కొత్త టెక్నాలజీ ప్రవేశం వలన కార్మికులు ఉపాధి కోల్పోరు. అదే కొత్త టెక్నాలజీని పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రవేశపెట్టినప్పుడు కార్మికులు ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగానికి దారితీస్తుంది. దీనివలన ఆర్థిక వ్యవస్థలో ఆదాయ అసమానతలు పెరగడం, ఇది కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లోకి పోవడం అశేష ప్రజానీకం వినియోగస్థాయి పడిపోవడం, డిమాండ్ తగ్గిపోవడం ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి దిగజారిపోతుంది. ఇటీవలనే అమెజాన్ కంపెనీలో ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ ఏఐ వినియోగం వలన 14 వేల ఉద్యోగాలు పోతున్నాయని తెలియజేసింది. ఇలా ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులు ఉద్యోగ కల్పనపై దృష్టి పెట్టకుండా ఆదాయాలను పెంపొందించుకునే దిశగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నిరుద్యోగాన్ని పెంచుతున్నాయి. ఇప్పటికే అమెజాన్ నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ వరకు ఉద్యోగం కోల్పోయే వారి సంఖ్య 80000 వరకు ఉంటుందని ఒక అంచనా. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రభావం వలన మొత్తం మీద 81 వేల 416ఉద్యోగాలు పోతున్నాయని ఒకఅంచనా. రాబోయే ఐదేళ్లలో 2026-2030 సుమారు లక్ష 30 వేల కోట్లతో దేశంలో మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్బును విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేస్తోంది. ఏఐ అభివృద్ధికి కేంద్రంగా పనిచేయడంతో పాటు విశాఖపట్నం ఒక ప్రధాన కనెక్టివిటీ హబ్‌గా మారబోతోంది అని మన పాలకులు అంటున్నారు. ఎందుకంటే గూగుల్ దాని సముద్రం అడుగున కేబుల్ మౌలిక సదుపాయాలను అక్కడకు తీసుకువచ్చి వాటిని ప్రపంచవ్యాప్త నెట్వర్క్‌తో అనుసంధానం చేయబోతోంది అంటే గూగుల్ ఏఐ టెక్నాలజీని తీసుకురావడమే కాకుండా దాని సబ్సి కేబుల్ నెట్వర్క్ కనెక్టివిటీ హబ్ తద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తుంది. దీనితో ఆసియా పసిఫిక్ ప్రాంతాలకు ప్రత్యక్ష సంబంధం ఏర్పడడమే కాకుండా దానితో వచ్చే హై స్పీడ్ ఇంటర్నెట్ ఇతర కంపెనీల డేటా సెంటర్లో విశాఖపట్నం రావడానికి అవకాశం ఏర్పడుతుంది. దీని ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని పాలకులు చెబుతున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న గూగుల్ కంపెనీలో ఉద్యోగాల సంఖ్య 1,82,000 మాత్రమే. రాబోయే రోజుల్లో ఏఐ కారణంగా మనదేశంలో 20 లక్షల సంప్రదాయ ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని కానీ సరైన అనుకూల వాతావరణాన్ని ముందు నుంచే ఏర్పాటు చేయగలిగితే కొత్తగా 80 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించవచ్చని కేంద్రం భావిస్తోంది అందుకోసమే మూడో తరగతి నుంచి విద్యను అనుసంధానం చేసే పనిలో దిగింది. ఏఐ సాంకేతిక పరిజ్ఞానంలో మన దేశం 25 దేశాల కన్నా తక్కువ స్థాయిలో ఉన్నదని సర్వే తెలియజేసింది. 14 శాతం భారతీయులకు మాత్రమే ఈ పరిజ్ఞానం గురించి ఇంతో అంతో తెలుసు. ముఖ్యంగా 18-34 వయసు మధ్య ఉన్న వారిలో 19 శాతం మందికి మాత్రమే మన దేశంలో ఏఐ గురించి తెలుసు. ఏఐ పరిజ్ఞానం లేని మనదేశంలో ప్రస్తుతం ఏఐ ప్రవేశపెట్టడం ద్వారా నిరుద్యోగం ఏర్పడే ప్రమా



దం ఎక్కువగా ఉంటుంది మన పాలకులు ఏమో ఏఐ క్వాంటం కంప్యూటింగ్ యుగం కోసం పరుగులు తీయాలని తాపత్రయపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్లో ఆర్థిక అభివృద్ధి పరంగా మొత్తం పారిశ్రామిక రంగాన్ని ఇంజన్ లాగా పనిచేస్తున్నాయని ఆర్థికవేత్తలు గుర్తించారు. 145 కోట్ల మంది జనాభా గల మన దేశంలో పేదరికం పోవాలన్న ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదాయ అసమానతలు తగ్గాలన్న సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఎంఎస్‌ఎంఐ అభివృద్ధితోనే సాధ్యం. చైనాలో ఇంటింటికి ఒక కుటీర పరిశ్రమ ఉంటూ చైనా ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా చలామణి అవుతున్నాయి అంటే అక్కడి ప్రభుత్వ పెద్దల నిబద్ధత ఉంది. అందుకే చైనా నేడు ప్రపంచ కర్మాగారంగా ఉంది. మన దేశంలో పాలకులు లాగా ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని చైనా పాలకులు అనుకోవడం లేదు. చైనాలో స్థానికంగా పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి పరిచింది. అందువలన అక్కడి పేదరికం పోయింది. దీనికిగానో ప్రజలకు రుణాల రూపంలో పెట్టుబడులు సమకూర్చడం వారికి తగిన శిక్షణ ఇవ్వడం, పరిశ్రమలకు కావలసిన సాంకేతిక సామాగ్రిని అందించడం, మార్కెట్లను చూపించడం, ఇలాంటి పనుల్లో ప్రభుత్వం ఒక వైపు ప్రైవేట్ పారిశ్రామిక రంగం మరొక వైపు భాగస్వాములు అవుతున్నాయి. ప్రజల ఆదాయాలు పెరుగుతున్నాయి. అనేక పారిశ్రామిక యూనిట్లను ఎక్కడికక్కడ నెలకొల్పుతున్నారు. వీటి ఆధారంగా చైనాలో 1.3 కోట్ల మందికి గ్రామీణ ఉపాధి లభించింది. ఇళ్లలోనే పెట్టే చిన్న చిన్న ఉత్పత్తి యూనిట్లద్వారా ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరిగాయి దీనికి టూరిజం పర్యావరణ ఆర్థిక కార్యకలాపాలు తోడు చేయడం వలన ఈ చిన్న తరహా పరిశ్రమలో మరింతగా పేదరిక నిర్మూలనకు ఉద్యోగ కల్పనకు తోడ్పడ్డాయి. మన దేశంలో ఎప్పటి నుంచో 1905 స్వదేశీ ఉద్యమం ద్వారా చేపట్టిన కుటీర పరిశ్రమల స్వదేశీ ఉత్పత్తులను అభివృద్ధి పరచుకునేందుకు ఆనాడు స్వాతంత్ర సంగ్రామాన్నే నడిపించడం జరిగింది. ఈ ఎమ్ఎస్ఎమ్ఈల ద్వారా నేడు మనదేశంలో 97శాతం ఉద్యోగ కల్పన జరుగుతున్నది. భారీ పరిశ్రమల ద్వారా కేవలం 3 శాతం మాత్రమే ఉద్యోగిత ప్రజలకు లభిస్తున్నది. ఇవి ప్రస్తుతం దేశంలో 6.3కోట్ల సంస్థలు ఎనిమిది వేల రకాల ఉత్పత్తులను చేస్తూ మన స్థూల జాతీయఉత్పత్తికి 30 శాతం కల్పించుచున్నది. దేశ పారిశ్రామిక ఉత్పత్తిలో 33శాతంగా ఉంది. ఈ పరిశ్రమలన్నీ అసంఘటిత రంగంలో ఉన్నాయి. వీటిని సంఘటితపరచి ఆర్థికపరమైన సాంకేతికపరమైన తదితర సబ్సిడీలు కల్పిస్తే చిన్నతరహా పరిశ్రమలు ఉపాధి కల్పనలో ఆదాయాలు పెంపొందించడంలో దేశంలో ప్రధానమైన పాత్ర పోషిస్తాయి. నేటి ఆర్థిక విధానాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో జరిగి ఉత్పత్తులు గణనీయంగా పెరిగినప్పటికీమానవ శ్రేయస్సు పెంపొందించలేకపోవడం శోచనీయం. అందుకే ఆనాడు గాంధీజీ అన్నారు భారీ ఉత్పత్తులు కాదు ముఖ్యం భారీ సంఖ్యలో ప్రజలు ఉత్పత్తిలో పాల్గొనాలి. తద్వారా ఉపాధి ఆదాయం ఉండి ప్రజలు సౌభాగ్యంతో ఉంటారు. ధానాలకు ఎంత దూరం అవుతున్నారో గమనించాలి. సత్య నాదేల్లా వేతనం సంవత్సరానికి 850 కోట్ల రూపాయలు. అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈఓ గా ఉన్నారు. ఆ కంపెనీలో పనిచేసే ఉద్యోగస్తులు ప్రపంచవ్యాప్తంగా రెండు లక్షల ఇరవై ఎనిమిది వేలు మాత్రమే. అదే తరహా పెద్ద కంపెనీఅయిన గూగుల్‌లో పనిచేసే వారిసంఖ్య1,82,000 మాత్రమే. పెద్ద పరిశ్రమలలో కోటి రూపాయలు పెట్టుబడికి ఒకరికి ఉద్యోగం వచ్చేదే కష్టం అదే కోటి రూపాయలను చిన్న తరహా కుటీర పరిశ్రమంలో పెడితే పదిమందికిపైగానే ఉద్యోగాలు కల్పించవచ్చు. దేశం అభివృద్ధి చెందాలంటేపెద్ద ప్రాజెక్టులు మాత్రమే కాదు చిన్న పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాలి. కానీ ప్రభుత్వాలు దృష్టిఅంతా మెగా ఇండస్ట్రీస్ వైపునే పోతుంది. పెద్ద పరిశ్రమలకు అంతర్జాతీయ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకదానికి ప్రోత్సాహకాలుసబ్సిడీలు భూములు టారిఫ్ల రాయితీలు లభిస్తున్నాయి. అదే సమయంలో కోట్లాది ఉద్యోగాలు కల్పించే ఎంఎస్‌ఎంఈలు చిన్న మధ్య తరహా కుటీర పరిశ్రమలు ప్రోత్సాహాలు లేక మూతపడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద ప్రాజెక్టులకు ప్రభుత్వం అందిస్తున్న అనేకప్రోత్సాహకాలు ఈ చిన్న పరిశ్రమలకు కూడా ఇవ్వవలసి అవసరం ఉంది. ●

9MN 5 PG-GNT 5 GNT_9MN 5 PG-GNT.qxd 08/Nov/25 11:32 PM Page 1





వివిఐటీయు బాలోత్సవ్‌లో పాల్గొన్న బాలికలు (గుంటూరు విద్య-ప్రభాతవార్త)

# గుంటూరు వార్త





శనివారం రాత్రి బీపార్‌లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్









**ప్రజల విన్నపాలు స్వీకరిస్తూ సిఎం చంద్రబాబు:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళ్లారు. సమస్యలపై వచ్చిన వారినుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి దగ్గరకెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి విన్నపాలు విన్నారు. ఇబ్బందులు పడుతోన్న తమను ఆదుకోవాలని పలువురు దివ్యాంగులు అభ్యర్థించగా వారికి భరోసా కల్పించారు. పలువురు నేతలు నామినేటెడ్ పదవుల్లో తమకు స్థానం కల్పించాలని కోరారు. అనంతరం పలువురు సీఎం చంద్రబాబుతో సెల్ఫీలు తీసుకున్నారు. (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## నేడు సిఎం పర్యటన.. ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్ 8: శంకర కంటి ఆసుపత్రిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శనివారం పరిశీలించారు. పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం జరగనున్న నూతన ఆసుపత్రి భవనాల ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా ఎస్పీ



పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్, సభా ప్రాంగణం, వీవీఐపీ, వీఐపీలు, ఇతర ప్రముఖుల ప్రవేశ ద్వారాలు, వాహనాల రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రదేశాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పక్కా ప్రణాళికలతో అధికారులు అందరూ సమన్వయం కలిగి ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బారికెట్లు పార్కింగ్ ప్రదేశాలు, ఇతరేతర అవసరాలను గుర్తించి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, శీతీ ది। అలహరి శ్రీనివాస్, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, పెదకాకాని సీఐ నారాయణ స్వామి ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు అందమైన అక్షరాలు పొందికగా రాయటం నేర్పిస్తున్న టీచర్ ఫిరోజ్‌బాషాకు మంత్రి లోకేష్ అభినందన

అమరావతి, నవంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి: పిల్లల తలరాత మార్చే విద్యను అందిస్తూ, అందమైన అక్షరాలు పొందికగా రాయడం నేర్పిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న పిడుగురాళ్ల మండలం, తుమ్మలచెరువు మెయిన్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషాకు




హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తున్నా...అంటూ రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మేరకు శుక్రవారం సాయంత్రం ప్రకటన చేశారు. ప్రతి రోజూ ఉదయం ముందుగా స్కూలుకు వెళ్లి, సాయంత్రం అదనపు సమయం స్కూలులోనే ఉంటూ విద్యార్థులకు క్లాసులు తీసుకునే మీ కమిట్మెంట్‌కు హ్యాట్సాఫ్ అని పేర్కొన్నారు.. మీరు పిల్లలకు నేర్పిన తెలుగు, ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ డిజిటల్ ప్రింటింగ్‌లా అందంగా ఉంది. పిల్లలకు వివిధ సబ్జెక్టుల్లో ఉన్న భయాలను పోగొట్టేందుకు, వారిలో ఒకరిగా కలిసిపోతూ ఆటపాటలతో విద్యా బోధన చేస్తున్న షేక్ ఫిరోజ్ భాషా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నా రన్నారు. స్కూల్లో ప్రస్తుతం 200 మంది పిల్లలు చదువుతుండడం గొప్ప విషయం అని, ఇదే ప్రభుత్వ పాఠశాలల్లో నేను కోరుకుంటున్న మార్పు అని పేర్కొన్నారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దేందుకు తన శక్తి మేర కృషి చేస్తున్న షేక్ ఫిరోజ్ బాషాకు, సహకరిస్తున్న తోటి టీచర్లు, సిబ్బందికి ధన్యవాదాలు అంటూ మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు.

## ఆకట్టుకున్న శ్రీలక్ష్మీ నరసింహదాసు కీర్తనలు

గుంటూరు కల్చరల్, నవంబర్ 8, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శనివారం గాయత్రి మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో శ్రీతూము లక్ష్మీనరసింహదాసు కీర్తనల సోదాహరణ పూర్వక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. గాన





విద్యాప్రవీణ విద్వాన్ శ్రీ ఆకొండి శ్రీనివాస రాజారావు శ్రీతూము లక్ష్మీనరసింహదాసు కీర్తనలకు సోదాహరణ పూర్వక వివరణతో శ్రావ్యంగా గానం చేసి సంగీతాభిమానులను అలరించారు. వీరికి వయోలిన్‌పై పెరవలి నందకుమార్, మృదంగంపై బీరక సురేష్‌బాబుల వాయిద్య సహకారంతో కచేరి రక్తి కట్టించారు. తొలుత కార్యక్రమాన్ని సంస్థ ఉపాధ్యాక్షురాలు మాధవపెద్ది మీనాక్షి, ముఖ్యఅతిథి పూర్వ ప్రధానాచార్యులు, హిందూ కళాశాల గుంటూరు సాహితీ రత్నాకర డాక్టర్ దీవి నరసింహ దీక్షిత్, ఆత్మీయ అతిథి డాక్టర్ సి.జ్యోతి కాంప్రసాద్, ఆలయ పాలకమండలి వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ శ్రీతూము లక్ష్మీనరసింహదాసు వాగ్గేయకారుల్లోని అనేక విశేషార్థాలను వివరిస్తూ ఇటువంటి కార్యక్రమాలను 28ఏళ్ళ నుండి అవిచ్ఛిన్నంగా నిర్వహిస్తున్న గాయత్రీ మహిళా సంగీత సన్మండలి వారు ప్రశంసనీయులన్నారు. సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరీ, లలితాదేవి, మీనాక్షి, కార్యదర్శి ఎ.వి.మంగాదేవి, విజయలక్ష్మీ తదితరులు కళాకారులను, అతిథులను ఘనంగా సత్కరించారు.

## ఇండియన్ బ్యాంక్ జోనల్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్

గుంటూరు వెస్ట్, నవంబర్ 8, ప్రభాతవార్త: ఇంటికో క్రీడాకారుని తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నగరంలోని జెకెసి కళాశాలలో ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీని శనివారం ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి చెందిన శ్రీ చరణి ప్రపంచ మహిళా క్రికెట్ టోర్నీలో విజేతగా నిలిచి ఆంధ్రప్రదేశ్ ప్రతిష్టను ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు.







సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో శ్రీ చరణ్ ని అభినందించి ప్రభుత్వం తరఫున రూ.2.5 కోట్లు, గ్రూప్1 ఉద్యోగం కల్పించిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా మైదానాల అభివృద్ధి, క్రీడాకారులకు ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోనూ క్రీడా మైదానాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఇండియన్ బ్యాంకు యాజమాన్యాన్ని ఎమ్మెల్యే నసీర్ అభినందించారు. కార్యక్రమంలో అమరావతి జోనల్ మేనేజర్ గౌరీ శంకర్, ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అమరావతి జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ కె కృష్ణమోహన్, మన్యం శివనాగుమల్లేశ్వరరావు, ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, పివి కృష్ణారావు, చైర్మన్ రాధాకృష్ణ, కొల్లి అనిల్ కుమార్, అమరావతి జోన్ జాయింట్ జనరల్ సెక్రెటరీ కె రామకృష్ణ నల్లపురెడ్డి, ప్రభు కిషోర్, శివకృష్ణ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా రెండోరోజు కొనసాగిన వివిఐటియు బాలోత్సవ్-2025

గుంటూరు విద్య, నవంబర్ 8, ప్రభాతవార్త : వివిఐటియు బాలోత్సవ్-2025 వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ యూనివర్సిటీ నందు చిన్నారుల కేరింతలతో రెండో రోజు కోలాహలంగా సాగాయి. సెలవు దినాలు కావడంతో పెద్దమొత్తంలో సందర్శకులు హాజరు కావడంతో బాలోత్సవ్ ప్రాంగణం సందడిగా మారింది. 280పాఠశాలల నుండి 4000మంది విద్యార్థులు రెండోరోజు నిర్వహించిన రెండోరోజు నిర్వహించిన సబ్ జూనియర్స్ విభాగాల పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో భాగంగా జానపద నృత్యాలు, నాటికలు, సంగీతం తదితర అంశాలు వీక్షకులను



విశేషంగా ఆకట్టుకు న్నాయి. 350జానపద నృత్యాలు వేదికల వద్ద ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో సందడిగా సాగాయి. బాలబాలికలచే ప్రదర్శించిన 54నాటికలు చిన్నారు లకు సమాజంపట్ల ఉన్న దృక్పథాన్ని సామాజిక అవగాహన వెలికితీసే విధంగా సాగాయి. సమాజానికి హితవు పలికే విధంగా విద్యార్థుల ప్రదర్శించిన నాటికలు ప్రత్యేకంగా ఆకట్టు కున్నాయి. కథ, కవిత, లేఖా రచనలు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు అనుభవాల మార్పిడి కొత్తదనం నేర్పించడానికి ఉపయోగపడేలా న్యాయ నిర్ణేతలు ప్రత్యేక బోధనలు చేశారు. వాయిద్య సంగీతంలోని రాగప్రధానం, తాళ ప్రధానం, ఆహుతులను ఆకట్టు కున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన గజల్ శ్రీనివాస్ సంగీత కచేరి చిన్నారులను అలరించింది..



శనివారం రాత్రి మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ కుమారుడు రాకేష్ వర్మ వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. వధూవరులు రాకేష్, రూపానాగదేవికలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## పేదల ఆరోగ్యానికి 'కూటమి' ప్రభుత్వం భరోసా: 'నాదెండ్ల'

తెనాలి టౌన్ నవంబర్ 8 (ప్రభాతవార్త): పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, వారికి అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు,



నియోజకవర్గంలోని 28!!మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.15, 09,789 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు 304 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 41 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం అందజేయడం జరిగిందని, పేద వర్గాలకు ప్రజలకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాట్సాప్‌లోనే పౌరసేవలు - 'మనమిత్ర'ను వినియోగించండి: ఎమ్మెల్యే మాధవి

గుంటూరు వెస్ట్, నవంబర్ 8, ప్రభాతవార్త: ప్రజలకు వద్దకే ప్రభుత్వం...ప్రజల చేతిలో ప్రభుత్వం అనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009 ను గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ తమ మొబైల్ ఫోన్లలో వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అందుకు అనుగుణంగా సచివాలయ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. కూటమి ప్రభుత్వం వేగవంతంగా పౌర సేవలను అందిస్తోందని, మన మిత్ర యాప్ ద్వారా "ప్రజల చేతిలో ప్రభుత్వం" అనే భావనను సాకారం చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ గారు "బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తాను" అని ఇచ్చిన హామీని అమలు చేస్తూ వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు ప్రజల్లో మన మిత్ర సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.



## 'ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్న ఆర్థిక అసమానతలు'

గుంటూరు కల్చరల్, నవంబర్ 8, ప్రభాతవార్త : ఆర్థిక అసమానతలు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆ అసమానతలు ఎక్కువగా ఉన్నచోట ఎన్నికల్లో బలవంతులదే పైచేయి అయి వారిదేపాలన అవుతుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. చర్చలో జీవన సంధ్య సంస్థ కార్యదర్శి విశ్లేషకులు పి.భావన్నారాయణ మాట్లాడుతూ ఇటీవల వెలువడిన ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం ఇండియా జనాభాలో ఒక్కశాతానికి సమానమైన కుబేరుల దగ్గర దేశ సంపదలో 40శాతం పోగుపడి ఉందని దిగువ శాతం 50శాతం ప్రజల చేతుల్లో మూడు శాతం మాత్రమే ఉందని తేలిందన్నారు. విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ ఉపాధి కల్పనకు ఊతమివ్వని అభివృద్ధి విధానాలు, నైపుణ్యాలు, నేర్పని నాసి రకం చదువులతో యువభారతం నీరసించి పోతుందన్నారు. చర్చా కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి, కృష్ణారావు, వెంకటరత్నం, తదితరులు ప్రసంగించారు.


ప్రభాత వార్త

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లుగా సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావల్సిన కేంద్రాలు**

నాదెండ్ల, దుర్గి, రెంటచింతల, అమరావతి, తాడికొండ, మేడికొండూరు, భట్టిప్రోలు, నిజాంపట్నం, నగరం, దుగ్గిరాల, అమృతలూరు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

13.11.2025 గురువారం

'వార్త' యూనిట్ కార్యాలయము

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

బ్రాంచి మేనేజర్ ఫోన్: 89786 45935

## అండర్ పాసేజ్ నిర్మాణం చేయాలి ... డిజైన్లలో లోపమే రోడ్డు ప్రమాదాలకు కారణం: మాదాసు భాను ప్రసాద్

చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: నూతనంగా నిర్మించిన "వాడరేవు నకరికల్లు" బైపాస్ రోడ్డులో పసుమర్రు నుండి ఇంజనంపాడు వెళ్లే మార్గంలో అండర్ పాసేజ్ నిర్మాణం చేయాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన మేరకు డిజైన్లు మార్పులు చేయాలని, సూచిక బోర్డులు తక్షణమే



ఏర్పాటు చేయాలని సామాజికవేత్త మాదాసు భాను ప్రసాద్ కోరారు. ఈరోజు పసుమర్రు, ఇంజనంపాడు గ్రామ ప్రజలతో కలిసి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలు చనిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. డిజైన్లలో లోపం వలనే రోడ్డు ప్రమాదం జరిగి, రెండు ప్రాణాలు పోయాయని అన్నారు. రాష్ట్రంలో ఇబ్బడి ముబ్బడిగా రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రాణాలు పోతున్న అధికారులు తగు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, తీసుకోవాల్సిన చర్యల గురించి నేషనల్ హైవేస్ అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనంపాడు గ్రామ సర్పంచ్ తూబాటి బాలకృష్ణ మరియు పసుమర్రు, ఇంజనంపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణ టిఎన్‌టియుసి సెల్‌కార్యవర్గం ఏకగ్రీవం

చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా పార్టీ పట్టణ స్థాయి కార్యవర్గాల ఎన్నిక ప్రక్రియను పార్టీ శ్రేణులు ప్రారంభించడం జరిగింది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత ఎన్నికలో భాగంగా చిలకలూరిపేట పట్టణ గివిగిగేది సెల్ కార్యవర్గాన్ని పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చిలకలూరిపేట



పట్టణ గివిగిగేది సెల్ విభాగ కమిటీ అధ్యక్షులుగా అద్దంకి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా షేక్. అల్లా బక్షు మరియు ఉపాధ్యక్షులు గా పల్లపు వీరయ్య, కొనికినేని వీరాంజనేయులు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిక కాబడిన నేతలు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారికి తమ ధన్యవాదాలను తెలియజేశారు. ఎన్నిక కార్యక్రమంలో నెల్లూరి సదాశివ రావు, షేక్ కరిముల్లా, పటాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, మురుకొండ మల్లి బాబు క్లస్టర్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మద్దిబోయిన వెంకటేష్ 8వ వర్ధంతి

చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: మద్దిబోయిన వెంకటేష్ 8 వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఆరోగ్య పరిస్థితి బాగాలేని వారికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం 2000 మందికి అన్నదాన కార్యక్రమం 2000 మందికి దుప్పట్ల పంపిణీ పండ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది . తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ



తనయుడు మద్దిబోయిన వెంకటేష్ 8 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది... ముందుగా మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలవేసి మద్దిబోయిన వెంకటేష్ 8వ వర్ధంతి సందర్భంగా ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి అనంతరం 2000 మంది నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేసి పండ్లు మజ్జిగ పంపిణీ చేసి 2000 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.... మాజీ జెడిసిసి చైర్మన్ మనం వెంకటేశ్వర్లు గారుమార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా గారు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు గారు ఆర్కే హాస్పిటల్ అధినేత ప్రముఖ డాక్టర్ రామకృష్ణ గారు ప్రముఖ ఆడిటర్ ప్రసాద్ గారు చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది... మద్దిబోయిన వెంకటేష్ మరణించటం తెలుగుదేశం పార్టీకి ఎంతో తీరని లోటు వారి కుటుంబానికి ఎన్నటికీ న్యాయం చేయలేని రోజు ఎదిగిన కొడుకు మరణిస్తే ఆ బాధ ఆ కుటుంబం పడే నరక వేదన మాటల్లో చెప్పలేం... ఈరోజు ఇంత గొప్పగా కార్యక్రమాలు చేయటం ఆ బిడ్డని తలుచుకుంటూ వారి స్నేహితులు బంధువులు ఒక చోటికి వచ్చి కలుసుకోవటం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది మద్దిబోయిన శివ తెలుగుదేశం పార్టీకి ఎన్నో రకాల సేవలు అందించి స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడారు... ఈరోజు మద్దిబోయిన వెంకటేష్ కి ఘన నివాళులర్పించి అన్నదాన దుప్పట్లు, పళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జనసేన బిజెపి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పలువురు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## కరాటే పోటీల్లో 'మోడరన్ స్టెల్లార్' విద్యార్థుల ప్రతిభ

చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: గోవాలోని పెద్దం ఇండోర్ స్టేడియం కరసవాడ మపూసా లో జరిగిన ఇంటర్నేషనల్ స్థాయి షోటో కాన్ పోటీలలో 32 దేశాలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో మోడ రన్ పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న డి జస్వంత్ వివిధ విభాగాలలోరెండు బంగారు మరియు ఒకవెండి పథకా లనుసాధించా డు. అలానే నవంబర్ 2 న విజయవాడ నియోజకవర్గం లోని రవీంద్రా కన్వెన్షన్ లో జరిగిన త్సిస్టు(ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్) నేతృత్వంలోజరిగిన పోటీలలో 8 వ తరగతి కి చెందిన గుంజి .కార్తీక్, వై. జాహ్నవి,7 వ తరగతి కి చెందిన



గుంజి. మోహనకృష్ణ ,3 వ తరగతికి చెందిన విద్యార్థిని వై. హరిణి బంగారు మరియు వెండి పథకాలు సాధించారు. వీరందరినిశనివారం డైరెక్టర్ గారి ఆధ్వర్యంలో పాఠశాలలో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల అధినేత చేబ్రోలు మహేష్ మాట్లాడుతూ చదువుతోపాటు వివిధ రంగాలలో ఆసక్తి కలిగిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి,ప్రోత్సహించి సహకరిస్తే విజయం వైపు అడుగులు వేస్తారని వివరించి వారి విజయంలో ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ప్రసూన, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిష్ మార్కెట్ భవనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు


చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రివర్యులు మన శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఒక కోటి 20లక్షల రూపాయల తో అధునాతన వసతులు తో ఈ ఫిష్ మార్కెట్ నిర్మాణం కాబోతోంది ఇంత కు ముందు రోడ్డు పైనే మటన్, చికెన్, ఫిష్ వ్యాపారదుకాణాలుఉండేవని,వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడేవారని, వారి ఇబ్బందులు



దృష్టిలో పెట్టుకొని చిలకలూరిపేట పట్టణంలో ఫిష్ మార్కెట్ నిర్మాణంచేస్తున్నామన్నా మునిసిపల్ చైర్మన్ షేక్.రఫాని ఫిష్ మార్కెట్ వారు మటన్ మార్కెట్ వారు కౌన్సిల్ సభ్యులు ఈ సందర్భంలో శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దలు సదాశివరామ్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , టౌన్ ప్రెసిడెంట్ సమద్ ఖాన్ పట్టణప్రధాన కార్యదర్శి మద్దిమల రవి,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,పి శివకుమారి, కే కుమారి,కే ప్రమీల,వార్డ్ కౌన్సిలర్ కానమార్లపుడి తిరుల, క్లస్టర్ ఇంచార్జ్ కే కోటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జి, వార్డ్ ప్రెసిడెంట్ సిల్వర్ హరి, సెక్రెటరీ కె శ్రీను. మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర నిందితుడిని అరెస్ట్ చేసిన చిలకలూరిపేట అర్బన్ సిఐ రమేష్

చిలకలూరిపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: ఆన్‌లైన్‌లో వివిధ వ్యాపారవేత్తల వివరాలు సేకరించి, వారికి ఫోన్ చేసి తాను ఇన్‌కమ్ టాక్స్ (ఆదాయపు పన్ను) ఆఫీసర్‌నని పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిని చిలకలూరిపేట పట్టణ అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...అరెస్ట్ వివరాలు .. పోలీస్ స్టేషన్: చిలకలూరిపేట పట్టణ అర్బన్ పోలీస్ స్టేషన్ .. నిందితుడి పేరు: చదలవాడ తిరుమల రెడ్డి .. తండ్రి పేరు: శ్రీనివాస రెడ్డి .. చిరునామా: ఆర్.టి.సి కాలనీ, గుంటూరు పట్టణం .. అరెస్ట్ తేదీ: 08.11.2025 .. అరెస్ట్ సమయం/ప్రాంతం: ఉదయం 11:00 గంటల



సమయంలో, చిలకలూరిపేట పట్టణం, ఏఎంసీ చెక్ పోస్ట్ వద్ద. కేసు పూర్వాపరాలు నిందితుడు చదలవాడ తిరుమల రెడ్డి ఆన్‌లైన్ ద్వారా వివిధ వ్యాపార సంస్థల అధినేతల వివరాలు తెలుసుకునేవాడు. అనంతరం వారికి ఫోన్ చేసి, తాను ఇన్‌కమ్ టాక్స్ అధికారిని అని నమ్మబలికేవాడు.బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తూ, "మీపై ఇన్‌కమ్ టాక్స్ రైడ్ జరగబోతోంది, లేదంటే మీ అకౌంట్ పుస్తకాలు తనిఖీకి వస్తాము. మీ ఫైల్స్ అన్నీ జాగ్రత్తగా పెట్టుకోండి. రైడ్ సమయంలో మీ ఫైలింగ్ సరిగా లేకపోతే సెటిల్‌మెంట్ చేసుకోవాల్సి వస్తుంది. మేము అడిగినంత మొత్తం ఇవ్వకపోతే మీ ఆస్తులను (ప్రాపర్టీస్‌ను) సీజ్ చేస్తాము," అని బెదిరించి వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన చిలకలూరిపేట అర్బన్ పోలీసులు, విశ్వసనీయ సమాచారం మేరకు ది 08.11.2025 వ తేదీన ముద్దాయిని ఏఎంసీ చెక్ పోస్ట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు ముద్దాయి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## దేశ చరిత్రలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం ఏపి : ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట,నవంబరు8 ప్రభాతవార్త : దేశ చరిత్రలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం సియం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు.శనివారం పట్టణంలోని 5వ వార్డు పరిధిలోని క్రిస్టియన్‌పాలెంలో



నిర్వహించిన ర్యాలీ, సభ కార్యక్రమాలకు వారు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ చైర్మన్‌పిల్లి మాణిక్యరావు, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయకుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, కొట్టా కిరణ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్‌సిపి నుండి 100కుటుంబాలకు పైగా టిడిపిలోకి రావటం సంతోషమన్నారు. ఎస్సీలు టిడిపికి వెన్నుముక అన్నారు. గత ప్రభుత్వంలో నష్టపోయిన ప్రజలు ప్రస్తుతం టిడిపిలోకి వస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. ఇదే ఉత్సాహంతో 2029ఎన్నికలలోటిడిపి మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సియం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ఒక వైపుసంక్షేమం, మరో వైపు అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ఓర్వలేక ప్రజలు తమ ఓటుతో ఆ పార్టీని ఓడించారని తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్తకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అభినందనలు తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా 12న వైకాపా నిరసన ర్యాలీ

నరసరావుపేట,నవంబరు8 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు జరుగుతున్న కుట్రలను వ్యతిరేకిస్తూ ఈ నెల 12న పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ర్యాలీ గోడ పత్రికాలను వారు అవిష్కరించి మాట్లాడారు. పార్టీ ఆధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్నీ నియోజకవర్గలలో కోటి సంతకాల



కార్యక్రమం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. స్దానిక పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమవుతుందని మల్లమ్మసెంటర్,ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతుందని విజయవంతంచేయాలని కోరారు. కోటి సంతకాల కార్యక్రమానికి అన్నీ వర్గాల ప్రజల నుండి మంచి మద్దతు లభిస్తుందన్నారు. ప్రతిపక్షాల నాయకులు, కార్యకర్తలతో పాటు అధికార పార్టీకి చెందిన వారు, మేధవులు కలిసి రావటం సంతోషమన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా ముందుకు వెళ్లటం దుర్మర్గంగా ఉందన్నారు. ప్రజా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంధుల క్రికెట్ వరల్డ్ ఛాంపియన్ అజయ్ కుమార్‌రెడ్డితో ర్యాలీ

నరసరావుపేట,నవంబరు8 ప్రభాతవార్త : అంధుల క్రికెట్ వరల్డ్ ఛాంపియన్ అజయ్ కుమార్‌రెడ్డితో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పట్టణంలో శుక్రవారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి వచ్చిన అజయ్‌కు పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేసారు. స్థానిక అంధుల పాఠశాలలోని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికివారు పూమాలలు వేసి నివాళి తెలిపారు. కార్యక్రమంలో



ఎమ్మెల్యే డా.అరవిందబాబు మాట్లాడు తూ స్దానిక అంధులపాఠశాలలో చదువుకుని నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి అంతర్జాతీయ వేదిక పై మంచి పేరును తీసుకుని వచ్చారని తెలిపారు. తన అద్భుత ప్రతిభతో క్రికెట్‌లో అజయ్ కుమార్‌రెడ్డి రాణిస్తూ అందరికిఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇండియాకు అంధుల ప్రపంచ క్రికెట్ కప్‌ను 2012,2017,2018 లలో తీ సుకుని రావటంలో గొప్ప ప్రతిభ వారిది అన్నారు.2023లో అర్జున అవార్డు దక్కించుకున్న ఆయన 2016 నుండి జట్టు కెప్టెన్‌గా ఇండియాను విజయాల బాట పట్టించారని గుర్తు చేసారు. 21 అంతర్జాతీయ టోర్నీలలో పాల్గొని 213 వికెట్లు సాధించారని తెలిపారు. అజయ్‌కుమార్ రెడ్డి క్రికెట్ చరిత్రలో సువర్ణ అధ్యాయం సృష్టించారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పార్టీ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## నకరికల్లు ఎరువుల దుకాణాలలో అధికారుల అకస్మిక తనిఖీలు

నకరికల్లు,నవంబరు8 ప్రభాతవార్త : మండల కేంద్రమైన నకరికల్లు ఎరువుల దుకాణాలలో శనివారం జిల్లా వ్యవసాయాధికారి ఎం జగ్గారావు ఆధ్వర్యంలో ఆకస్మిక తనీఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోర్స్ ఆఫ్ సప్లై, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్ ఐఎఫ్ఎంఎస్ మిషన్ స్టాక్ రిపోర్టులను పరిశీలించారు. డీలర్లు రైతులకు అమ్ముతున్న పురుగుమందుల నాణ్యత విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్న తమకు సమాచారం ఇవ్వాలని



సూచించారు. అదే విధంగా మందుల డబ్బాలపై, ప్యాకెట్లపై ఉన్నటువంటి క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలన్నారు. రైతులు ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ వద్ద నుండి మాత్రమే ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయాలనని సూచించారు. నిబంధనలు పాటించకుంటే దుకాణాదారులపై 1968, ఎఫ్‌సిఓ 1985చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. వారి లైసెన్స్ రద్దు చేస్తామని జిల్లా అధికారి ఎం జగ్గారావు అన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి కె దేవదాసు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్స్ కు సంబంధించిన భూములను కబ్జాల నుండి కాపాడుకుందాం: ఏపీ చర్మకారుల సేవా సంఘం

క్రోసూరు(నవంబర్ 8 ప్రభాతవార్త ): రాష్ట్రంలో లిడ్ క్యాప్స్ సంబంధించిన భూములను కబ్జాదారుల నుండి కాపాడుకుందామని ఏపీ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గార్లపాటి దాసు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకా భాస్కరరావు తెలిపినారు. శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం వారు చర్మ కళాకారులను ఆర్థికముగా అభివృద్ధి చెందించాలని. పల్నాడు జిల్లా దుర్గి మండలం



అడిగొప్పల లో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి అందులో చర్మ కళాకారులకు ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుచేసి చర్మ కళాకారులకు ట్రైనింగ్ కూడా ఇచ్చినారు. అధికారుల నిర్లక్ష్యం వలన లిడ్ కాప్స్ భూములలో గ్రావెల్ తోలుకొని కాకుండా భూములను కూడా ఆక్రమించుకుంటున్న పట్టించుకోని ప్రభుత్వాలు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో సర్వేనెంబర్ 173 లో. య1.18 సెంట్లు భూమిని ఆటోనగర్ ప్లాట్ నెంబర్ 1 గా మంజూరు చేసినారు. ఆ స్థలములో చర్మ కళాకారులకు ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేసి ట్రైనింగ్ లో వారు తయారు చేసిన చెప్పులను బూట్లను బెల్టులను విక్రయించేందుకు ఆ స్థలములో కొంత భాగము షాపు నిర్మించి అందులో అమ్మకము జరుపుచున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినాటి నుండి ప్రైవేటు వ్యక్తులు రాష్ట్రంలో పలు జిల్లాలలో లిడ్ క్యాప్స్ కు ఉన్న భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాను. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నడి బొడ్డులో ఉన్న లిడ్ క్యాప్స్ స్థలమును ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయడానికి అందులోనున్న షాపును కూల్చి వేసినారు. ప్రభుత్వ పాలకులు, అధికారులు షాపు కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలోని లిడ్ క్యాప్సి కు సంబంధించిన భూములను పరిరక్షి ంచాలని అలాగే లెదర్ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయాలని గార్లపాటి దాసు ఎలక భాస్కరరావు డిమాండ్ చేసినారు.

## 32 వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతాం: జీవి, మక్కెన

### 15వ వార్డులో నూతన సీసీ రోడ్డు,డ్రైన్ ప్రారంభం

వినుకొండ,నవంబర్8,ప్రభాతవార్త: పట్టణంలోని 15వ వార్డు పరిధిలో రూ.25లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు,డ్రైనేజీను చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు శనివారం ప్రారంభించారు. అలాగే శాలివాహననగర్ నందు చేపట్టిన సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులు లాంఛనంగా ఆరంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ పట్టణంలోని 32 వార్డుల్లోని సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల వైకాపా భూ బకాసురుల పాలనలో పట్టణంలో ఒక్క సీసీ రోడ్డు,డ్రైనేజీ కూడా నిర్మించలే దన్నారు. కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకం పెట్టుకొని ప్రజలు



ఘన విజయం అందించారని ఆ మేరకు నిజాయతీ,చిత్తశుద్ధితో అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నామని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అవసరమైన ప్రతి చోట సీసీ రోడ్డు,డ్రైనేజీలు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,తెదేపా నాయకులు ముత్తినేని ఏడుకొండలు,పి.విసురేష్‌బాబు,కూటమి నాయకులు,కార్యకర్తలు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి భక్తుల విరాళం

వినుకొండ,నవంబర్8,ప్రభాతవార్త: పట్టణ గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి పలువురు భక్తులు విరాళాలు అందజేసినట్లు నిర్వాహకురాలు నల్లూరి పద్మ తెలిపారు. దేవాలయ



పూజారి గోళ్ళ వెంకటేశ్వర్లు రూ.2లక్షలు,గుడిపాటి రంగారావు రూ.1లక్ష,నల్లం శ్రీనివాసరావు 1లక్ష,నల్లూరి వీరరాఘవులు రూ.1లక్ష,సనిశెట్టి గురవయ్య రూ.1లక్ష వరకు విరాళాలు అందజేశారు. అలాగే కొత్తగా నిర్మించిన తాత్కాలిక భవనం బాలాలయంలోకి అమ్మవారిని ప్రతిష్టించడం జరిగింది. బద్వేలు నివాసి వందకు పైగా దేవాలయ ప్రతిష్టలు జరిగిన శివకుమార్‌శర్మ,పట్టణ పురోహితులు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

### -గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాఘవరావు

నూజెండ్ల,నవంబర్8,ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాఘవరావు అన్నారు. మండలంలోని కంభంపాడు జెడ్పి స్కూల్ నందు గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా మొక్కలు పంపిణీ,నాటే కార్యక్రమం శనివారం చేపట్టారు. మానవాళి మనుగడకు మొక్కలే ఆధారం అని విద్యార్థులు, గ్రామస్తులు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చెప్పారు. కార్యక్రమంలో స్కూల్



ఇంచార్జి హెచ్ఎం ఎల్.రామాంజిరెడ్డి,గ్రామపెద్దలు రామారావు,పేరేశ్వరరావు,చెన్నయ్య,స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడుకే మణిహారంగా శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దుతాం: చీఫ్‌విప్ జీవీ

వినుకొండ,నవంబర్8,ప్రభాతవార్త: వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పల్నాడు ప్రాంతానికే మణిహారంగా ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం కొండపై దేవాలయ పునర్నిర్మాణ పనులు చేపట్టగా ముఖ్య అతిథులుగా చీఫ్‌విప్





జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు హాజరై శాస్త్రోక్త పూజా కార్యక్రమాలతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన దేవాలయ అభివృద్ధి కమిటీకి తన వంతు సహాయ,సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. గత వైకాపా పాలనలో జరిగిన అవినీతి, దోపిడి వల్ల దేవాలయ పనుల్లో నాణ్యత లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఆరు ద్ర నక్షత్రం పురస్కరించుకొని రూ.11లక్షలు దేవాలయ అభివృద్ధి కోసం అందజేయనున్నట్లు జీ.వీ ప్రకటించారు. ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన,దేవాలయ కమిటీ సభ్యులు,కూటమినాయకులు,మున్సిపల్,దేవాదాయ అధికారులు పాల్గొన్నారు.

## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

వినుకొండ,నవంబర్8,ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించగా జీ.వీ,డీసీసీబీ ఛైర్మన్ మక్కెనలు ముఖ్య అతిథులుగా పాల్గొనిశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ నియోజకవర్గంలో అంధత్వ సమస్యలు లేకుండా చేయాలనే లక్ష్యంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిబిరాలు పెట్టి వైద్యులు చేత ఉచితంగా పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుం



దని పేర్కొన్నారు. అనంతరం గుంటూరు శంకరకంటి వైద్యశాల డాక్టర్లు శిబిరాలకు హాజరైన ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర మ్న్ మక్కెన,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

సత్తెనపల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త: స్థాని ప్రభుత్వ వైద్యశాలలో గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈమేరకు



సత్తెనపల్లి టౌన్ పోలీసులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి సుమారు 70 సంవత్సరాల మగ వ్యక్తిగా తెలిపారు. ఎత్తు సుమారు 5 అడుగులు, రంగు ఎరుపు, కుడి కాలు తుంటి వరకు తీసి వేయబడి ఉన్న వ్యక్తిగా తెలిపారు. సమాచారం తెలిసి వారు సత్తెనపల్లి టౌన్ సిఐ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.




సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హైమారావు (సత్తెనపల్లి-ప్రభాతవార్త)

## రాజాం మున్సిపల్ కమిషనర్‌గా రామచంద్ర రావు

రేపల్లె,నవంబరు 8, ప్రభాతవార్త: రేపల్లె పురపాలక సంఘం కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధులను నిర్వహిస్తున్న ఆకురాతి రామచంద్రరావు పదోన్నతిపై రాజాం మున్సిపల్ కమిషనర్ గా నియమితులయ్యారు.ఈ మేరకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచనలను పరిగణనలోకి తీసుకొని పట్టణంలో మొక్కలు నాటించటం, శానిటేషన్ మెరుగుపరచడం, ఉద్యోగులను ఆటవిడుపు కోసం విహారయాత్రలకు తీసుకువెళ్లడం వంటి కార్యక్రమాలను రామచంద్రరావు నిర్వర్తించారు.రాష్ట్ర శానిటరీ ఇన్స్పెక్టర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా ఆయన సమర్థవంతంగా పనిచేశారు. కమిషనర్ గా రామచంద్రరావు నియమితులైన సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందించారు.అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది శనివారం రామచంద్రరావును అభినందించారు



## న్యాయవాదుల వనసమారాధన

రేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త: స్థానిక ఓల్డ్ టౌన్ జమిందార్ కోటలో శనివారం న్యాయవాదులు కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది. రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి. గిరిధర్, న్యాయవాది బి.చంద్రశేఖర్ దంపతులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు వెన్నెల సాయి శ్రీవాణి,గీతా భార్గవి,కార్యదర్శి శ్రీనివాసరావు,ఎజిపిలు శ్రీనివాసమూర్తి, జి.వెంకటేశ్వరరావు,న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



రేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్ వి డి వెన్నెల అన్నారు.శనివారం రేపల్లె న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.జూనియర్ సివిల్ జడ్జి దేవ సాయి శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గీత భార్గవిలు న్యాయ సేవ చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వి.గిరిధర్, న్యాయవాదులు,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ సంతకాల సేకరణ

రేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త: వైద్య కళాశాలల పరిరక్షణ కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం రేపల్లె పట్టణంలోని 27వ వార్డులో జరిగింది.రేపల్లె నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గణేష్ నాయకత్వంలో సంతకాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిమటా బాలాజీ, టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరిరావు,27 వార్డు ఇన్చార్జి గౌస్,రేపల్లె నియోజకవర్గం మహిళా విభాగం కన్వీనర్ మీసం నాగలక్ష్మి,రేపల్లె పట్టణ మహిళా విభాగం కన్వీనర్ బండిక్కి ఉమారాణి,వాణి,కవిత,కుర్సగ్,ఖాదర్ భాషా,గౌస్ ఖాన్,ఖాజా,రామకృష్ణ,శివ,పట్టెం శ్రీనివాసరావు,సలీం, గోపి,చైతన్య,పవన్ పాల్గొన్నారు.



## శాస్త్రోక్తంగా శ్రీనివాస కళ్యాణోత్సవం

రేపల్లె,నవంబరు 8, ప్రభాతవార్త:రేపల్లె మండలంలోని పోటుమెరక ఎస్టీ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం శాస్త్రోక్తంగా శ్రీనివాస కళ్యాణోత్సవం జరిగింది.తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపల్లె జానకీ రామయ్య దంపతులచే ఎస్.అగస్త్యులు శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు.చినజీయర్ స్వామి శిష్యుడు, తెనాలి శరణాగతి పీఠాధిపతులు శ్రీ నరేంద్ర రామానుజ దాస్ స్వామీజీ మేళతాళాలతో కోలాట భజనలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించి సేవించటం వల్ల సకల శుభాలు కలిగి స్వామి అనుగ్రహం లభిస్తుందన్నారు. కలియుగంలో వెంకన్నను తిరుమలకు మించిన క్షేత్రం లేదని,వెంకటేశ్వర స్వామికి మించిన దైవం లేదని భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారకులు జె.హేమశంకరరావు,చెంచయ్య,సి.హెచ్ మురళీకృష్ణ,పి.కోటేశ్వరరావు,బి.సుందరరామిరెడ్డి,శ్రీ కృష్ణయ్య,కె.సూర్య,జి.రాంబాబు, అర్చకుడు కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో సుమంగళి పూజ

రేపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త: ఇసుకపల్లిలోని శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సుమంగళి పూజలు జరిగాయి.కార్తీకమాసం సందర్భంగా 150 మంది మహిళలు అమ్మవారి సుమంగళి పూజలు చేశారు.శ్రీ సూక్తం,లలిత సహస్ర పారాయణము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు అనగాని శివ ప్రసాద్,శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి దీవి వెంకట అప్పలాచార్యులు, అర్చకులు పాల్గొన్నారు.



## వైద్యరంగం ప్రైవేటీకరణ తగదు

రేపల్లె,నవంబరు 8, ప్రభాతవార్త: వైద్య రంగం ప్రైవేటీకరణపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని సిపిఐ రేపల్లె పట్టణ సీనియర్ నాయకుడు కన్నెగంటి రమేష్ డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాలల పరిరక్షణ కమిటీగా సిపిఐ, సిపిఎం, జై భీమ్, సిపిఐ(ఎంఎల్),కాంగ్రెస్ పార్టీలు శనివారం తాలూకా సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యను ప్రభుత్వమే కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తే వైద్యం వ్యాపారంగా మారి సామాన్య ప్రజలు వైద్యం అందక ప్రాణాలు కోల్పోవల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఆయా పార్టీలకు చెందిన డి.రమేష్ రాంజీ,ఎం.శోభారాణి,కొప్పనాతి నాగబాబు,సిహెచ్ మణిలాల్ తదితరులు ప్రసంగించారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఎబిఐయుసి రేపల్లె ఏరియా నాయకులు కోన శ్రీను, పుల్లారావు, వై.కిషోర్,కె.ఆశీర్వాదం, బాబురావు,కె.శ్రీను,కె.వాసు,ఎం.ఈశ్వరరావు, డి.ఆగస్టిన్,కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలశెట్టి సేవా పురస్కారం

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: మన పొన్నూరు బ్లడ్ గ్రూప్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్‌ను ఉత్తమ సేవా పురస్కారం వరించింది. విశాఖపట్టణంలోని పబ్లిక్ లైబ్రరీలో ఆంధ్రప్రదేశ్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని తిరుమలశెట్టి కి అందజేశారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ, ఆయుష్మాన్ హాస్పిటల్ సిఈవో శక్తి స్వామి, సర్పంచి శంకరరావు నాన్ గవర్నమెంట్ అధ్యక్షుడు శంకరనాయుడు పురస్కారాలను అందజేశారు. తిరుమలశెట్టి బ్లడ్ గ్రూప్ అసోసియేషన్ ద్వారా ఎవరికి రక్తం అవసరం వచ్చినా తక్షణమే స్పందించి సమస్య పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. తిరుమలశెట్టి సేవలను గుర్తించిన అసోసియేషన్ నాయకులు సేవా పురస్కారాన్ని అందజేశారు. తిరుమలశెట్టికి ఉత్తమ బ్లడ్ డోనేషన్ అవార్డు, చిలకపేట సింహాద్రికి బ్లడ్ డోనేషన్ అవార్డు అందజేశారు. వీరిని పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.




# బాపట్ల జిల్లా వార్త



### కనకదాసు చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు పనిచేయాలి

బాపట్ల,నవంబర్ 8,ప్రభాతవార్త: కనకదాసు చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని బాపట్ల జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు జిల్లా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భక్త కనకదాసు జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా అధికారులకు, కురుప సంఘ సభ్యులకు, ప్రజలకు భక్త కనకదాసు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో




కనకదాసు జయంతిని గొప్పగా నిర్వహించుకుంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనకదాసు జయంతిని అన్ని జిల్లాలలో నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. . మధ్య కన్నడలో అవసరం లేని కొన్ని పదాలను, పద్యాలను తొలగించి రచనలు చేయడం ప్రారంభించారన్నారు. ఆధునిక కన్నడ లో ఇంకా సరళతరం చేయడమైనదన్నారు. కన్నడ దాసులు, సర్వజ్ఞ అనే కవులు ఉండేవారని, వారు రాజుల ఆస్థానంలో వాడే సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లే వారన్నారు. ఆయన భక్తికి గుడి గోడ పగిలిపోయి శ్రీకృష్ణుని విగ్రహం కనకదాసు ఉన్న వైపుకు తిరిగిందని, ఆ పగులుగుండా కనకదాసు స్వామిని దర్శించుకున్నారని ఈ కారణంగానే ఉడిపి దేవాలయం తూర్పుముఖంగా ఉన్నప్పటికీ శ్రీకృష్ణుని విగ్రహం మాత్రం పడమర ముఖంగా ఉంటుందన్నారు. సమాజంలో చెడు ఎక్కువైపోయినప్పుడు భగవంతుడు ఎవరో ఒకరి రూపంలో వచ్చి ఆ చెడును తొలగించి మంచిని సమాజానికి అందిస్తారనే గొప్ప నమ్మకం కర్ణాటకలో ఎక్కువగా ఉండేదని ఆయన తెలిపారు. బాపట్లను ఒక మంచి జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా వైద్య శాఖ అధికారి విజయమ్మ, పంచాయతీ అధికారి ప్రభాకర్, పిడి డ్రామా విజయలక్ష్మి,కురుప సంఘ సెక్రటరీ మర్రి నాగ శేషు, కురుప సంఘ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో సమానత్వంకోసం నిరంతరం పోరాడిన భక్త కనకదాసు

బాపట్ల,నవంబర్ 8,ప్రభాతవార్త: తత్వజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సంగీతం, సాహిత్యంతో అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి భక్త కనకదాసు అని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. భక్త కనకదాసు జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు చిత్రపటానికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రం, హవేరీ జిల్లా బాడ గ్రామంలో 1509 లో కనకదాసు జన్మించాడన్నారు. చిన్న వయసులోనే ఎంతో విద్యాభ్యాసం చేసి, సమాజాన్ని వివిధ కోణాలలో గమనించిన ఆయన, నరసింహ స్తోత్రం, రామధాన్య చరిత్ర, మోహన తరంగిణి లాంటి కవిత్వాలను రచించాడని పేర్కొన్నారు. తత్వజ్ఞానాన్ని సామాన్యులకు అర్థమయ్యేలా సంగీతం, సాహిత్యంతో అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. కనకదాసు మహత్తరమైన కవి, భక్తుడు, తత్వవేత్త మాత్రమే కాకుండా, సమాజంలో సమానత్వం, సత్యం, ధర్మం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడన్నారు. ఏఆర్ డీఎస్పీ పి. విజయ సారథి, బిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్ అహ్మద్ జానీ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మోలుద్దీన్, తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## 10న జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

బాపట్ల,నవంబర్ 8,ప్రభాతవార్త: ఈనెల 10 వ తేదిన జిల్లాలో కేంద్ర బృందం పర్యటించడం జరుగుతుందని అధికారులు అందరు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 10 న జిల్లా లో కేంద్ర బృందం పర్యటన కు సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్, పంటల నష్టం వివరాలు వంటి అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, ఆర్అండ్బి . పంచాయతీ రాజ్ రోడ్లు,కల్వర్టులు,డ్రెనేజి, కాల్వల నష్టాల అంచనా పై కేంద్ర బృందం బాపట్ల జిల్లాలో పర్యటించడం జరుగు తుంద న్నారు..సోమవారం ముందుగా కేంద్ర బృందం జిల్లా కలెక్టరేట్ చేరుకొని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ వద్ద వివిధ శాఖల ద్వారా జరిగిన నష్టం పై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలిస్తారన్నారు. అనంతరం ఫీల్డ్ విజిట్ చేయడం జరుగుతుందన్నారు. శాఖల వారిగా జరిగిన నష్టం పై రిపోర్టును జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.జలవరుల శాఖకు సంబంధించి 3 డివిజన్ల పరిధిలో ఎంత నష్టం జరిగిందని, దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలను,వ్యవసాయ, ఉద్యాన,ఆర్ బి,పంచాయతీ రాజ్,గృహ నిర్మాణ సంస్థ,విద్యుత్ ఇతర శాఖలకు సంబంది ఎంత డమేజ్ జరిగింది దానికి ఎంత ఖర్చు అవుతుందన్న పూర్తి వివరాలు జాయింట్ కలెక్టర్ కు అందజేయాలని సంబంధిత శాఖ ల అధికారులను ఆదేశించారు.



## ‘108’ వాహనంలోనే మహిళ ప్రసవం

కర్లపాలెం,నవంబర్8,ప్రభాతవార్త: పురిటి నొప్పులతో బాధపడుతున్న నిండు గర్భిణీకి 108 సిబ్బంది పురుడు పోశారు. ఈ సంఘటన కాకుమాను మండలంలో చోటుచేసుకుంది.కాకుమాను మండలం చిన్న లింగాయపాలెం గ్రామం కు చెందిన అలేఖ్య అనే గర్భిణీ స్త్రీ నొప్పులతో



బాధపడుతుందని 108కి ఫోన్ చేయగా వెంటనే ఆ కాల్ కర్లపాలెం 108 వాహనానికి కనెక్ట్ చేశారు. స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది ఆ గ్రామానికి చేరుకుని అలేఖ్యను బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా వల్లూరు సమీపంలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 వాహనంలో ఉన్న ఈఎంటి జీ చంద్ర గిరీష్ బాబు పైలట్ శివరామకృష్ణ వాహనాన్ని పక్కకు ఆపి ఆ గర్భిణీ స్త్రీకి కాన్పు చేశారు. అలేఖ్య సుఖంగా ప్రసవించి పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు 108 సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సత్యనారాయణస్వామి వ్రతం ఆచరిస్తే సత్ఫలితాలు

### -అర్చకస్వామి తూములూరి ఫణి

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించడం ద్వారా ఇహలోకంలో సర్వసుఖాలు, పరలోకంలో మోక్షము రెండూ కలుగుతాయని, సత్యదేవుని వ్రతాన్ని ఆచరించడం వల్ల సత్ఫలితాలు కలుగుతాయని అర్చకస్వామి తూములూరి ఫణి అన్నారు. స్థానిక నేతాజీనగర్‌లో వేంచేసియున్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను ఆచరించారు. అర్చకస్వామి ఫణి మాట్లాడుతూ నెలకొకసారికానీ, సంవత్సరానికి ఒకసారి కానీ సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరిస్తే మంచి ఫలితముంటుందన్నారు. మానవ లోకంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా బాధపడుతున్నారని నారదమహాముని భగవంతున్ని ప్రార్థించడం జరిగిందన్నారు. అప్పుడు ఆ భగవంతుడు సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరిస్తే మానవ లోకం మొత్తం సుఖసంతోషాలతో ఉంటుందని చెప్పారన్నారు. అప్పటి నుంచి మానవులు ఏ చిన్న ఇబ్బంది కలిగినా సత్యనారాయణస్వామి వత్రాన్ని ఆచరించి బాధల నుంచి విముక్తి పొందుతున్నారన్నారు. దేవాలయం కమిటి కార్యదర్శి పోతన శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణస్వామి సత్ఫలితాలిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. పూర్వకాలం రాజులు యుద్ధాలు ప్రారంభించే ముందు, వర్తకులైతే వ్యాపారం మొదలెట్టే ముందు, ఇతలరు ఏదైనా పనిని ప్రారంభించే ముందు, ఆపద కలిగినప్పుడు, డబ్బు సమస్య కలిగినప్పుడు చేసే వారన్నారు. సత్యనారాయణస్వామి వ్రతానికి ఇంతి ప్రాధాన్యత, ప్రాశస్త్యము ఉండడం వల్లే నాటి రాజుల నుంచి ఈ వ్రతాన్ని ఆచరించే సంప్రదాయమున్నట్లు పలు గ్రంథాల ద్వారా తెలుస్తుందన్నారు. కార్తీక మాసంలో సత్యనారాయణస్వామి వత్రాలను ఆచరించడం మరింత సత్ఫలితం ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార క్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనివ్రతాలను ఆచరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద గోష్టి, అన్న సంతర్పణ కార్యక్రమాలు జరిగాయి.



## గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

పొన్నూరు, నవంబరు 8,ప్రభాతవార్త: గుండె సంబంధిత వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చెన్నై మాన్విత హెల్త్‌కేర్ వైద్యుడు డాక్టర్ రాకేష్ కృష్ణ మొగిలిపువ్వు సూచించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో శనివారం ఉచిత గుండె, కంటి వ్యాధుల పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉద్దేశంచి డాక్టర్ రాకేష్‌కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం గుండు జబ్బులతో అనేకమంది సతమత మవుతున్నారన్నారు. గుండె జబ్బుల పట్ల అవగాహన ఉన్నట్లయితే నిర్ణీత సమయంలోనే చికిత్స తీసుకొని రికవరీ కావచ్చన్నారు. ఛాతి నొప్పి వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా తక్షణమే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పట్టణాలకు వెళ్ళి పరీక్షలు చేయించుకునేందుకు గ్రామీణులు కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని, అలాంటి వారికి ఈ వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ మాట్లాడుతూ పేదలకు వైద్య పరీక్షలు అందించాలన్న సదుద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరంలో అనేకమంది పాల్గొని గుండె, కంటి పరీక్షలు చేయించుకొన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానసిక ఆనందాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, క్లబ్ కార్యదర్శి టివిఎస్ మనోహర్, కోశాధికారి ఎ.కిరణ్‌కుమార్, ఆకుల సాంబశివరావు, సూరినేని ఆంజనేయులునాయుడు, సి.బాలస్వామి, పి.రంగవల్లి, కె.నరసింహాచారి, మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు లెఫ్టినెంట్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




## మహాసభను రైతులు విజయవంతం చేయాలి: ‘ములకా’

కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: ఈ నెల 10 వ తేదీన ఏపి రైతు సంఘం తెనాలి డివిజన్ మహాసభ ఆర్‌టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్యాలయంలో జరుగుతుందని రైతులు విజయవంతం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.మండల పరిధిలోని వల్లభాపురం పేరంటాలమ్మ ఆలయం వద్ద రైతులతో ఆయన సమావేశం నిర్వహించి రైతుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ ఏపి రైతు సంఘం రైతులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.సమావేశంలో రైతు సంఘం నాయకులు వంగా శివారెడ్డి,అవుతు సర్విరెడ్డి,లంకిరెడ్డి సాంబిరెడ్డి,దేశబోయిన నాగపుణ్యేశ్వరరావు,కేసరి మాధవరెడ్డి తదితరులు ఉన్నారు.



## వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్సు ఉండాలి : ఎస్‌ఐ కోటేశ్వరరావు

కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: వాహనాలు నడిపే వారికి తప్పనిసరిగా లైసెన్సు ఉండాలని ఎస్‌ఐ కోటేశ్వరరావు హెచ్చరించారు.శనివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు తదితర గ్రామాల్లో ఎస్‌ఐ తన సిబ్బందితో కలసి వాహనాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఎస్‌ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వాహనానికి నెంబరు ప్లేటు కనపడేవిధంగా ఉండాలని తెలియజేసారు.మైనర్లు ద్విచక్రవాహనాలు..లేక ఏదైనా వాహనాలు నడిపితే వాహనాల యజమానులపై..తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేయటం జరుగుతుందన్నారు.



## ఇసుకను అక్రమ తరలిస్తే చట్టపరమైన చర్యలు: తహశీల్దార్ సిద్ధార్థ

కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: ఎటువంటి అనుమతులు లేకుండా కృష్ణానది నుండి ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్థ హెచ్చరించారు.శనివారం మండల పరిధిలోని మున్నంగి..కొల్లిపర..పిడపర్తిపాలెం..బొమ్మువానిపాలెం ఇసుకరీచ్‌లను ఎస్‌ఐ కోటేశ్వరరావుతో కలసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ బొమ్మువానిపాలెం.. అన్నవరం. .కొల్లిపర.. పిడపర్తిపాలెం.. వల్లభాపురం.. అత్తలూరివారిపాలెం గ్రామాల్లో గృహాలు నిర్మించుకుంటున్న వారికి ట్రాక్టర్లుకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు.కృష్ణానది ప్రక్కనున్న గ్రామాలకు మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వటం జరిగిందన్నారు.గృహాలు నిర్మించుకునే వారు ఇసుకను తోలుకునేందుకు పంచాయతీ నుండి అనుమతి తీసుకోవాలన్నారు.కూలీల ద్వారానే ట్రాక్టర్లలో ఇసుకను పోయించుకోవాలన్నారు.



## వైకాపాకు పూర్వ వైభవం తీసుకురావాలి: మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

కొల్లిపర,నవంబరు 8 ప్రభాతవార్త: రాబోయే రోజుల్లో నాయకులు..కార్యకర్తలు వైసీపీకి అండగా నిలబడి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శనివారం రాత్రి మండల పరిధిలోని అత్తోట గ్రామంలో జరిగిన కోటి సంతకాలు..నూతన కమిటీ ఎన్నిక



కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు అధ్యక్షతన జరిగిన సభలో శివకుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య..విద్య ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తే వాటిని ప్రవేటు వ్యక్తులకు అప్పగించటం వలన పేదలకు వైద్య..విద్య దూరమవుతుందన్నారు.సమావేశంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు,వైసీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి నాయకులు కటిక గోపీచంద్,బొల్లిముంత బాపారావు,చందు గంగాధరరావు,యర్రు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి



మాచర్ల, నవంబరు 8 ప్రభాతవార్త: మాచర్ల రూరల్ మండలంలోని పీఎం జన్‌మన్ పథకం కింద పక్కా గృహాలు లేని చెంచు సామాజిక వర్గానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ అధికారులు తెలిపారు. ఈ పథకం కింద నాగులవరం పంచాయతీ పరిధిలోని బీకేపాలెం, బీకేపాలెం చెంచుకాలనీ, సుబ్బారెడ్డిపాలెం, బోదనంపాడు, చెంచుకాలనీ గ్రామా ల్లోని ఎరుకల, యానాది, సుగాలీలు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పీఎంఏవై 2.0 కింద మాచర్ల మండలంలోని ఇల్లు లేని నిరుపేదలైన అన్ని కులాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు మాచర్లలోని హౌసింగ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## వందేమాతరం స్ఫూర్తి స్వాతంత్ర్యాన్ని తెచ్చింది: వెంకట్రామిరెడ్డి



మాచర్ల, నవంబరు 8 ప్రభాతవార్త: స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతరం స్లోగన్ స్ఫూర్తినిచ్చి స్వాతంత్ర్యాన్ని తెచ్చిందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అబ్జర్వర్, సీనియర్ లెక్చరర్ డా॥ జి.వెంకట్రామిరెడ్డి అన్నారు. స్థానిక చక్రధర్ డిగ్రీ కళాశాలలో జరిగిన 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వందేమాతరం గీతాన్ని ఐక్యంగా ఆలపించారు. స్వాతంత్ర్య సంగ్రామాన్ని గురించి డైరెక్టర్ మహేశ్వరరెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.సాయిమార్కొండారెడ్డి, అధ్యాపకులు ఎన్ఎఫ్ ఎస్ రాణి, జయ, రాజ్యలక్ష్మి, ఎల్.మమత, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యమే భవిష్యత్ జీవన విధానం: ఎమ్మెల్యే

మాచర్ల, నవంబరు 8 ప్రభాతవార్త: ప్రకృతి సేద్యమే భవిష్యత్ జీవన విధానమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మాచర్ల మండలంలో పర్యటించిన ఆయన అనుపు గ్రామంలోని రంగనాథస్వామి సహజ ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించారు. సహజ సిద్ధంగా





తయారు చేస్తున్న కషాయాలను, ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన సిద్ధం చేసిన ఎరువులను స్వయంగా పరిశీలిచారు. వాటిని వాడే పద్ధతులను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల మూసధోరణి యాజమాన్య పద్ధతుల నుంచి ప్రకృతి వ్యవసాయంవైపు మరలి వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని సూచించారు. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయంతో పండించే ఉత్పత్తులకే ప్రపంచ విపణిలో మంచి డిమాండ్ ఉంటుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దారు కిరణ్‌కుమార్, మాచర్ల రూరల్ మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరణ



మాచర్ల, నవంబరు 8 ప్రభాతవార్త: వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా నవంబరు 12న ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ చేపట్టనున్నట్లు పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ర్యాలీకి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నరసరావుపేట ,నవంబరు8 ప్రభాతవార్త : ఏఎంరెడ్డి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం విద్యార్థులు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులుఉత్సాహంగా రక్తదానం చేసారు. విద్యాసంస్థల ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్‌క్రాస్




సొసైటీ సంయుక్తంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేసిన విద్యార్థులకు బహుమతులుఅందించారు. కళాశాల సెక్రటరీ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రక్తదానం నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ కెకృష్ణారెడ్డి, భార్గవభూషణరావు, మల్లి ఖార్జునరావు తదితరులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సిపి కుటుంబాలకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శ

నరసరావుపేట ,నవంబరు8 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని వైఎస్సార్‌సిపి కుటుంబాలను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మండలంలోని ఇక్కుర్తి గ్రామ సర్పంచ్‌యంపరాల వెంకటేశ్వర్లు అనారోగ్యంతో స్థానిక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సమాచారంతో వారినికలిసారు. వైద్యులను అడిగి వివరాలు తీసుకున్నారు. వారికి



మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని తురకపాలెం గ్రామంలో వైకాపా నాయకులు నన్ను హసన్‌వలి కుటుంబ సభ్యులు ఖాసింబి కనుమూయటంతో వారి పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఫిష్ అండ్ ఆక్వాకల్చర్ అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే జూలకంటి

### సాగర్ జలాశయంలో 6.24 లక్షల చేపపిల్లల విడుదల

విజయపురిసౌత్, నవంబరు 8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో వ్యవసాయంతో సమానంగా ఫిష్ అండ్ ఆక్వాకల్చర్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో 6.24 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ హయాంలో మత్స్యకార సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. దాదాపు 11 రకాల సంక్షేమ పథకాలను



రద్దు చేసిన ఘనుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. వేట నిషేధ సమయంలో ఇస్తున్న రూ.10 వేల సాయాన్ని రూ.20 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఆక్వా రంగాన్ని ప్రోత్సహించేందుకు కరెంటు ఛార్జీలను రూ.2.50 నుంచి 1.50కు తగ్గించామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 8 (ప్రభాతవార్త): స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టణంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని కొత్తపేట తదితర ప్రాంతాల్లోని కొన్ని నిర్మాణ దశలో ఉన్న కట్టడాలను చూసి ఆశ్చర్యపోయారు. ఈ కట్టడాలకు అనుమతులు ఎలా ఇచ్చారు అంటూ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం



చేశారు. చిన్నచిన్న ఇరుకు వీధుల్లో భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయగా,అవన్నీ తన దృష్టికి వచ్చాయని వీటిపై సిబ్బందికి తగు ఆదేశాలు ఇస్తానని,అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.దీంతో పట్టణంలో శనివారం,నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న భవన నిర్మాణాలను మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించిన తరువాత రోజు కూడా కొత్తపేటలోని ఓ భవనం పై అంతస్తు నీ నిబంధనకు విరుద్ధంగా పనులు జరుగుతుండగా పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది వారిని అడ్డుకొని,నిర్మాణ సామాగ్రిని తొలగించారు. పట్టణంలో ఇలాంటి నిర్మాణాలు ఇంకా అనేకం ఉన్నాయని,నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు నిర్మిస్తుంటే టౌన్ ప్లానింగ్ సిబ్బంది చోద్యం చూస్తున్నారని, అలాంటి నిర్మాణాలను కూడా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని,ఈ సందర్భంగా అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టిన మంత్రి నాదెండ్ల మనోహర్ ని స్థానికులు ప్రశంసించారు.

## ఆసియాబుక్ అఫ్ రికార్డ్‌లో కాటూరి ఆర్ట్ గ్యాలరీకి స్థానం

తెనాలి టౌన్ నవంబర్ 8 (ప్రభాతవార్త): పట్టణానికి చెందిన సూర్య శిల్పశాలకి వారి కాటూరి ఆర్ట్ గ్యాలరీ కి ఆసియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కిందని, ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకులు కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు,ఆయన తనయుడు రవిచంద్ర లు తెలిపారు.గతంలో తమ ఆర్ట్ గ్యాలరీ అమెరికన్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్,తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో కూడా నమోదు అయిందని,ఇప్పుడు మరో రికార్డ్ రావటం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.మును ముందు ఇంకా ఇలాంటి రికార్డులు



ఎన్నో సాధించి మా ఆర్ట్ గ్యాలరీ మా శిల్పకళ ద్వారా ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకురాగలమని, కాటూరి ఆర్ట్ గ్యాలరీ అధినేత కాటూరి వెంకటేశ్వరరావు, తనయుడు కాటూరి రవిచంద్ర తెలిపారు.

## 11న విద్యుత్ అదాలత్: ఇఇ



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 8 (ప్రభాతవార్త): కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సెల్ , విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సును నవంబర్ 11న నిర్వహించనున్నట్లు,ఏపిసిపిడిసిఎల్ తెనాలి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆకుల సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని ఎన్జీవో కళ్యాణ మండపంలో ఉదయం10.30 నుండి మధ్యాహ్నం1.30 వరకు నిర్వహించే విద్యుత్ లోక్ అదాలతో పిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ ఫోరం సభ్యులు ఇతర విద్యుత్ అధికారులు పాల్గొంటారని, విద్యుత్ వినియోగదారులు శాఖా పరమైన ఇబ్బందులు సమస్యలను ఈ అవగాహన సదస్సు ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, కరెంటు బిల్లులు గురించి మీటర్ రీడింగ్ తదితర అంశాలపై,ఇంకా ఏ ఇతర విద్యుత్ గురించి సమాచారం తెలుసుకోవాలన్న ఈ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించుకోవచ్చు అని,ఈఈ సత్యనారాయణ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమ సంఘ వార్షిక సమావేశం

తెనాలి టౌన్ నవంబర్ 8 (ప్రభాతవార్త): శ్రీవిరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమసంఘ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ఎన్నిక,శనివారం పట్టణంలోని కొత్తపేట లోగల,ది కాకతీయ కొఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలోని,డిఎల్. కాంతారావు వేదిక నందు నిర్వహించారు.ప్రధానంగా సంఘ వార్షిక నివేదిక మరియు సంఘ అభివృధికి తీసుకోవాల్సిన సభ్యుల సహకారం గురించి అధ్యక్షుల వారి ప్రసంగం,అనంతరం సంఘ వార్షిక జమా ఖర్చులు, చెల్లింపులు గురించి సంఘ కోశాధికారి నివేదిక గురించి చర్చించారు.అనంతరం నూతన సంఘ అధ్యక్షులు పిఎస్ఆర్.బ్రహ్మాచార్యులు మాట్లాడుతూ,శ్రీవిరాట్ విశ్వకర్మ ఉద్యోగ సంక్షేమసంఘం,విశ్వకర్మ ఉద్యోగుల ఐక్యత కోసం, సమాజంలో విశ్వకర్మ




ఉద్యోగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని, సంఘియులందరిని ఒక్కతాటిపైకి తీసుకువచ్చే విధంగా పనిచేస్తుందని,అలాగే సంఘీయుల్లోని పేదవారికి అండగా నిలవటమే కాకుండా, వృద్దులకి దుప్పట్లు పంపిణీ చేయుట,నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించుట,లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతం 202526సంవత్సరానికి సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘ అధ్యక్షులుగా పిఎస్ఆర్. బ్రహ్మాచార్యులు,కార్యదర్శిగా భీమవరపు పరమేశ్వరరావు, కోశాధికారిగా శ్రీరాం దుర్గాకిషోర్, లను ఎన్నుకున్నారు.ఎన్నికల పరిశీలకుడిగా నూతలపాటి నాగేశ్వరరావు వ్యవహారించారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులను పలువురు సంఘీయులు అభినందిస్తూ,విశ్వకర్మ ఉద్యోగ సంఘం రాబోయే రోజుల్లో,సంఘాభివృద్ధికి, సమాజాభివృద్ధికి మరింతగా కృషిచేయాలని సూచించారు.

## లేమల్లెపాడు ఎంపియూపి పాఠశాలలో వందేమాతరం వేడుకలు



గుంటూరు విద్య,నవంబర్ 8,ప్రభాతవార్త : 150సంవత స్రరాల వందేమాతరం వేడుకలు ఎంపియూపి పాఠశాల, లేమల్లెపాడులో ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుల గొప్పతనం గురించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పసుపులేటి శ్రీధర్ చెప్పారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు కంభంపాటి శ్రీనివాసరావు,గద్దం జోసెఫ్ కుమార్,వీర్ల శ్రీనివాసరావు,సర్పంచ్ పాతూరి శివపార్వతి,కృష్ణారావు పాల్గొన్నారు.

## ఆవులు రోడ్లపైకి రాకుండా యజమానులు చర్యలు తీసుకోవాలి



గుంటూరు నగరపాలక సంస్థ,నవంబర్ 8,ప్రభాతవార్త : నగరంలో ఆవుల యజమానులకు తుది హెచ్చరిక.జీఎంసి పరిధిలో ప్రధాన రహదారులపై ట్రాఫిక్‌కి తీవ్ర ఆటంకంగా ఉంటున్న ఆవులు,ఎద్దులు, దూడలను ఈనెల 10వ తేది నుండి వెంగళాయపాలెంలోని జీఎంసి బందెలదొడ్డికి తరలిస్తున్నామని,ఆయా పశువులను యజమానులు రోడ్ల మీదకు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు శనివారం తెలిపారు.నగరంలో ప్రధాన రహదారులపై పశువులు విచ్చలవిడిగా ఉండడం వలన వాహనదార్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కొన్ని సమయాల్లో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు.ఇప్పటికే పలుమార్లు పశువులను రోడ్లమీదకు వదిలితే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినా యజమానులు నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు.బందెలదొడ్డికి తరలించిన పశువులను విడుదల చేయబోమని అలాగే భారీ అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.కనుక పశువుల యజమానులు వాటిని రోడ్లమీదకు రాకుండా చూసుకోవాలని,ప్రజలు ఎవరైనా రోడ్లమీద పశువుల వలన సమస్య ఎదుర్కొంటే జిఎంసి కాల్ సెంటర్ 0863-2345103కి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## మాదిగ భవన్ తాత్కాలిక రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

గుంటూరు విద్య,నవంబర్ 8,ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులో నూతనంగా మాదిగ భవన్ తాత్కాలిక రాష్ట్ర కార్యాలయాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు,ఏపి ఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.మాదిగజాతి,యువకులు ఉన్నత పదవులు,ఉద్యోగాలు అధిరోహించడానికి ఒక వేదిక కావాలి అదే మాదిగ భవన్ అని తెలిపారు.మాదిగ భవన్ మనందరి భవన్ అని అన్నారు.సమాజంలోని అన్ని పేద వర్గాల అభివృద్ధి నిమిత్తం ఈ మాదిగ భవన్ నిర్మాణం చేయడం జరిగిందని





చెప్పారు.మాదిగ జాతి అభ్యున్నతకు ఇది ఒక తొలి కార్యక్రమంగా అందరూ భావించాలని కోరారు.ఉన్నత చదువులు చదువుకొని వేలాదిమంది విద్యార్థులు గ్రామాల్లో ఉద్యోగ అవకాశాల్లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.సమాజంలోని పేద వర్గాల అభ్యున్నతకు స్వచ్ఛందంగా సహకారం అందజేయాలని కోరారు.మాదిగ భవన్ కార్యాలయం ద్వారా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి,అభివృద్ధికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు.మాదిగ జాతి అన్నిరంగాల్లో అభవృద్ధి చెందటానికి ప్రభుత్వం తరుపున ఒక స్థలాన్ని కేటాయించి మాదిగ అభివృద్ధి భవన్ ఏర్పాటు చేయాలని కోరారు.మాదిగ సామాజిక వర్గం అభివృద్ధికి మేము ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాదిగ భవన్ సంక్షేమ అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పారి షాలేం రాజు,ఉపాధ్యక్షులు నలుకుర్తి కిరణ్‌కుమార్,ప్రధానకార్యదర్శి సొపాటి రత్నం,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంగుంట్ల ఆదాం,కోశాధికారి బుల్లా కిషోర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ ఒక వేదిక: ఎమ్మెల్యే

వెల్దుర్తి, నవంబరు 8 ప్రభాతవార్త: ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం నియోజకవర్గ ప్రజలకు ఒక పటిష్టమైన వేదికగా నిలుస్తోందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెల్దుర్తిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి భారీ సంఖ్యలో





అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ కేవలం ఒక కార్యక్రమం కాదు, ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సమస్యల పరిష్కారం కోసం ఉన్న ఒక వారధి. నియోజకవర్గంలోని ప్రతి పేదవారు, అభాగ్యులు తమ సమస్యలను నేరుగా మా దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందవచ్చని స్పష్టం చేశారు.

**ప్రజాదర్బార్‌కు 56 అర్జీలు**

ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రజాదర్బార్‌లో ప్రధానంగా వివిధ సమస్యలపై 56 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువశాతం వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలు, భూమాఫియా, స్థల వివాదాలు, కొత్త పింఛన్లు, రేషన్‌కార్డు, పెన్షన్లు, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం, మోసగించడం, రౌడీయిజం చేస్తున్న వారిపై ఫిర్యాదు వంటటి సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే వాటిని వెంటనే సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి గడువులోగా పరిష్కరించాలని పార్టీ శ్రేణులకు, స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


**అధికారులూ.. అలసత్వం వద్దు**


ప్రజలు అనేక సమస్యలపై ప్రభుత్వ కార్యాలయం మెట్లెక్కుతుంటే అవి అక్కడ సత్వర పరిష్కారం లభించకుంటేనే ఎమ్మెల్యే ఇంటి గడప తొక్కాల్సిన పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సమస్యలను ప్రాథమిక దశలోనే స్థానిక అధికారులు పరిష్కరిస్తే ప్రజాప్రతినిధుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, వెల్దుర్తి ఎస్సై సమందర్‌వలి, వడ్డె కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మధు, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రంనాయక్, సీనియర్ నాయకులు జూలకంటి చిరంజీవిరెడ్డి, యువ నాయులు జూలకంటి అక్కిరెడ్డి, హనిమిరెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వానరమూక బెడద తీరేదెలా?

### భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

కారంపూడి, నవంబరు 8 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలో ఏ వీధి చూసినా, ఏ బజారు చూసినా వానరుల బెడద ఎక్కువైంది. రోజురోజుకూ వానరసైన్యం ప్రజలపై దాడులు చేస్తూ





బెంబేలెత్తిస్తున్నాయి. రోడ్లపై, ఇళ్ల వద్ద, దుకాణాల్లో, వీధుల్లో కోతులు స్వైరవిహారం చేస్తున్నాయి. కోతుల నుంచి రక్షించుకునేందుకు ప్రజలు పెద్ద యుద్ధమే చేయాల్సి వసునంది. పిల్లలను పాఠశాలలకు పంపించాలన్నా, నిత్యావసర సరుకులు, కూరగాయలు, తినుబండారాలు వంటివి తీసుకెళ్తున్నా ప్రజల మీద దాడి చేసి వారి దగ్గర ఉన్న కవర్లను ఎత్తుకెళ్తున్నాయి. చివరకు మోటారు సైకిళ్ల మీద ఉండే సీటు కవర్లు, ట్యాంకు కవర్లు కోటితో చింపేస్తున్నాయి. బండ్లను కింద పడేస్తున్నాయి. కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నాయి. విచ్చలవిడిగా వానరసైన్యం ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోతుల వల్ల గాయాలపాలవుతున్నారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంది. ఇలాంటి ఘటనలు జరగకముందే జాగ్రత్త చర్యలు చేపట్టాలని ప్రజలు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.

## పలనాటి ఉత్సవాల తేదీలను ప్రకటించిన పీఠాధిపతి

### నవంబరు 19-23 వరకు కారంపూడి పల్నాటి ఉత్సవాలు

కారంపూడి, నవంబరు 8 ప్రభాతవార్త: పలనాటి వీరుల కొణతాల మహోత్సవాలు ఈ నెలలో ప్రారంభం అవుతాయని కారంపూడి పల్నాటి వీరాచార పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు శనివారం తెలిపారు. కార్తీక అమావాస్య రోజున కారంపూడి వీర్లగుడి ప్రాంగణంలో వీరుల మహోత్సవాలు ప్రారంభం అవుతాయని, ఈ ఉత్సవాలు అయిదు రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా అయిదు రోజుల్లో జరిగే ఉత్సవాల తేదీలను ఆయన ప్రకటించారు. నవంబరు 19న రాచగావు, 20న రాయబారం, 21న మందపోరు, 22న కోడిపోరు, 23న కల్లిపాడుతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. సమావేశంలో పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: సీఐ నఫీజ్‌బాషా

విజయపురిసౌత్, నవంబరు 8 ప్రభాతవార్త: ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవని మాచర్ల రూరల్ సీఐ నఫీజ్‌బాసా హెచ్చరించారు. శనివారం మాచర్ల మండలంలోని కొత్తపల్లి జంక్షన్ వద్ద ప్రయాణికులకు, డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అధిక



లోడుతో వెళ్తున్న ఎనిమిది ఆటోలపై అపరాధ రుసుం విధించారు. అనంతరం సీఐ నఫీజ్‌బాషా మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ ఎస్సై అశోక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ క్షేత్రంలో రైతురంగాగా నిలిచిన ఎన్జీరంగా



గుంటూరు కల్చరల్,నవంబర్ 8,ప్రభాతవార్త : ఎలాంటి ప్రతిఫలం,పదవులు ఆశించకుండా తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమైన నాయకుడు ఎన్‌జి రంగా భారత రాజకీయ క్షేత్రంలో రైతు రంగాగా దేశప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నలిచిపోయాడని అవగాహన సంస్థ సభ్యులు నివాళులరి ్పంచారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రైతులు,.వ్యయసాయ కార్మికులు,చేనేత కార్మికుల కోసం జీవితాంతం కృషి చేసిన స్వతంత్రభావాలు గల ఎన్‌జి రంగా జాతీయోద్యమ అగ్రశ్రేణి నాయకుడన్నారు.1930నుంచి 1991వరకు 6దశాబ్దాలపాటు పార్లమెంటు సభ్యునిగా పనిచేసి ఉత్తమ పార్లమెంటేరియన్ గా పేరు గాంచారన్నారు.కార్యక్రమంలో రైతునాయకుడు బి.శ్రీనివాసరావు,విశ్రాంత ఇంజనీర్ ఘనశ్యామాచార్యులు,విశ్లేషకులు ఇ.చంద్రయ్య,పి.ఎస్.మూర్తి తదితరులు రంగాకు ఘనంగా నివాళులర్పించారు.

9-11Pg5 9_9-11Pg5.qxd 08/Nov/25 9:57 PM Page 1



# మునిగేందుకు అది ప్రాక్టీస్..

## రాహుల్ గాంధీపై ప్రధాని మోడీ సెటైర్లు!





**పాట్నా, నవంబరు 8:**బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఇటీవల చేపల వేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోడీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బీహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సిఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకు గాను సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్‌గాంధీ సైతం నీళ్లలోకి దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్ల ఏర్పాటు, మత్స్యసంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది. రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టవచ్చని బిజెపి భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోడీ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## పాక్ అణ్వాయుధ కార్యాచరణ ధ్వంసానికి ఇందిరాగాంధీయే తిరస్కరించారు

**అమెరికా సిఐఎ మాజీ డైరెక్టర్ రిచర్డ్ బార్లో**

**వాషింగ్టన్, నవంబరు 8:** పాకిస్థాన్ అణ్వాయుధ కార్యాచరణను అడ్డుకునేందుకు భారత్‌- ఇజ్రాయెల్ కలిసి చేసిన రహస్య ప్రణాళికను అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తిరస్కరించారని అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి రిచర్డ్ బార్లో వెల్లడించారు. అప్పటి ప్రభుత్వం ఈ ఆపరేషన్‌ను తిరస్కరించడాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు. పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్ని బాంబులతో ధ్వంసం చేసేందుకు రూపొందించిన ఈ ఆపరేషన్‌కు ఇందిర ఆమోదం తెలిపి ఉంటే ప్రపంచానికి ఎన్నో సమస్యలు తప్పి ఉండేవని ఆయన అభిప్రాయపడ్డారు. 1980లో పాక్ రహస్య అణు కార్యకలాపాలను అభివృద్ధి చేస్తున్న సమయంలో అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో బార్లో పని చేశారు. ఆసమయంలో ఈ ప్రణాళిక గురించి తాను విన్నట్లు ఓ ఇంటర్వ్యూలో బార్లో తెలిపారు. 'ఆసమయంలో నేను ప్రభుత్వ సర్వీసులో లేను. కానీ ఇంటెలిజెన్స్ వర్గాల్లో ఈ ఆపరేషన్ గురించి విన్నాను. అది కార్యరూపం దాల్చలేదు. ఇందిరా గాంధీ ఈ ప్రణాళికను అడ్డుకున్నారు. అలా చేయడం సిగ్గుచేటు. ఆ ఆపరేషన్‌ను ఆమోదించి ఉంటే చాలా సమస్యలు పరిష్కారమయ్యేవి' అని ఆయన వివరించారు. నివేదికల ప్రకారం పాక్‌లోని కహూతా అణుకేంద్రాన్ని బాంబులతో ధ్వంసం చేసేందుకు ఇజ్రాయెల్, భారత్ ప్లాన్ చేశాయి. అణ్వాయుధాలను పాక్ అభివృద్ధి చేయకుండా, వాటిని ఇతర దేశాలకు అందించకుండా నిరోధించేందుకు దాడి చేయాలని ప్రణాళిక రచించాయి.





## భారత్‌పై మరోసారి అగ్గిరాజేసిన యూనస్ సర్కార్

### భారత్ ఈశాన్యప్రాంత మ్యాప్ ఉన్న బుక్ విదేశీ ప్రతినిధులకు అందచేత

**ఢాకా, నవంబరు 8:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని ముహమ్మద్ యూనస్ మరోసారి మ్యాప్ వివాదాన్ని రాజేశారు. గత నెలలో పాకిస్తాన్ జనరల్‌కు బహుమతిగా ఇచ్చి ఆర్ట్ ఆఫ్ ట్రయాంప్ అనే పుసక్తాన్ని ఈసారి తుర్కియే పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి బహుకరించి మరోసారి వివాదాన్ని రాజేశారు. ఇంతకు ఆ పుసక్తంలో ఏం ఉంది అంటే ఇది ప్రధానంగా గ్రేటర్ బంగ్లాదేశ్ ఉద్దేశాన్ని తెలుపుతుంది. అంటే బంగ్లాదేశ్‌లో భారతదేశం ఈశాన్య ప్రాంతాలు మరీ ముఖ్యంగా అస్సాంను కలుపుకుని గ్రేటర్ బంగ్లాదేశ్‌గా అవతరించబోతున్నామనే సంకేతాలను ఇస్తోంది. ఇది యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఉద్దేశ్యాలపై కొత్త ఆందోళనలను రేకెత్తిస్తోంది. బంగ్లాదేశ్ మీడియా ప్రకారం, నవంబర్ 3న ఢాకాను సందర్శించిన మెహ్మెట్ అకిఫ్ యిల్మాజ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల తుర్కియే పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి యూనస్ ఆర్ట్ ఆఫ్ ట్రయంఫ్ అనే పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. ఈ పుస్తకంలో గత ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వాన్ని కూలదోసిన నిరసనల సమయంలో చోటు చేసుకున్న ఘటనలు, ఆ తర్వాత విద్యార్థులు, యువత గీసిన గ్రాఫిటీ గురించి రచించినట్లు సమాచారం. ఈ పుస్తకంలోని మ్యాప్ భారతదేశ ఈశాన్య రాష్ట్రాలను, ముఖ్యంగా అస్సాంను బంగ్లాదేశ్ ఊహాజనిత భవిష్యత్తులో కలుపుకునే గ్రేటర్ బంగ్లాదేశ్ ప్రణాళికను వివరిస్తుంది అని సమాచారం. ఇంటిలిజెన్స్ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఆ పుస్తకంలో యుద్ధ ప్రణాళికలు, విజయానంతర నిర్వహణ ఫ్రేమ్ వర్క్‌లు ఉన్నాయని తెలుస్తోంది. అలానే అస్సాంను ఢాకా నియంత్రణలో ఉత్పాదక , లాభదాయక ప్రాంతంగా మార్చే ప్రస్తావనలు కూడా ఉన్నాయని సమాచారం. యూనస్ తాత్కాలిక ప్రభుత్వ ఈ చర్యలు యాదృచ్ఛికంగా రెచ్చగొట్టడం కన్నా ఉద్దేశపూర్వక సైద్ధాంతిక సంకేతంగా కనిపించిందని ఇంటిలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. పైగా ఇది కళా ప్రదర్శన ఎంత మాత్రం కాదని ఇది బంగ్లాదేశ్ భారతదేశానికి ఇస్తోన్న సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో కొలువుదీరిన తాత్కాలిక ప్రభుత్వం విస్తృత వ్యూహాత్మక ధోరణులను ఇది స్పష్టం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ మ్యాప్ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రాదేశిక ఆశయాలకు మొదటి స్పష్టమైన సంకేతం అంటున్నారు.

## లాలూ కుటుంబంపై ప్రజలను రెచ్చగొడుతున్న మోడీ

### జన్‌సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్‌కిశోర్ ధ్వజం



**పాట్నా, నవంబరు 8:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. బీహార్ ఎన్నికల్లో ఓట్లు దక్కించుకోవడం కోసం, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ) పాలన గురించి ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈసారి బీహార్ ప్రజలు ఓటు వేయడానికి జన్ సురాజ్ రూపంలో ఒక కొత్త ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఆర్జేడీ భయాన్ని చూపించి ఓట్లు రాబట్టాలని మోదీ ప్రయత్నిస్తున్నారు, ఎందుకంటే ఆయన చెప్పడానికి మరేమీ లేదు. దశాబ్దాలుగా ఎన్డీయే, బీజేపీ, నితీశ్ కుమార్ ఓట్లు పొందడానికి లాలూ భయాన్ని చూపడమే ఉత్తమ మార్గంగా ఎంచుకున్నారు. పనులు జరిగాయా? లేదా? అన్నది పక్కనపెడితే, కనీసం జంగిల్ రాజ్ తిరిగి రాలేదు కదా అని ప్రజలు అనుకునేలా చేశారు. కానీ ఈసారి పరిస్థితి మారింది. జంగిల్ రాజ్ తిరిగి రాకూడదంటే, మరి మీకెందుకు ఓటేయాలి? జన్‌సురాజ్ ఒక కొత్త ప్రత్యామ్నాయంగా ఉందని కిశోర్ వివరించారు. ఆర్జేడీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ పాలన కాలాన్ని జంగిల్ రాజ్‌గా బీజేపీ అభివర్ణిస్తుంటుంది. లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉన్న నేపథ్యంలో బీజేపీ ఈ పదాన్ని విపక్షాలపై విమర్శలకు అస్త్రంగా వాడుతోంది. గత వారం ప్రధాని మోదీ మాట్లాడుతూ బీహార్‌లోని జంగిల్‌రాజ్‌ను మరో 100 ఏళ్లయినా మర్చిపోలేరని అన్నారు. ఆనాటి పరిస్థితులను యువతరానికి వివరించాలని రాష్ట్రంలోని బీజేపీ కార్యకర్తలకు, వృద్ధులకు ఆయన పిలుపునిచ్చారు. విపక్ష కూటమిని ఘట్‌బంధన్ (కూటమి) కాదని, లఠ్‌బంధన్ (నేరగాళ్ల గుంపు) అని అభివర్ణించారు. ఢిల్లీ నుంచి బీహార్ వరకు ఉన్న విపక్ష నేతలంతా బెయిల్‌పై బయట ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో రికార్డుస్థాయిలో 64.66శాతం ఓటింగ్ నమోదైంది. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధికం. రెండో దశ పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు.

## పోలీసు విభాగంలో 'గీతా'పఠనం

### మధ్యప్రదేశ్‌లో 4వేల మంది సిబ్బందికి ఆదేశాలు




**భోపాల్, నవంబరు 8:** మధ్యప్రదేశ్ పోలీస్ ట్రైనింగ్ విభాగం ఇటీవల తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. భగవద్గీత పఠనాన్ని తప్పనిసరి చేయాలంటూ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీపీ) ట్రైనింగ్ రాజా బాబు సింగ్ జారీ చేసిన ఆదేశాలు వివాదానికి తెర తీశాయి. దాదాపు 4 వేల మంది కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ ఆదేశాల పరిధిలోకి వస్తారు. ఈ నిర్ణయాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ విరుద్ధమంటూ తీవ్రంగా విమర్శించింది. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని అనుసరించే స్వేచ్ఛ ఉండాలని.. పోలీసు బలగాలను కాషాయీకరణ చేసి రాడికలైజ్ చేసే ప్రయత్నం మధ్యప్రదేశ్‌లో మొదలైందని ఇది రాజ్యాంగ వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్య అని హస్తం పార్టీ ఆరోపించింది. ఇలాంటి ఆదేశాలు జారీ చేసిన అధికారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై అధికార బీజేపీ ఘాటుగా స్పందించింది. భారత్ వంటి దేశంలో భగవద్గీతను మతపరమైనదిగా ఎవరైనా భావిస్తే వారి భారతీయతపై అనుమానం ఉందని ఇది తన స్పష్టమైన ఆరోపణ అని బీజేపీ అధికార ప్రతినిధి పంకజ్ చతుర్వేది పేర్కొన్నారు. భగవద్గీత కేవలం మతం గురించి కాదని తత్వశాస్త్రం గురించి చెబుతుందని దాని సారాంశాన్ని అర్థం చేసుకుంటే పోలీసుల పనితీరు మెరుగుపడుతుందని వెల్లడించారు. దాని వల్ల సమాజం మెరుగుపడుతుందని పంకజ్ చతుర్వేది సమర్థించారు. అప్పుడే భారత్ విశ్వగురువుగా ఎదుగుతుందని.. దీన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని వ్యాఖ్యానించారు. ఇక ఈ భగవద్గీత పఠనం నిర్ణయాన్ని సమర్థించుకున్న ఏడీజీపీ రాజా బాబు సింగ్ మార్గశిర మాసం ప్రారంభమైందని.. ఇది శ్రీకృష్ణుడి మాసమని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ధ్యానానికి ముందు భగవద్గీతలోని ఒక అధ్యాయాన్ని ట్రైనీ కానిస్టేబుల్‌లు చదివితే వారికి ధర్మబద్ధమైన జీవితానికి మార్గనిర్దేశం లభిస్తుందని వివరించారు. భగవద్గీత పఠనంతో పాటు.. గతంలో కూడా ఈ పోలీస్ ట్రైనింగ్ సంస్థల్లో తులసీదాస్ రచించిన రామచరితమానస్ పద్యాలను పఠించేలా రాజా బాబు సింగ్ ప్రోత్సహించారు. ప్రస్తుతం శిక్షణార్థులు భగవద్గీత, రామచరితమానస్ పఠనం, అరగంట ధ్యానంతో కూడిన దినచర్యను అనుసరిస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. డిసెంబర్ 21వ తేదీన ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 19వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెషన్‌లను నిర్వహించాలని కూడా మధ్యప్రదేశ్ పోలీసులు నిర్ణయించారు. భోపాల్‌లోని అప్పర్ లేక్, ఉజ్జయినిలోని మహాకాళేశ్వర ఆలయం వంటి ముఖ్యమైన చారిత్రక ప్రదేశాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఏడు జన్మలెత్తినా లాలూ తరహా కుంభకోణాలు మోడీకి చేతకావు


### తేజస్వి కామెంట్‌కు అమిత్‌షా కౌంటర్



**పాట్నా, నవంబరు 8:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీనేత తేజస్వీ యాదవ్‌లు సీమాంచల్‌ను చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారని కేంద్రమంత్రి అమిత్ షా ఆరోపించారు. పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ప్రతి అక్రమ వలసదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా తేజస్వి ఇటీవల చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోడీ కుంభకోణాలు చేయలేరని చురకలంటించారు. బీహార్‌లో 160స్థానాల్లో విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే సగం రాష్ట్రం కాంగ్రెస్, ఆర్జేడీ కూటమికి తలుపులు మూసివేసింది. రాహుల్, తేజస్విలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తాం. వారి దేశానికి పంపిస్తాం అని అమిత్ షా పేర్కొన్నారు. రైల్వేలో లాలూప్రసాద్ యాదవ్ తీసుకొచ్చిన లాభాలను ప్రధాని మోడీ ఏడు జన్మలెత్తినా తీసుకురాలేరంటూ ఇటీవల తేజస్వి యాదవ్ చేసిన విమర్శలకు గట్టిగా బదులిచ్చారు. ఏడు జన్మలెత్తినా లాలూ మాదిరిగా మోడీ కుంభకోణాలు చేయలేరంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఓట్ల చోరీ జరిగిందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేస్తున్న వ్యాఖ్యలు నిరాధారమైనవి రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఉద్ఘాటించారు. అందుకు సంబంధించి ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలని సూచించారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచారసభలో రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అనేక సవాళ్లను మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. సాయుధ బలగాలను రాజకీయాల్లోకి లాగొద్దని ఈ సందర్భంగా రాహుల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## స్కూల్ పిల్లలకు న్యూస్‌పేపర్‌లో భోజనం పెడతారా! నా హృదయం ముక్కలైంది..

### రాహుల్ తీవ్ర ఆవేదన



**భోపాల్, నవంబరు 8:**మధ్యప్రదేశ్‌లో కొంతమంది చిన్నారులకు న్యూస్‌పేపర్‌లో మధ్యాహ్న భోజనం వడ్డించినట్లు కనిపిస్తున్న దృశ్యాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఇది చూసి హృదయం తల్లడిల్లిందన్నారు. ఇంత దయనీయస్థితిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్‌లో కొంత మంది చిన్నారులకు మధ్యాహ్న భోజనాన్ని న్యూస్‌పేపర్‌లో వడ్డిస్తున్నట్లు తెలుసుకుని నా హృదయం ముక్కలైంది. ఈ పిల్లలపైనే మన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది. కానీ, వారికి కనీస గౌరవం దక్కడం లేదు. అక్కడ అభివృద్ధి అంతా భ్రమే. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికారంలోకి వస్తున్నారు. ఇటువంటి దుర్భర స్థితిలో పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నందుకు అధికార నేతలు సిగ్గుపడాలి అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. శ్యోపుర్ జిల్లాలోని ఓ పాఠశాలలో ఈ వీడియో తీసినట్లు సమాచారం. ఈ వ్యవహారం కాస్త నెట్టింట వైరల్‌గా మారడంతో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. స్వయం సహాయక సిబ్బంది సేవలను నిలిపివేశారు. నెటిజన్లు దీన్ని ఖండించారు. మధ్యాహ్న భోజనం అనేది పిల్లల హక్కు అని పేర్కొన్నారు. పోషకాహారం పేరిట అనారోగ్యాన్ని వడ్డిస్తున్నారంటూ విమర్శించారు.

## రూ.200 కోట్ల భూమి మూడు కోట్లకే కొనుగోలు!

### మహారాష్ట్రలో మరో మంత్రి నిర్వాకం



**ముంబయి, నవంబరు 8:** మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ.3కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చిఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

## నెతన్యాహు, మంత్రులకు తుర్కియే అరెస్టు వారంట్లు



**ఇస్తాంబుల్, నవంబరు 8:** ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సహా ఆయన ప్రభుత్వంలోని సీనియర్ అధికారులపై.. మారణహోమం సృష్టించారనే ఆరోపణలతో తుర్కియే అరెస్ట్ వారెంట్లను జారీ చేసింది. గాజాలో ఇజ్రాయెల్ పద్ధతి ప్రకారం పాల్పడిన మారణహోమం, మానవత్వానికి వ్యతిరేకమైన నేరాలపై తుర్కియే చట్టపరమైన చర్యకు పూనుకుంది. ఇస్తాంబుల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ కేసులో మొత్తం 37 మంది అనుమానితుల జాబితాను రూపొందించింది. ఈ జాబితాలో నెతన్యాహుతో పాటు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్, జాతీయ భద్రతా మంత్రి ఇతమార్ బెన్ గ్విర్, ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఎయాల్ జమీర్ వంటి కీలక అధికారులు ఉన్నారు. అయితే పూర్తి జాబితాను మాత్రం ప్రాసిక్యూటర్ కార్యాలయం వెల్లడించలేదు. టర్కీ ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకోవడంపై ఫిర్యాదు వచ్చింది. ఈ అరెస్ట్ వారెంట్ల జారీకి సంబంధించిన ఫిర్యాదులో గాజా స్ట్రిప్‌లో టర్కీ సర్కారు నిర్మించిన టర్కిష్‌పాలస్తీనియన్ ఫ్రెండ్‌షిప్ హాస్పిటల్ అంశాన్ని కూడా ప్రస్తావించింది. మానవతా సేవలకు అంకితమైన ఈ ఆసుపత్రిని ఇజ్రాయెల్ సైన్యం మార్చి నెలలో బాంబు దాడి చేసి ధ్వంసం చేసిందని ఫిర్యాదులో తెలిపింది. ఇలాంటి చర్యలు అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘన కిందకు వస్తాయని టర్కీ బలంగా వాదిస్తోంది.

## తీవ్రస్థాయికి చేరిన ఢిల్లీ వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబరు 8:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. తాజాగా శనివారం ఉదయం కూడా ఢిల్లీలో కాలుష్యం వెరీపూర్ కేటగిరిలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకారం శనివారం ఉదయంఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 355గా నమోదైంది. ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 332గా, అలీపూర్ వద్ద 316, అశోక్ విహార్‌లో 332,ఇండిగా గేట్ వద్ద ఏక్యూ 322గా, పాలెం ప్రాంతంలో 320, ధౌలా కువాన్‌లో 269, అశోక్ విహార్ ప్రాంతంలో 332, బవానాలో 366, బురారి క్రాసింగ్ వద్ద 345, ఛాందిని చౌక్ ప్రాంతంలో 354, ద్వారకా సెక్టార్8లో 310,ఐటీఓ ప్రాంతంలో 337, జహంగీర్‌పురిలో 342, ముండ్కా ప్రాంతంలో 335, నరేలా వద్ద 335, ఓఖ్లా ఫేజ్2లో 307, పట్పర్‌గంజ్ వద్ద 314,పంజాబీ బాగ్ 343, ఆర్‌కే పురంలో 321, రోహిణి ప్రాంతంలో 336, సోనియా విహార్ వద్ద 326గా ఏక్యూఐ వెరీ పూర్ కేటగిరీలో నమోదైంది.


## సంక్షిప్తంగా..

### మాలిలో ఐదుగురు భారతీయులు కిడ్నాప్



**బమాకో, నవంబరు 8:**మాలిలో ఐదుగురు భారతీయులు కిడ్నాప్‌నకు గురయ్యారు. కోబ్రి ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని భద్రతా వర్గాలు పేర్కొన్నట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. విద్యుద్దీకరణ ప్రాజెక్టులకు సంబంధించి ఆ భారతీయులు స్థానికంగా ఓ కంపెనీలో పని చేస్తున్నారని మాలి భద్రతా వర్గాలు తెలిపాయి. గురువారం కొందరు దుండగులు ఈ ఉద్యోగులపై అకస్మాత్తుగా దాడులు జరిపారని పేర్కొన్నాయి. అనంతరం ఐదుగురు భారతీయులను అపహరించుకుని వెళ్లిపోయారని తెలిపాయి. ఘటన నేపథ్యంలో ఈ కంపెనీలో పనిచేసే మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు అధికారిక వర్గాలు వివరించాయి. ఈ కిడ్నాప్‌ను కంపెనీ ప్రతినిధులు కూడా ధ్రువీకరించారు. అయితే బాధితుల వివరాలను మాత్రం వారు వెల్లడించలేదు.

### డిఎన్‌ఏ ఆవిష్కర్త జేమ్స్ వాట్సన్ కన్నుమూత



**న్యూయార్కు, నవంబరు 8:** ఆధునిక విజ్ఞాన శాస్త్ర గతిని మార్చేసిన డీఎన్‌ఏ డబుల్ హెలిక్స్ నిర్మాణ ఆవిష్కర్తల్లో ఒకరైన, నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ జేమ్స్ డి.వాట్సన్ (97) కన్నుమూశారు. న్యూయార్క్‌లోని ఈస్ట్ నార్త్‌పోర్ట్‌లో ఆయన తుదిశ్వాస విడిచారు. ఇన్ఫెక్షన్ కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన్ను ఈ వారం ప్రారంభంలో హాస్పిస్ కేర్‌కు తరలించగా, అక్కడ ప్రశాం తంగా మరణించినట్లు ఆయన కుమారుడు డంకన్ వాట్సన్ ధ్రువీకరించారని ఆంగ్లపత్రిక ఒకటి పేర్కొంది. 1928 ఏప్రిల్ 6న షికాగోలో జన్మించిన వాట్సన్, కేవలం 24 ఏళ్ల వయసులోనే కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఫ్రాన్సిస్ క్రిక్‌తో కలిసి డీఎన్‌ఏ నిర్మాణంపై పరిశోధనలు చేశారు. 1953లో వారు ప్రతిపాదించిన డబుల్ హెలిక్స్ నమూనా, జీవులలో అనువంశిక సమాచారం ఒక తరం నుంచి మరో తరానికి ఎలా వెళ్తుందో వివరించి, సైన్స్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఈ ఆవిష్కరణకు గాను వాట్సన్, క్రిక్‌లతో పాటు మరో శాస్త్రవేత్త మారిస్ విల్కిన్స్‌కు 1962లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

### దక్షిణాఫ్రికా జి20 సమావేశాలు బాయ్‌కాట్: ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 8:** దక్షిణాఫ్రికాలో జరుగ నున్న జీ20 శిఖరాగ్ర సమావేశానికి అమెరికా అధికారులెవరూ హాజరుకాబోరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల చివర్లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి తాను హాజరు కాబోనని ట్రంప్ గతంలోనూ ప్రకటించారు. నవంబర్ 22,23 తేదీల్లో జరిగే ప్రపంచంలోని ప్రముఖ, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల దేశాధినేతల వార్షిక శిఖరాగ్ర సమావేశానికి తాను హాజరు కాబోనని ట్రంప్ గతంలో తెలిపారు. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ తనస్థానంలో హాజరవుతారని భావించారు. వాన్స్ కూడా ఈ సమావేశానికి వెళ్లరని ట్రంప్ పేర్కొన్నారు. జీ20శిఖరాగ్ర సమావేశం దక్షిణాఫ్రికాలో జరగడం పూర్తిగా అవమానకరమని ట్రంప్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

### వివేక్ రామస్వామికి ట్రంప్ ప్రశంసలు



**ఒహాయో, నవంబరు 8:** భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయనను ప్రత్యేకమైన వ్యక్తి (సమ్‌థింగ్ స్పెషల్) అంటూ ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. వచ్చే ఏడాది జరగనున్న ఈ ఎన్నికల్లో ఆయనకు మద్దతుగా ట్రంప్ ఈ పోస్టు పెట్టారు. ఒహాయో రాష్ట్రాన్ని గ్రేట్ స్టేట్‌గా అభివర్ణిస్తూ, వివేక్ రామస్వామి ఎన్నికైతే గొప్ప గవర్నర్ అవుతారని ట్రంప్ పేర్కొన్నారు. ది గ్రేట్ ఒహాయో రాష్ట్రానికి వివేక్ రామస్వామి పోటీ చేస్తున్నారు. నాకు ఆ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం. 2016, 2020, 2024 ఎన్నికల్లో నేను భారీ విజయం సాధిం చాను. వివేక్ నాకు బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతోనే పోటీకి వచ్చాడు. అతడు ప్రత్యేకమైన వ్యక్తి. వివేక్ యువకుడు, తెలివైనవాడు, చాలా మంచి వ్యక్తి. అతనికి మన దేశం అంటే ఎంతో ఇష్టం అని ట్రంప్ తన ట్రూత్ సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు.

9-11pg6exHMNWJQE 10_9-11pg6exHMNWJQE.qxd 08/Nov/25 11:30 PM Page 1



# ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలి

## మంత్రి కొలుసు పార్థసారథి

**ముసునూరు, నవంబరు 08: ప్రభాతవార్త** ముసునూరు మండలం కొర్లగుంట గ్రామం కో ఆపరేటివ్ సొసైటీ నందు నూజివీడు నియోజకవర్గంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ద్వారా కొనుగోళ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు నష్టపోకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే వారి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. రైతులు తమ పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదని స్పష్టం చేశారు. ఈపంట నమోదు చేసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతులు వద్ద మాత్రమే ధాన్యము కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులు ధాన్యం అమ్ముకోవడానికి పడేకష్టాలు తీరాయని అన్నారు. గతంలో ప్రభుత్వం సూచించిన సుదూర ప్రాంతంలో ఉన్న మిల్లులకే ధాన్యాన్ని తోలవలసి వచ్చేదని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. పంట కోతకు వచ్చిన అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి యం.పి. యల్.సుందరి, వ్యవసాయ సహాయ సంచాలకులు వై.సుబ్బారావు, తహశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో పి.ఏసుబాబు, వివిధ శాఖల అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.చాముండేశ్వరి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీ సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి భాస్కర్‌రెడ్డికి 21 వరకు రిమాండ్

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** సీఎం, డిప్యూటీ సీఎం సహా వారి కుటుంబ సభ్యులు, మహిళలు, కూటమి ప్రభుత్వంపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన నిందితుడు భాస్కర్‌రెడ్డికి కోర్టు రిమాండ్ విధించింది. విజయవాడలోని రెండో ఏసీఎంఎం కోర్టు ఈ నెల 21 వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. నిందితుడు, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి భాస్కర్‌రెడ్డి విదేశాల్లో ఉండి సామాజిక మాధ్యమాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన నేతలు, మహిళలపై అసభ్యకరంగా, నీచంగా పోస్టులు పెడుతున్నాడు. అతడ్ని పెనమలూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ సమయంలో పోలీసులపై దాడి చేసిన అతని సోదరుడు ఓబుల్‌రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. ఇద్దరినీ వేర్వేరుగా కోర్టుల్లో హాజరుపర్చగా న్యాయాధికారులు వారికి రిమాండ్ విధించారు. అనారోగ్యంతో విజయవాడ పోరంకిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన అతన్ని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. పోలీసు విచారణలో తనను కొట్టారని నిందితుడు కోర్టులో చెప్పడంతో సీఐ, ఎస్సైలు వివరణ ఇవ్వాలని న్యాయాధికారి ఆదేశించారు. రిమాండ్‌కు తరలించేటప్పుడు ప్రభుత్వాసు పత్రిలో వైద్యపరీక్షలు చేయించి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల మేరకు భాస్కర్‌రెడ్డిని నెల్లూరు జైలుకు, అతని అన్న ఓబుల్‌రెడ్డిని అవనిగడ్డ జైలుకు తరలించారు.

## పరిశ్రమలు, మౌలిక వనరుల సంస్థకు కొత్తగా 15 మంది డైరెక్టర్లుగా నియామకం

**విజయవాడ,నవంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వనరుల సంస్థకు కొత్తగా 15 మందిని డైరెక్టర్లుగా నియమిస్తూ పరిశ్రమలశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొరడా భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, చల్లా లక్ష్మీ ప్రసాద్, చెన్నమళ్ల చంద్రశేఖర్, దోమా జగదీష్‌గుప్తా, గొల్లపూడి పెద్దిరాజు, కద్లి గోపాలరావు, జి ప్రేమ్‌కుమార్, కంచర్ల మాధవి, కనికళ్ల చిరంజీవి, మండలి రాజేష్, పాతూరి నారా యణస్వామి మహేష్, ప్రసాద్‌రెడ్డి, వంగూరు సంతోష్‌కుమార్, మార్గాని సత్యనారాయణ్‌ను నియమించారు.

## రాష్ట్రం మీదుగా ఒడిశా కర్ణాటక మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 08, ప్రభాత వార్త:** ప్రయాణీకుల డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ ఆంధ్రప్రదేశ్ మీదుగా ఒడిస్సా కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసుల ను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సాంభల్పూర్‌బెంగళూరు ప్రత్యేక రైళ్ళు: సాంభల్పూర్ నుంచి బెంగళూరు కంటోన్మెంట్ వెళ్ళే నంబర్ 08335 ప్రత్యేక రైలు ఈనెల 20న గురువారం సాంభల్పూర్ నుంచి బయలు దేరుతుంది. తిరుగు ప్రయాణం లో బెంగళూర్ కంటోన్మెంట్ నుండి సాంభల్పూర్ వెళ్ళే నెంబర్ 08336 రైలు ఈనెల24న సోమవారం బెంగళూరు కంటోన్మెంట్ నుంచి బయలు దేరుతుంది. మార్గమధ్యంలో ఈరైళ్ళురాష్ట్రం లోని బొబ్బిలి, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, రాజమండ్రి,

విజయవాడ, నంద్యాల, గుత్తి, ధర్మవరం, సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) స్టేషన్ లతోపాటు ఒడిస్సాలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి. కటక్‌బెంగళూరు ప్రత్యేక రైళ్ళు.

# పట్టణాభివృద్ధి స్మార్ట్‌సిటీలు పురపాలనలో నూతన సంస్కరణలు



న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్-2025లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, నవంబర్ 8, ప్రభాతవార్త :** భారత ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణ ప్రణాళిక వ్యవహారాల మంత్రిత్వశాఖ గ్రాంట్ల వినియోగంపై నేషనల్ అర్బన్ కాన్‌క్లేవ్-2025 శనివారం నిర్వహించిన తొలిరోజు కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమెరికాలో ఐదేండ్లపాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంచేసి సొంత ఊరైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి తిరిగివచ్చి రాజకీయ రంగ ప్రవేశం చేసిన రాఘవేంద్ర మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి చైర్మన్‌గా గత మూడున్నరేండ్లుగా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అయితే అనర్గళంగా ఆంగ్ల సంభాషణ, పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్స్‌తో పలు సదస్సులో తన ప్రతిభను ప్రదర్శించారు. పట్టణాభివృద్ధి స్మార్ట్‌సిటీలు పురపాలనలో నూతన సంస్కరణలపై ఆయన ఇచ్చిన సూచనలు సభికులను ఆకట్టుకున్నాయి. న్యూఢిల్లీలోని యశ్భూమి, ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ద్వారకాలో సూటబుల్ అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ గవర్నెన్స్ అనే ప్రధాన అంశంపై రెండు రోజుల సదస్సులు ప్రారంభమయ్యాయి. కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించారు. దేశ వ్యాప్తంగాగల మేయర్లు, చైర్మన్లు, ఉన్నతాధికారుల మధ్య చర్చలు, సమీక్షలు నిర్వహించనున్న ఈ కాన్‌క్లేవ్‌లో విశాఖపట్నం, గుంటూరు మేయర్లతోపాటు ఆంధ్ర రాష్ట్రం నుండి ఏకైక మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఒక స్పీకర్‌గా ప్రత్యేక ఆహ్వానం అందుకుని పాల్గొన్నారు. ఏపి సిడిఎంఏ సంపత్‌కుమార్ కూడా పాల్గొన్నారు. భారతదేశ అభివృద్ధిలో కీలకపాత్రను పట్టణాలు పోషిస్తున్నాయని, ప్రతి నగరంలో పరిపాలన పారదర్శకత, సాంకేతికత, ప్రజాభాగస్వామ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సభలో సూచించినట్లు చైర్మన్ రాఘవేంద్ర మీడియాకు తెలియపర్చారు. నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవటం, సౌరశక్తి వినియోగం, వ్యర్ధాల నిర్వహణ, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పట్టణాభివృద్ధి వంటి పలు అంశాలపై చర్చ జరిపినట్లు ఆయన తెలిపారు. పురపాలనలో సరికొత్త ఆలోచనలు ఆవిష్కృతం అయ్యాయని సంతోషం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, పట్టణ ప్రజల సహకారం, విశ్వాసాలపట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఇద్దరు పిల్లలు సహా బావిలో దూకి తల్లిఆత్మహత్య

### ఉగ్గుముడిలో విషాదం

**సూళ్లూరుపేట, నవంబర్ 8 ప్రభాతవార్త** ఆ తల్లికి ఏం కష్టం వచ్చిందో ఏమో తెలియదు గాని కన్న బిడ్డలతో సహా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఉగ్గుమడి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఉగ్గుముడి వరలక్ష్మి (24) ఆమె కుమారులు వర్షిత్ (4), ప్రశాంత్ (2)లను తీసుకొని గ్రామ సమీపంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఉగ్గుముడి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉగ్గుముడి గ్రామానికి చెందిన మాధవయ్యతో వరలక్ష్మి ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఇద్దరు మగ బిడ్డలకు జన్మనిచ్చారు. గత కొద్దిరోజులుగా కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఇంట్లో అందరూ పనులకు వెళ్లిన సమయంలో వరలక్ష్మి తన ఇద్దరు పిల్లలను తీసుకుని బావిలో దూకి బలవన్మరణానికి పాల్పడింది. విగతజీవులైన తల్లి బిడ్డలను చూసి ఉగ్గుముడి గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఎస్సై బ్రహ్మనాయుడు సంఘటన ప్రదేశానికి వెళ్లి బావి నుండి మృతదేహాలను వెలికితీసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కే శాట్ శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించిన ఎంపి పుట్టా మహేష్ కుమార్ బృందం

**ఏలూరుట్రోంసోనార్వే, నవంబర్ 08:** ప్రభాతవార్త నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర ఎంపీల బృందం పలు సమావేశాలు, పలు సంస్థల సందర్శనలో బిజీగా గడిపింది. ఉదయం ట్రోంసో నగరంలో స్థానిక వ్యాపారవేత్తలు, పలు పరిశ్రమల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో భారత ఎంపీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భారత్ నార్వే దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి చర్చల్లో పాల్గొన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. భారత్ సందర్శించవలసిందిగా నార్వే పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రెస్ట్‌వానెట్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇక్కడ అమలు చేస్తున్న విద్యా విధానం గురించి అకాడమీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ భారత ఎంపీలకు వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ఎంపీల బృందం వాతావరణ, నిఘా సమాచారాన్ని అందించే ప్రఖ్యాత "కే శాట్" శాటిలైట్ సర్వీస్ స్టేషన్ ను సందర్శించారు.

రాడార్ మరియు ఆప్టికల్ వనరుల నుండి డేటాను ఉపయోగించి సముద్ర పర్యవేక్షణ మరియు నిఘా సేవలందించడంలో ప్రపంచంలోనే అగ్రగామి సంస్థ అయిన కే సాట్ సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఈ సందర్భంగా చెప్పారు. "నాలెడ్జ్ ఎక్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా నార్వేలో గత ఆరు రోజులుగా కొనసాగుతున్న భారత ఎంపీల పర్యటన శనివారంతో ముగుస్తుంది.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), నవంబర్ 8, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య



అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయిస్వామి తదితరులు నిర్వహించారు.



కుప్పంలో పలు ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

# సంజీవిని పథకం కుప్పంలో పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు

-కుప్పం నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా తీర్చిదిద్దుతాం

- కుప్పాన్ని విద్యా కేంద్రంగా రూపొందించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

- ఈ ఏడాది చివరికల్లా ఎల్పీజీ క్రెమెటోరియం, కుప్పం సెంట్రల్ పార్క్...

- మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం

- కుప్పంలో ఏడు ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:**కుప్పంలో ఏడు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. శనివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో ఏడు ప్రాజెక్టులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పంలో పరిశ్రమలు స్థాపించనున్న ప్రతినిధులతో మాట్లాడారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ప్రారంభించాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. తాము పరిశ్రమలను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన అనుమతులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయా సంస్థల ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు. కుప్పంలో ఏర్పాటు చేయనున్న తమ పరిశ్రమలకు సంబంధించిన నిర్మాణ ప్రణాళికలను సీఎంకు పారిశ్రామికవేత్తలు వివరించారు. మొత్తం రూ.2,203 కోట్లతో కుప్పంలో ఏడు సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఏడు సంస్థలకు కుప్పంలో 241 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. డెయిరీ, ల్యాప్ టాప్, మొబైల్ ఎక్సెసరీస్, వంట నూనెల తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి వంటి పరిశ్రమలు కుప్పంలో ఏర్పాటు కానున్నాయి. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్వీఎఫ్ సోయా, మదర్ డైరీ, ఈ రోజీ ఇవి, ఎఎల్ఇఎపి మహిళా పార్కులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ఏర్పాటుతో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ 23 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది. కుప్పంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ. సంజీవని పైలెట్ ప్రాజెక్టును కుప్పంలోనే అమలు చేస్తున్నామన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని ఓ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. కుప్పాన్ని విద్యా కేంద్రంగా రూపొందించాలే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కడా ద్వారా 400 ఇసైకిళ్లు స్వయం సహాయక సంఘ సభ్యులకు అందించాం. స్వచ్ఛస్వర్ణ కుప్పం సాధనలో భాగంగా చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్‌దివిబి ఆటోలు వినియోగంలోకి తెచ్చామన్నారు. వచ్చే ఏడాది మార్చి కల్లా రాష్ట్రంలోనే తొలి జీరో ల్యాండ్‌ఫిల్ నియోజకవర్గంగా కుప్పం నిలుస్తుందన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధించాం. ఈ ఏడాది చివరికల్లా ఎల్పీజీ క్రిమటోరియం, కుప్పం సెంట్రల్ పార్క్... వచ్చే ఏడాదిలో డీకే పల్లి పార్క్, మోడల్ బస్ స్టేషన్, ఎన్టీఆర్ స్పోర్ట్ కాంప్లెక్స్ సిద్ధం అవుతున్నాయన్నారు. కుప్పానికి ఇన్ని పరిశ్రమలు వచ్చాయంటే లిటిగేషన్లు లేకుండా భూములిచ్చి సహకరించారు. అమరావతి రైతులు రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకున్నామన్నారు. కుప్పంలో జరుగుతున్న అభివృద్ధిపై ఇంటింట చర్చ జరగాలి అన్నారు. పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది... సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలది అన్నారు. ప్రజలు సహకరిస్తే... ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేసుకోవచ్చు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లు స్థాపించాలి... దీని వల్ల రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పారిశ్రామిక వేత్తలు కూడా లక్ష్యానికి అనుగుణంగా నిర్మాణాలను పూర్తి చేయాలి... ఉత్పత్తులు ప్రారంభించాలన్నారు. లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను అన్నారు. కుప్పం అభివృద్ధి అధికారులూ చక్కగా పని చేస్తున్నారు. 8 సార్లు ఓట్లేసిన గెలిపించిన ప్రజలకు మేలు జరిగేలా పరిశ్రమలు తీసుకురావడం నాకు చాలా సంతోషాన్నిస్తోందన్నారు. నా జీవితంలో ఇది మరిచిపోలేని రోజు అన్నారు. పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నాం అన్నారు. ఎస్ఐబీపీల ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన ఆమోదం తెలుపుతున్నాం అన్నారు. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నాంఅన్నారు. డ్వాక్రా వ్యవస్థను ప్రారంభించాం.

# పెరిగిన అమరావతి బ్రాండ్ ఇమేజ్

## రాజధానికి మరో రూ.9వేల కోట్ల రుణం మంజూరు - మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 22ఏ నిషేధిక జాబితా భూములపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు. శనివారం మీడియాతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో సీఎం మాట్లాడుతూ అమరావతి ఇప్పుడు అత్యంత గుర్తింపు హైదరాబాద్ స్థాయిలో ఇక్కడా భారీ ఈవెంట్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో భారీ ఈవెంట్లను ప్రోత్సహిస్తోందన్నారు. థమన్ మ్యూజికల్ నైట్, విజయవాడ ఉత్సవ్, ప్రస్తుతం జరుగుతున్న ఇళయరాజా మ్యూజికల్ నైట్ వంటివి అమరావతికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్నాయని పేర్కొన్నారు. ఓ వైపు భారీ ఈవెంట్లు, మరోవైపు భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తోందన్నారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్.. నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దాదాపు 6 వేల కోట్ల పెట్టుబడి పెడుతుండటం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కమిటీలను వీలైనంత వరకు నెలాఖరులోగా పూర్తి చేస్తామని... పార్లమెంట్ కమిటీల మీద కసరత్తు ముమ్మరంగా సాగుతోందని తెలిపారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తా మని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు విధిగా ప్రజాదర్బార్‌లు నిర్వహించాల్సిందే అని... ప్రజా సమస్యలు పట్టించుకోమంటే కుదరదని స్పష్టం చేశారు. లోకేష్ ఆదేశాల తర్వాత ఎమ్మెల్యేల్లో కదలిక వచ్చి అన్ని నియోజకవర్గాల్లో ప్రజా దర్బార్‌లు నిన్న జరిగాయన్నారు. సమస్య తన వద్దకు వస్తేనే పరిష్కారమవుతుందనే భావన ఉండకూడదని అన్నారు. ప్రతీ సమస్య ఎక్కడికక్కడ పరిష్కారమయ్యే వ్యవస్థను ఏర్పాటు చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. భారీ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ దూసుకెళ్తోందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు చెందిన ప్రీమియర్ ఎనర్జీస్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దాదాపు 6,000 కోట్ల పెట్టుబడిపెడుతుండటం శుభపరిణామ మన్నారు. పార్టీ కమిటీలు వీలైనన్ని నెలాఖరులోగా పూర్తి చేస్తామని, పార్లమెంట్ కమిటీల మీద కసరత్తు ముమ్మరంగా సాగుతోందని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి అన్ని కమిటీలు పూర్తి చేసి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామన్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగే పెట్టుబడుల సదస్సు ఈసారి నిర్మాణాత్మకంగా జరగనుందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రెజెంటేషన్, ఎగ్జిక్యూషన్, ఎగ్జిబిషన్, ఒప్పందాలు ఇలా వివిధ రూపాల్లో రెండు రోజుల పాటు సదస్సు సాగనుందన్నారు. ప్రజలకు అధునాతన అవసరాలు, అత్యాధునిక సాంకేతిక అంశాలపై అధ్యయనం కూడా ఉంటుందని తెలిపారు. ఇప్పుడు జరుగుతున్న ఒప్పందాలు, పెట్టుబడుల సదస్సుకు సంబంధం లేకుండా దేనికదే విడివిడిగా నడుస్తాయని తెలిపారు. పెట్టుబడుల సాధనలో లోకేశ్ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చే ప్రముఖులు, పెట్టుబడిదారులకు విశాఖ సదస్సు కొత్త అనుభూతినిస్తుందని అన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు స్పందిస్తున్నాం. తర్వాత వదిలేస్తున్నాం అని చంద్రబాబు అసంతృప్తి వెలిబుచ్చారు. "ఒక ఘటన జరిగాక దానిపై మేధోమథనం చేయాలి. సమగ్ర నిర్వహణ విధానాలు రూపొందించి అమలుచేయాలి. ఎవరు చనిపోయినా పర్వాలేదని వదిలిపెడితే అదే పెద్ద నేరం. మరో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసిన బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. కర్నూలులో దగ్ధమైంది. కొన్ని రాష్ట్రాల్లో తక్కువ రుసుముకే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. వాటిపై ఆయా రాష్ట్రాల పర్యవేక్షణ లేదు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.



పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్‌ను కలసి వినతి పత్రం సమర్పిస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు

# బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా చొరవ చూపండి

## - మంత్రి నారాలోకేష్‌కు వాల్మీకి ప్రజాప్రతినిధుల విన్నపం

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** వెనకబడ్డ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని మంత్రి నారా లోకేష్ బాబుకు వాల్మీకి ప్రజాప్రతినిధులు విన్నవించారు. ఈ మేరకు పుట్టపర్తిలో శనివారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన ఈ సమయంలో రాష్ట్రంలోని వాల్మీకి, బోయ సమాజం తమ న్యాయమైన హక్కులు పొందుతామని ఎంతో ఆశ, ఆత్రుతతో ఎదురు చూస్తోందని విజ్ఞప్తి చేశారు. 2016లో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ సత్యపాల్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించి ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయమని ఆదేశించారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి వాల్మీకి, బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేసిందని తెలిపారు. 2017లో చంద్రబాబు నాయకత్వం లో అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం భారత జనగణన కమిషన్ ఉప డైరెక్టర్ జనరల్ ఆరు ప్రశ్నలతో రాష్ట్రాన్ని వివరణ కోరారని వెల్లడించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ ప్రభుత్వం తగిన సమాధానం ఇవ్వకపోగా మరో కమిషన్‌ను నియమించి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయం తీసుకుందని తెలిపారు. దాంతో రాజకీయ పరంగా సమాజంలో విభేదాలు సృష్టించే చర్యగా మారిందని వివరించారు. దశాబ్దాల కాలంగా వాల్మీకి, బోయ సమాజం వేట, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి అత్యంత దారిద్ర్యంలో జీవిస్తోందని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఒకే విధంగా ఉన్నందున పొరుగున్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తున్నారని వివరించారు. వాల్మీకి బోయ సమాజ పరిస్థితి పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించి కేంద్రం వ్యక్తపరిచిన ఆరు అంశాలపై త్వరితగతిన అధికారుల ద్వారా కేంద్రానికి నివేదిక అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సహృదయ చర్యకు తామే కాకుండా వాల్మీకి, బోయ కృతజ్ఞతతో ఉంటుందన్నారు.

# ఆసియా కప్ అర్చరీ పోటీలకు అర్హత సాధించిన యుక్తశ్రీ

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విలుక్రీడ(అర్చరీ)లో రాష్ట్రీయం గాను. జాతీయం గాను, అంతర్జాతీయంగా పతకాల పంటను పండిస్తుంది కృష్ణాజిల్లాకు చెందిన యువతి. విలు క్రీడల్లో రాణించడమంటే అంత సాదాసీదా విషయం కాదు. గురిపై లక్ష్యంతో కూడిన సాధన ఈ విద్యను అవసరం. అటువంటిది ఏకంగా పతకాలకు గురిపెట్టి విజయాల పరపరం కొనసాగిస్తుంది కృష్ణా జిల్లా కొండపావులూరి యుక్తశ్రీ ,ఆమె ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఇక్కడితో ఆగకుండా ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుని తాను అనుకున్న లక్ష్యాన్ని కచ్చితంగా సాధిస్తా అంటుంది. యుక్తశ్రీది కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మడిచర్ల అనే గ్రామం. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనని నిర్ణయించుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేర్చారు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై తను ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీలక్ష్మి, సాయి వెంకటగిరి తనను ప్రోత్సహిస్తూ అందుకు కావలసిన అవసరాలను చేకూరుస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించు కోవడం ఆరంభించింది. 14 ఏళ్ల వయసులోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది యుక్తశ్రీ. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగు అమ్మాయి యుక్తనే కావడం విశేషం. దీంతో



ఈమెలోని ప్రతిభను గుర్తించిన జంషెడ్‌పూర్‌లోని ఖిటాటాఖి ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్ (స్టేజ్3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది.

హరియాణాలోని సోనిపట్‌లో ఈ నెల 3 నుంచి 6 వరకు నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై బరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది.

9-11P g7exHMNWJQE 11_9-11P g7exHMNWJQE.qxd 08/Nov/25 11:46 PM Page 1



# డ్వాక్రా మహిళల ఉపాధికి పెద్దపీట

## - మూడు క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం
## - మరో ఆరింటికి సూత్రప్రాయ అంగీకారం

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** డ్వాక్రా మహిళల ఉపాధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కల్పనకు అవకాశమున్న కీలక రంగాలను గుర్తించి వారికి చేయూత అందిస్తోంది. ఇప్పటికే 9 ప్రాంతాలను ఎంపిక చేసి కేంద్రానికి నివేదించింది. గుంటూరు జిల్లాలో పచ్చళ్ళ తయారీ,బాప్ట,కర్నూలు జిల్లాల్లో చేనేత క్లస్టర్లను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసింది. మరో ఆరు క్లస్టర్ల ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. వారం,పది రోజుల్లో వీటిని గ్రీన్ సిగ్నల్ లభించనుంది. తమ ఆమోదంతో సంబంధం లేకుండా పనులు ప్రారంభించాలని ఇప్పటికే కేంద్ర అధికారులు రాష్ట్రానికి సమాచారమిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 11,475 మందికి లబ్ధి చేకూరనుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనున్నాయి. 9 క్లస్టర్ల ఏర్పాటుకు గాను రూ.100 కోట్ల వ్యయం కానుంది. ఈ మేరకు ఇప్పటికే నివేదికలను సిద్ధం చేసి సెర్ప్ అధికారులు కేంద్రానికి నివేదించారు. పచ్చళ్ళ తయారీ క్లస్టర్‌కు రూ.22 కోట్లు,చేనేత క్లస్టర్లకు రూ.5 కోట్ల చొప్పున ఇప్పటికే కేటాయించింది. పచ్చళ్ళ తయారీ క్లస్టర్‌తో గుంటూరు జిల్లాలో 2,500 మంది డ్వాక్రా మహిళలకు లబ్ధి చేకూరనుంది. అంపశయ్యపై ఉన్న చేనేతకు ఆధునికత జోడించేందుకు క్లస్టర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరు,బాపట్ల జిల్లాలో చీరాల నేత చీరెల తయారీకి ప్రసిద్ధి. వీటితో పాటు తిరుపతి,విజయనగరం లోనూ మరో రెండు చేనేత క్లస్టర్లు రానున్నాయి. ఒక్కో చోట 200 మంది చేనేతలను ఒక సమూహంగా చేసి క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారు. విజయనగరం జిల్లాలో ప్రత్యేకంగా మిల్లెట్ క్లస్టర్ ఏర్పాటు కానుంది. దీంతో 1000 మందికి లబ్ధి చేకూరుతుంది.

ప్రకాశం జిల్లా,కొత్తపట్నం కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఇక్కడ 1500 మందికి ఉపాధి లభించనుంది. ఎన్టీఆర్ జిల్లా జక్కంపూడి పరిధిలో సాంకేతిక క్లస్టర్‌ను ఏర్పాటు చేయనుంది.

దీనికి రూ.41 కోట్ల వ్యయం కానుంది. 5025 మందికి లబ్ధి చేకూరుతుంది. ప్రకాశం జిల్లా సింగరాయకొండ కేంద్రంగా ఆహార ఉత్పత్తుల క్లస్టర్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ 700 మందికి ఉపాధి లభిస్తుంది.

# దుర్గమ్మ ఆలయంలో సంకటహర చతుర్థి పూజలు



విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 8, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం సంకటహరచతుర్థి పూజాదికాలు వేదమంత్ర పఠనాలతో నిర్వహించారు. శ్రీ స్వామివారికి అభిషేకం నిర్వహించి హోమాది క్రతువులు పూర్తి చేశారు. కార్యక్రమంలో ఇఓ వికె శీనా నాయక్ పాల్గొన్నారు.

**- దుర్గమ్మవారి ఆలయాభివృద్ధి పనులకు రు.10లక్షల విరాళం:**
దుర్గమ్మవారి ఆలయంలో జరిగే పలు అభివృద్ధి పనులకు విజయవాడకు చెందిన ప్రకాష్ ఆర్ట్స్ అధినేత సిడివి సుబ్బారావు, పుష్పలత దంపతులు, వారి కుమార్తె మణి లక్ష్మి రషిత, తల్లి రామమణి, లతె కలిసి శనివారం రు.10 లక్షల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటో లను ఇఓ చైర్మన్లు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

**- సౌకర్యాలకల్పనలో రాజీ లేదు :**
దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందించే సౌకర్యాల కల్పనలో రాజీ లేదని ఇఓ వికె శీనా నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్నదాన భవనం, లడ్డూపోటు, లను పరిశీలించి ఇంజనీర్లనడిగి వివరాలు తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ త్వరితంగా నిర్మాణాలు భక్తులకు అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు**
దుర్గమ్మవారి ఆలయంలో శనివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

**- దాతల విరాళాలు:**
దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాద వితరణ పథకానికి మంగళగిరికి చెందిన పోలవరపు వెంకట సాయి, మనోజ్ చౌదరి, నీరజ వారి కుటుంబీకులు రు.1,00,501ల విరాళాన్ని శనివారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన కొడాలి సుబ్బారావు, వారి కుటుంబసభ్యులు రు.1,01,116ల విరాళం ను వారి కుమార్డు కొడాలి నగేష్‌బాబు పేరిట అందించారు.

దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# ఎపిఎస్ ఆర్టీసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడుగా గుడిసె దేవానంద్

## ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎవి రాజు



నూతనంగా ఎన్నికయిన పీఎస్‌ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం,సభ్యులు

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ను ఎన్ను కున్నట్లు ఆ సంస్థ జనరల్ సెక్రటరీ ఏవీ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్థానిక రైల్వే ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ హాలులో జనరల్ సెక్రటరీ ఏవీ రాజు అధ్యక్షన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ ఏవీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా గౌరవ అధ్యక్షులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. 09 జనవరి 2026 న ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 36 వ వార్షిక సమావేశాన్ని విజయవాడలో నిర్వహిస్తున్నట్లు సమావేశం తీర్మానించిందన్నారు. అంతేకాకుండా జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా ను ఆ సమావేశానికి అతిధిగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 36 వ వార్షికోత్స వానికి రాష్ట్రంలోని ఎస్సీ,

ఎస్టీ ఉద్యోగులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఆహ్వాని స్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్‌ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. రాజ్యలక్ష్మి , వర్కింగ్ ప్రెసిడెంట్ జేవీ రావు మరియు పీపీ రావు, విజయలక్ష్మి , టీకే రాజా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం - బనకచర్ల నిర్మాణంపై వెనక్కి తగ్గిన ప్రభుత్వం!

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కారణమైన పోలవరం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపకల్పన కోసం పిలిచిన టెండర్లను రద్దు చేసింది. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై స్పష్టత రానప్పటికీ, ఒకవైపు రాష్ట్రంలో ఈ ప్రాజెక్టును సీపీఐ, సీపీఎం, ఇతర వామపక్షాలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు వ్యతిరేకిస్తుండటం, మరోవైపు తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వివరాల్లోకి వెళితే.. బనకచర్ల ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని భావించిన ఏపీ ప్రభుత్వం, డీపీఆర్ తయారీ కోసం అక్టోబర్ 11వ తేదీన టెండర్లను ఆహ్వానించింది. టెండర్లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 31వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించింది. అయితే, తాజాగా ఆ టెండర్లను పూర్తిగా రద్దు చేసింది. ఈ విషయం ఏపీ ప్రభుత్వ ఈప్రొక్యూర్మెంట్ పోర్టల్ టెండర్ స్థితిలో ఖ్యాన్సిల్ఖ్ అని పేర్కొంది. అయితే, ప్రభుత్వం ఇంత వరకు దీనిపై అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. తమకు నష్టం వాటిల్లుతుందని వాదిస్తూ కేంద్రం దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లింది. మరోవైపు రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం వామపక్షాలు, ప్రజా సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకించాయి. అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం ముందుకే వెళ్లి టెండర్లను పిలిచింది. ఇప్పుడు అకస్మాత్తుగా టెండర్లను రద్దు చేయడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ టెండర్ల రద్దుకు అసలు కారణం ఏమిటనే దానిపై సందిగ్ధత నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? లేక డీపీఆర్ తయారీకి ఏ సంస్థ కూడా ఆసక్తి చూపలేదా అనే విషయం తెలియాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇక పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు స్థానంలో పోలవరం -నల్లమలసాగర్ అనుసంధానం చేపట్టేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం .ఇందులో భాగంగా తొలుత బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనేది తాజా ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం.

# డివైడర్‌ను ఢీకొట్టి పల్టీకొట్టిన ఇన్నోవా.. హైవేపై దగ్ధం

**చిట్యాల రూరల్, నవంబరు 8, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామశివారులో జాతీయ రహదారిపై శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాదుకు చెందిన ప్రకాష్ పటేల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇన్నోవా కారులో హైదరాబాదు నుంచి చైన్నై కు బయలుదేరారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి శివారుకు రాగానే యూటర్న్ వద్ద తెల్లవారుజామున డివైడర్ ను ఢీ కొట్టి పల్టీ కొట్టి అవతలి వైపు రోడ్డుపై అడ్డుగా పడింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కారులో ఉన్నవారు గమనించి వెంటనే బయటకి వచ్చారు. ప్రమాదం చోటు చేసుకున్న కారులో 8 మంది ఉండగా ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికంగా ఉన్నటువంటి వాహనదారులు కారు పల్టీ పడిన వెంటనే కారులో ఉన్నవారికి సహాయం అందించడంతో పెను ప్రమాదం తప్పింది. అప్పటికే కారులో మంటలు చెలరేగుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శకటం వచ్చేలోగా కారు పూర్తిగా దగ్ధమైంది. ఈప్రమాదంతో విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై అడ్డంగా పడడంతో అక్కడ కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్ హెచ్‌ఏఐ, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వాహనాన్ని పక్కకు తరలించి, ట్రాఫిక్ ను నియంత్రించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక వాహనదారులు వారికి సహాయం అందించడంతో స్థానిక ఎస్సై మామిడి రవికుమార్ వారిని అభినందించారు.

# రాత్రికిరాత్రి రూ 240 కోట్లకు అధిపతి అయిన భీమవరం వాసి!



**సత్తుపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త:** సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువకుడు లాటరీ టికెట్ ద్వారా రాత్రికి రాత్రి కోట్లకు అధిపతి అయిన బృహత్తర సంఘ టన వెలుగు చూ సింది. వివరాల్లో కెళితే.. సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూర్ మండలం భీమవరంలో గొల్ల మాధవరావు, తల్లి గొల్ల భూలక్ష్మి దంపతుల కుటుంబంలో జన్మించిన గొల్ల అనిల్ కుమార్ యేడాదిన్నరగా యూఏఈలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల తన తల్లి పుట్టినరోజు 11 అనే సంఖ్యతో టిక్కెట్టు కొనుగోలు చేసి దుబాయిలో నిర్వహించే లాటరీ దక్కించుకున్నాడు. ఆ దుబాయ్ లాటరీ టికెట్ పేరుతో రాత్రికిరాత్రే 240 కోట్ల రూపాయలు విలువగల లాటరీ టికెట్ తగల డంతో అనిల్‌కుమార్ రాత్రికి రాత్రి జీవితం మారి కోట్లకు అధిపతి అయ్యాడు. యువకుడు ఉద్యోగరీత్యా కొంతకాలంగా యూఏఈ లో జీవిస్తున్నట్లు గ్రామ వాసులు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడికి అన్ని కోట్ల రూపాయల విలువైన లాటరీ తగలటంతో గ్రామంలో పలువురు ఆ కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లో జియోకు 2 ఎకరాలు కేటాయింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 8:** కవ్వాల్ రిజర్వు ఫారెస్ట్‌లో రిలయన్స్ కంపెనీ జియో డిజిటల్ ఫైబర్ ప్రైవేట్ లిమిటెడ్ దాదాపు 2 ఎకరాల అటవీ భూమిని ప్రభుత్వం కేటాయించింది. మంచిర్యాల జిల్లా జిన్నారం అటవీ డివిజన్‌లో ఈ భూమిని ఇచ్చారు. ఆ సంస్థ ఆ భూమిలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్ చేయనుంది. ప్రభుత్వం కొన్ని షరతులతో జీఓ విడుదల చేసింది. కేంద్ర అటవీ నిబంధనలకు లోబడి ఈ భూమిని కేటాయిస్తున్నట్లు వెల్లడించింది.

## చేవెళ్ల రోడ్డుప్రమాద కారకుడు టిప్పర్ డ్రైవర్ ఆకాష్‌కామ్లే
# మద్యం తాగలేదని ఎఫ్‌ఎస్‌ఎల్ నివేదిక

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మిర్జాగూడలో ఈ నెల మూడవ తేదీ ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం అనే క కుటుంబాలను ఛిద్రం చేయడం తెలిసిందే. తాండూరు నుంచి హైదరాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సును చేవెళ్ల నుంచి వికారాబాద్ వైపు ఓవర్ లోడ్ కంకరతో ఓవర్ స్పీడ్‌లో వెళుతున్న టిప్పర్ ఢీకొనడం వల్ల జరిగిన ఈ ఘటనలో మొత్తం 19 మంది మరణించడం విదితమే. మృతుల్లో టిప్పర్ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిర ఆకాష్ కామ్లే కూడా వున్నాడు. వాహనం నడిపే సమయంలో అతను మద్యం తాగివున్నట్లు అనుమానాలు రావడంతో అతని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన సమయంలో అతని శరీరంలో ఏమైనా మద్యం ఆనవాళ్లు వున్నాయేమోనని పరీక్షించారు. అనంతరం ఎఫ్‌ఎస్‌ఎల్ నిపుణులను కూడా సంప్రదించారు. నిపుణుల పరీక్షలో కామ్లే మద్యం తాగినట్లు నిర్ధారణ కాలేదు. ఇదే విషయాన్ని సైబరాబాద్ ఉన్నతాధికారులు శనివారం మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. అయినప్పటికీ దీనిపై తుది నివేదిక వచ్చాకే అధికారికంగా ప్రకటిస్తామని వారు వెల్లడించారు.

# సైబర్ నేరగాళ్లు కొట్టేసిన డబ్బులో రూ.5 లక్షలు జప్తు

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** ఎపికె ఫైల్ ద్వారా ఓ విశ్రాంత ఉద్యోగిని బురిడి కొట్టించి అతని ఖాతా నుంచి పది లక్షల రూపాయలను కొట్టేసిన సైబర్ నేరగాళ్లకు సైబర్ క్రైం పోలీసులు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. విశ్రాంత ఉద్యోగి నుంచి కొట్టేసిన డబ్బులో ఐదు లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలలో వుండగా జప్తు చేశారు. వివరాలు ఇలావున్నాయి. ఈ నెల నాలుగవ తేదీన నగరానికి చెందిన ఓ విశ్రాంత ఉద్యో గి పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆన్‌లైన్ సేవ విభాగంలో తన ఫించన్ కోసం వాకబు చేస్తుండగా కొట్టేసారు.

# దూకుడు పెంచిన హైడ్రా.. 954 కబ్జాల తొలగింపు

## 1,045.12 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ
## వాటి విలువ రూ. 50వేల కోట్ల పైనే..
## ప్రజల మద్దతు మాకు స్ఫూర్తి : హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** సామాజిక మాద్యమాలు వేదికగా.. వేల ఇళ్లను హైడ్రా కూల్చిందంటూ కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా తిప్పి కొట్టిన వారికి హైడ్రా ధన్యవాదాలు తెలిపింది. ప్రజల నుంచి వచ్చిన మద్దతు హైడ్రాకు మరింత స్ఫూర్తినిచ్చింది అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని.. పర్యావరణ హితమైన నగరంలో ప్రజలు మెరుగైన జీవనాన్ని కొనసాగించాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు హైడ్రా పని చేస్తోందని స్పష్టం చేశారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ.. పెద్దలు, పిల్లలు, మహిళలు, యువకులు ర్యాలీలు నిర్వహించి హైడ్రాకు మద్ధతు తెలపడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా వల్ల లక్షల మందికి లాభం చేకూరిందంటూ.. నగరవ్యాప్తంగా జరిగిన మేలును వివరిస్తూ ప్లకారు లు ప్రదర్శించి తీరు మాలో స్ఫూర్తిని నింపిందన్నారు. మీడియా సంస్థలతో పాటు.. చాలా వరకు సామాజిక మాధ్యమాలు కూడా హైడ్రా కార్యక్రమా లను ప్రజలవద్దకు చేరవేసిన తీరును అభినందిస్తు న్నామన్నారు.

**చట్టాలను గౌరవిస్తూనే..**
చట్టంలో ఉన్న అక్షరాల వెనుక ఉన్న అసలు ఉద్దేశ్యం, ఆంతర్యం, లక్ష్యం తెలుసుకుని హైడ్రా పని చేస్తోందని రంగనాథ్ తెలిపారు. రాజ్యాంగం, న్యాయస్థానాలు, చట్టాలపైన హైడ్రాకు ఎనలేని గౌరవం ఉందని.. వాటి స్ఫూర్తితోనే ప్రకృతి పరిరక్షణకు పాటుపడుతున్నా మన్నారు. పేదవారిని అడ్డం పెట్టుకొని బడాబాబులు సాగిస్తున్న కబ్జాలను వెలికి తీస్తుందన్నారు. ధనదాహంతో ఇష్టానుసారం కబ్జాలు చేసి ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్నవారు హైడ్రాపై దాదాపు 700ల వరకూ కేసులు పెట్టారని.. వ్యక్తిగతంగా తనపై కూడా 31 వరకూ కంటెంప్ట్ కేసులు వేశారని గుర్తు చేశారు. చట్టాలను గౌరవిస్తూ.. ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో పర్యవరణాన్ని, ప్రజల ఆస్తులను పరిరక్షిస్తామన్నారు. ప్రభుత్వం దిశానిర్దేశం చేసిన విధంగా చెరువులు, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను కాపాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు పని చేస్తున్నామన్నారు. 2024 జూలైకి ముందు నుంచే నివాసం ఉన్నవారి ఇళ్ళ జోలికి హైడ్రా వెళ్ళదని స్పష్టం చేశారు. తప్పనిసరి అయి తొలగించాల్సి వస్తే వారికి ప్రత్యామ్నాయం, పరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. హైడ్రా ఏర్పాటయిన నాటి నుంచి నేటి వరకు మొత్తం 181 డ్రైవ్స్ నిర్వహించి 954 కబ్జాలను తొలగించామని మొత్తం 1,045.12 ఎకరాల భూమిని హైడ్రా కాపాడిందని.. వీటి విలువ సుమారు ..50,000 కోట్ల నుండి ..55,000 కోట్ల వరకు ఉంటుందన్నారు. ఇందులో ప్రభుత్వ భూములు 531.82 ఎకరాలు కాగా.. రహదారుల కబ్జాలు 222.30 ఎకరాల వరకూ ఉన్నాయి. చెరువుల కబ్జా 233.00 ఎకరాలు, పార్కుల కబ్జాలు 35 ఎకరాలు ఇలా.. మొత్తం 1045.12 ఎకరాలను హైడ్రా స్వాధీనం చేసుకుందన్నారు. వర్షాలు వచ్చినప్పుడు కాకుండా.. ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడంతో.. ఈ ఏడాది వరదలు చాలావరకు నియంత్రించామన్నారు. క్యాచ్‌పిట్స్ క్లీనింగ్ 56,330, నాళాల క్లీనింగ్ 6,721, నీటి నిల్వ పాయింట్లు క్లియర్ చేయడం 10,692, కల్వర్టు క్లియర్ చేయడ వల్ల 1,928, ఇతర పనులు 21,301 ఇలా మొత్తం 96,972 పనులు హైడ్రా ఈ వర్షాకాలంలో చేపట్టిందన్నారు.

అలాగే రూ. 58.40 కోట్లతో చెరువుల పునరుద్ధరణ చేపట్టామని మొదటి విడతగా చేపట్టిన 6 చెరువుల్లో ఇప్పటికే బతుకమ్మకుంట ప్రారంభమవ్వగా.. తమ్మిడి కుంట (మాధాపూర్),కూకట్‌పల్లి నల్ల చెరువు, పాతబస్తీ లోని బమ్‌రుక్ ఉద్‌దౌలా చెరువులు ఈ నెలాఖరుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. సున్నం చెరువు (మాదాపూర్), నల్లచెరువు (ఉప్పల్) చెరువుల పునరుద్ధరణతో వరద ముప్పును తగ్గించామని అంతే కాకుండా చెరువుల ఆక్రమణలను తొలగించి 105 ఎకరాల నుండి 180 ఎకరాలకు పెంచామన్నారు. 75 ఎకరాల భూమి తిరిగి ప్రజలసొంతమయింది. బతుకమ్మకుంట పునరుద్ధరణతో అక్కడ లోతట్టు ప్రాంతాలను, కూకట్‌పల్లి నల్లచెరువుతో చుట్టూ ఉన్న బస్తీలు, తమ్మిడికుంటతో శిల్పారామం ప్రధాన రహదారిపై వరద లేకుండా చేశామని కమిషనర్ తెలిపారు. ప్రాధాన్య క్రమంలో మరిన్నిచెరువులు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హైడ్రా పని చేస్తోందని చెప్పారు.

# జాతీయస్థాయి క్రీడలకు 59 మంది ఇఎంఆర్‌ఎస్ విద్యార్థులు

## రాష్ట్రస్థాయి క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్ ఇఎంఆర్‌ఎస్



రాష్ట్రస్థాయి ట్రోఫీతో విద్యార్థులు, ప్రిన్సిపాల్

**చింతూరు, నవంబరు 8, ప్రభాతవార్త:** చింతూరు మండలం లక్కవరం కేంద్రంగా నిర్వహించ బడుతున్న ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రస్థాయి క్రీడల్లో చరిత్ర సృష్టించింది. మొత్తం 28 ఇఎంఆర్‌ఎస్ పాఠశాలల రాష్ట్రస్థాయి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకోని చరిత్ర సృష్టించింది. అదే పాఠశాలకు చెందిన 59 మంది విద్యార్థినీవిద్యార్థులు ఒడిశాలోని సుందర్‌గఢ్ జిల్లాలోని రూర్‌కేలాలో ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి క్రిడలకు ఎంపిక అయ్యారు.

ఎపిలోని మొత్తం 28 ఎకలవ్య మోడల్ పాఠశాలల నుండి జాతీయ స్థాయి క్రిడలకు 428 మంది విద్యార్థినీ విద్యార్థులు ఎంపికయితే వారిలో చింతూరు ఇఎంఆర్‌ఎస్ నుంచి 59 మంది విద్యార్థినీవిద్యార్థులు ఎంపిక కావటం మరో విశేషం. అదే పాఠశాలకు చెందిన ప్రధానాచార్యులు డాక్టర్ ధలీప్‌సింగ్‌ను ఎపిలోని ఇయంఆర్‌యస్ పాఠశాలల నుండి ఒవరాల్ కంటిన్‌జెంట్ మేనేజర్‌గా సైతం భాధ్యతలు అప్పగించారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి కేంద్రంగా మొత్తం ఎపిలోని 28 ఇయంఆర్‌యస్ పాఠశాలలకు రాష్ట్రస్థాయి క్రిడా పోటిలను ఈనెల 3నుండి 5వరకు నిర్వ హించారు.

మొత్తం 980 మంది విద్యార్థిని,విద్యార్థులు ఈ క్రిడల్లో పాల్గొనగా చింతూరు ఇఎంఆర్‌ఎస్ సంగీతం, కళలు, సాహిత్య కార్యక్రమాల్లో 13 బహుమతులు గెలుపొంది రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ సాధిం చింది. దాంతో రాష్ట్రస్థాయి 2025 సాంస్కృతిక, సాహిత్య ఉత్సవం చాంపియన్‌గా ఇఎం ఆర్‌ఎస్ చింతూరు ఎంపిక అయినట్టు ప్రకటించారు. మన్యంలో మారుమూల ఉన్న పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్ కావటం, జాతీయ స్థాయి పోటీలకు అదే పాఠశాల నుండి 59 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఎంపిక కావటం మన్యం ప్రాంతానికే గర్వకారణంగా మారింది.

# రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో కలిసి ఆఫ్రికా వెళ్లిన ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి విదేశీ యాత్రలకు బిజెపి ఎంపి డికె అరుణ వెళ్లారు. భారత ప్రతినిధి బృందంలో సభ్యురాలిగా ఆమె ఈ పర్యటనకు ఎంపికయ్యారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించే ఈ కీలక పర్యటన ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, వ్యవసాయం,




సాంకేతికత, సాంస్కృతిక మార్పిడి వంటి కీలక రంగాల్లో భారత్, ఆఫ్రికా దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడంపై ప్రధానంగా చర్చలు జరపనున్నారు. తెలంగాణ మహిళా నాయకత్వాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టేందుకు ఇదొక గొప్ప అవకాశంగా డికె అరుణ భావిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళల పురోగతి, రైతుల సంక్షేమం కోసం ఆమె చేసిన సేవలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ, "ప్రపంచ ప్రగతిలో తెలంగాణ పాత్రను మరింత బలంగా నిలబెట్టడమే నా లక్ష్యం. ఈ పర్యటన ద్వారా మహిళలు, రైతులు, యువతకు ఉపయోగపడే అవకాశాలను మన రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ పర్యటనతో భారత్ ఆఫ్రికా సంబంధాలు కొత్త దిశగా పయనిస్తాయని, అదే సమయంలో తెలంగాణ ప్రతిష్ఠ అంతర్జాతీయంగా ఇనుమడింప చేస్తుందన్నారు.

# వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు బిజెపిపై నిందలా?

## కాంగ్రెస్‌పై ఎంపి డా.లక్ష్మణ్ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు బిజెపిపై నిందలు వేస్తుందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఫ్రస్టేషన్లో ఉన్న సిఎం రేవంత్‌రెడి బిజెపిపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్లో హామీ ఇచ్చారు. ఏడు కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు.

# టైటిల్ పోరుకు సబలెంకా



**న్యూఢిల్లీ:** సబలెంకా అనిసిమోవాను అధిగమించి డబ్ల్యూటిఎ ఫైనల్స్ టైటిల్‌కు చేరుకుంది. ప్రపంచ నంబర్ వన్ అరినా సబలెంకా 6-3, 3-6, 6-3 తేడాతో అమండా అనిసిమోవాను ఓడించి ఎలెనా రైబాకినాతో ఫైనల్స్ పోరుకు అర్హత సాధించింది. ఇద్దరు క్రీడాకారులు తమ మొదటి బిల్లీ జీన్ కింగ్ ట్రోఫీని లక్ష్యంగా చేసుకుని తలపడనున్నారు. 2022 ఫైనలిస్ట్ సబలెంకా, రెండేళ్ల క్రితం ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో తలపడిన విజయంతో సహా, రైబాకినాపై 8-5 హెడ్‌టుహెడ్ రికార్డుతో ఆధిక్యంలో ఉంది. అనిసిమోవాతో ప్రారంభ మ్యాచ్‌లలో కఠినమైన పోటీ తర్వాత, ఇటీవల జరిగిన యుఎస్ ఓపెన్ ఫైనల్‌లో సబలెంకా 5-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లి, గంటలోపు తొలి సెట్‌ను కైవసం చేసుకోవడంతో ఆమెకు అనుకూలంగా మారింది. అంతకుముందు ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకున్న న్యూయార్క్ ఛాంపియన్, రెండవ సెట్‌లో అనిసిమోవా మొదటి నాలుగు గేమ్‌లను తిరిగి ఆడటంతో వెనుకబడిపోయింది. మూడో సెట్‌లో సబలెంకా వరుసగా ఏస్‌లు కొట్టి 3-3తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాతి గేమ్‌లో భారీ బ్యాక్‌హ్యాండ్ విన్నర్‌తో నిర్ణయాత్మక బ్రేక్‌ను సాధించి తన అమెరికన్ ప్రత్యర్థిని ఓడించింది. అంతకుముందు రైబాకినా జెస్సికా పెగులాను 4-6, 6-4, 6-3 తేడాతో ఓడించి, కింగ్ సౌద్ యూనివర్సిటీ స్పోర్ట్స్ అరీనాలో అద్భుతమైన రికార్డుతో ఫైనల్‌కు చేరుకుంది. రైబాకినా చేసిన 25వ అన్‌ఫోర్స్‌డ్ ఎర్రర్ కారణంగా 31 ఏళ్ల పెగులా తొలి స్టాంజాను దక్కించుకుంది, కానీ తదుపరి సెట్‌లో ఆమె 1-4 తేడాతో వెనుకబడి ఉండటంతో అకస్మాత్తుగా జోరు మారింది. పెగులా సమం చేయడానికి తీవ్రంగా ప్రయత్నించింది. కానీ 10వ గేమ్‌లో రైబాకినా గట్టిగా స్పందించి నిర్ణయాత్మక పోరాటంలో మళ్ళీ బ్రేక్‌లను మార్చుకుంది. ఎనిమిదో గేమ్ చివరిలో పెగులా నుండి ఫోర్‌హ్యాండ్ నెట్‌లోకి వెళ్లడంతో రైబాకినా ఆధిక్యాన్ని తిరిగి పొందింది, ఆమె తదుపరి గేమ్‌లో నిలుపుకుని తన అజేయ పరుగును కొనసాగించిన విజయాన్ని ఖాయం చేసుకుంది.



### హాంగ్‌కాంగ్ సిక్సెస్ నుంచి

# భారత్ ఔట్

## కువైట్ చేతిలో సంచలన ఓటమి

**న్యూఢిల్లీ:** కువైట్, యూఏఈ చేతిలో భారత్‌కు వరుస ఓటములు ఎదురై హాంగ్ కాంగ్ సిక్సెస్ టోర్నీ నుంచి ఔట్ అయింది. క్రికెట్‌లో టీమ్‌ఇండియాపై పసికూన కువైట్ 27 పరుగుల తేడాతో ఓడించింది. క్రికెట్‌లో పటిష్ఠమైన భారత్‌ను చిన్న దేశమైన కువైట్ ఓడించడం సంచలనం అయింది. కాంగ్ వేదికగా జరుగుతున్న హాంగ్ కాంగ్ సిక్సెస్ 2025 టోర్నీలో భారత్ మాజీ ఆటగాడు దినేష్ కార్తిక్ నేతృత్వంలో బరిలోకి దిగింది. ఈ టోర్నీలో భాగంగా భారత్ శనివారం పసికూన కువైట్‌ను ఢీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు షాక్ తగిలింది. ఆల్‌రౌండ్ ప్రదర్శన చూపించిన కువైట్ భారత్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. కువైట్ జట్టు కెప్టెన్ యాసిన్ పటేల్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన కువైట్ నిర్ణీత 6 ఓవర్లలో 5 వికెట్లకు 106 పరుగులు చేసింది. కెప్టెన్ యాసిన్ పటేల్ (58 నాటౌట్ ) సెంచరీతో చెలరేగగాడు. బిలాల్ తాహీర్ (25 పరుగులు) రాణించాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో మిథున్ 2, స్టువర్ట్ బిన్నీ, నదీమ్, దినేశ్ కార్తీక్ తలో 1 వికెట్ తీశారు. అనంతరం ఛేజింగ్‌లో భారత్ 5.4 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ దినేశ్ కార్తీక్ (8 పరుగులు), అభిమన్యు మిథున్(26 పరుగులు, 9 బంతుల్లో), షెహ్‌బాజ్ నదీమ్ (19), ప్రియాంక్ పాంచల్ (17) ఫెయిల్ అయ్యారు. కువైట్‌తో మ్యాచ్ అనంతరం భారత్, యూఏఈని ఢీ కొట్టింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ టీమ్‌ఇండియా ఓడడం గమనార్హం. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 6 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. మిథున్ (50), దినేష్ కార్తిక్ (42) రాణించారు. అనంతరం యూఏఈ 5.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 112 పరుగులు చేసి నెగ్గింది. ఈ ఓటమితో భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.



# భారత్‌దే టి20 సిరీస్

## ఆస్ట్రేలియాపై తీర్చుకున్న ప్రతీకారం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాపై టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుని సత్తా చూపించింది. టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం రోజున చివరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 2-1 తేడాతే టీమిండియా సొంతం చేసుకుంది. తొలి టీ20 కూడా వర్షార్పణం కాగా, మెల్‌బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. అనంతరం మూడు, నాలుగు టీ20ల్లో కంగారులను చిత్తు చేసిన భారత్ జట్టు సిరీస్‌లో 2-1తో ముందజ వేసింది. ఆ తర్వాత కీలకమైన ఐదో టీ20 శనివారం వర్షం కారణంగా రద్దు కావడంతో సిరీస్ భారత్ కైవసమైంది. చివరి మ్యాచ్‌లో ఆట నిలిచిపోయే సమయానికి భారత్ 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. తొలుత ఉరుములు, మెరుపులు రావడంతో ఆటను నిలిపేశారు. ఆ తర్వాత భారీ వర్షం కూడా తోడవడంతో మ్యాచ్‌ను అంపైర్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎంపికయ్యాడు. అభిషేక్ ఈ సిరీస్ అసాంతం అద్భుతమైన ప్రదర్శన కనపరిచాడు. నాలుగు మ్యాచ్‌ల్లో 159.09 స్ట్రైక్ రేటుతో 140 పరగులు చేశాడు. కాగా అంతకు ముందు వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో మార్ష్ సొంతం చేసుకున్నాడు.

# రాత్రికి రాత్రే సూపర్ స్టార్లు

## రిచ్ లీగ్ ఐపిఎల్‌తో కోట్లల్లో సంపాదన.. టాప్ 10లో రోహిత్ నం.1



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత రిచ్ లీగ్‌గా నిలిచిన ఐపీఎల్‌తో రాత్రికి రాత్రే సూపర్ స్టార్లుగా మారిన క్రికెటర్లు కోట్లు సంపాదించుకుంటున్నారు. ఇప్పటివరకు జరిగిన 18 సీజన్ల ఐపీఎల్ చరిత్రలో అత్యధికంగా సంపాదించిన టాప్10 ప్లేయర్లలో హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. 2008 నుంచి 2025 వరకు అతని మొత్తం ఆదాయం రూ.178.6 కోట్లుగా ఉంది. ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా 5 ఐపీఎల్ టైటిళ్లు అందించిన రోహిత్ టోర్నీ ప్రారంభంలో డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2011లో ముంబైలో చేరిన తర్వాత అతని విలువ క్రమంగా పెరిగింది. తర్వాత స్థానంలో ఉన్న ఎంఎస్ ధోని నాయకత్వంలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది.

ఐపీఎల్‌లో అతడు రూ.176.84 కోట్లు సంపాదించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్ ధోనీనే. ఇక తొలి నుంచి ఆర్సీ బెంగళూరుకే ప్రాతినిథ్యం వహిస్తున్న విరాట్ కోహ్లీ రూ.173.2 కోట్లు వెనుకేసుకున్నాడు. మిస్టర్ ఐపీఎల్ సురేశ్ రైనా 2008 నుంచి 2021 వరకు రూ.110.74 కోట్లు సంపాదించాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఛాంపియన్‌గా నిలవడంతో రైనా కీ రోల్ ప్లే చేశాడు. ఐపీఎల్‌లో ఇటు బ్యాట్‌తో అటు బంతితో చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో కీలక పాత్ర పోషించిన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా రూ.109 కోట్ల గడించాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో కీలక ప్లేయర్‌గా కొనసాగుతున్న వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ రూ.107.25 కోట్లు సంపాదించాడు.

ఐపీఎల్ ద్వారా రూ.102.52 కోట్లు సంపాదించిన దక్షిణాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్ సంచలన బ్యాటింగ్‌తో అలరించాడు. ప్రస్తుత టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఐపీఎల్ సమయంలో రూ.94.62 కోట్లు కూడబెట్టాడు. కేకేఆర్‌కు కెప్టెన్‌గా 2 టైటిళ్లు, కోచ్‌గా ఒక టైటిల్ గెలిపించాడు. ఐపీఎల్‌లో వివిధ టీమ్‌లకు ప్రాతినిధ్యం వహించిన టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ రూ.91.8 కోట్లు సంపాదించాడు. మాజీ వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ అనేక జట్ల తరుపున ఆడిన దినేష్ కార్తీక్ ఐపీఎల్ రూ.86.92 కోట్లు అందుకున్నాడు.



### ఫిడే వరల్డ్ కప్‌లో అర్జున్, హరికృష్ణ

# అద్భుత విజయం

## గుకేష్, ప్రజ్ఞా, విదిత్ డ్రా

**న్యూఢిల్లీ:** ఫిడే ప్రపంచ కప్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎ అర్జున్, పెంటాల హరికృష్ణ అద్భుత విజయాలు నమోదు చేయగా, డి గుకేష్, ఆర్ ప్రజ్ఞానంద, గుజరాతీ విదిత్ బ్లాక్ తో డ్రా గా ముగించారు. పనాజీలో జరిగిన ఫిడే ప్రపంచ కప్, రౌండ్ 3లో అర్జున్, ఉజ్బెకిస్తాన్‌కు చెందిన షంసిద్దీన్ వోఖిడోవ్‌ను కేవలం 30 ఎత్తుగడలలోనే ఓడించి టోర్నమెంట్‌లో తన అజేయ పరుగును పెంచుకున్నాడు. మొదటి రౌండ్‌లో బై పొందిన 21 ఏళ్ల ఈ యువకుడు ఇప్పుడు వరుసగా మూడు విజయాలు సాధించాడు. ప్రారంభం నుంచే ఖచ్చితమైన నియంత్రణను ప్రదర్శిస్తూ, అర్జున్ విజేత స్థానంలో తన సమయాన్ని వెచ్చించి క్లీన్ ఫినిషింగ్‌ను లెక్కించాడు. ఆత్మవిశ్వాసంతో నాల్గవ రౌండ్‌కు ఒక అడుగు దగ్గరగా వెళ్ళాడు. ప్రారంభంలో హరికృష్ణ రౌండ్ 3లో బెల్జియంకు చెందిన డేనియల్ దర్ధాను 25 ఎత్తుగడలలో ఓడించి విజయం సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 39 ఏళ్ల అతను సిసిలియన్ క్లాసికల్ వేరియేషన్‌ను ఉపయోగిస్తూ, తన ప్రత్యర్థిని అయోమయానికి గురి చేశాడు. అలాగే గుకేష్, ప్రజ్ఞానంద, విదిత్ బ్లాక్ పావులతో డ్రాల్లో నిలకడగా ఉన్నారు. ఇతర భారతీయ పోటీదారులలో, గుకేష్ జర్మనీకి చెందిన ఫ్రెడెరిక్ స్వాన్నేతోను, ప్రజ్ఞానంద అర్మేనియాకు చెందిన రాబర్ట్ హోవన్నిస్యాన్‌తో డ్రా చేసుకున్నారు. విదిత్ అమెరికన్ గ్రాండ్ మాస్టర్ సామ్ షాంక్లాండ్‌తో పాయింట్‌ను పంచుకున్నాడు. ఈ ముగ్గురూ ఇప్పుడు తిరిగి వచ్చే ఆటలను తెల్లటి పావులతో ఆడతారు.

# వాణిజ్యం

# డిజిటల్ గోల్డ్‌పై జరజాగ్రత్త సుమా!

## ఇన్వెస్టర్లకు సెబీ అలర్ట్..



**న్యూఢిల్లీ, నవంబరు 8:** బంగారంలో పెట్టుబడులకోసం ఇటీవలికాలంలో డిజిటల్ గోల్డ్‌పైనే ఎక్కువ ఆధారపడుతున్నారు. ఇంటినుంచే కొనుగోలుకు అవకాశం రావడంతో ఈ తరహా కొనుగోళ్లకు ఎక్కువమంది మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ డిజిటల్ లేదా ఆన్‌లైన్‌ప్లాట్‌ఫామ్‌లలో లభించే బంగారం ఉత్పత్తులపైఅప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉందని శనివారం ప్రకటించింది.

కొన్ని డిజిటల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలు పెట్టుబడిదారులకు డిజిటల్ గోల్డ్ ఇగోల్డ్ ఉత్పత్తులను అందిస్తున్నట్లు మాదృష్టికి వచ్చిందని, బంగారంలోపెట్టుబడికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ గోల్డ్ ప్రచారంలోకి వచ్చిందని ప్రస్తుత చట్టాలప్రకారం అవి సెక్యూరిటీలు, కమోడిటీ డెరివేటివ్‌లు కావని వాటికి సెబీ నియంత్రణ వర్తించదని స్పష్టంచేసింది.

సెబీ నిబంధనల వెలుపలే అవి పనిచేస్తాయని, దీనివల్ల సెక్యూరిటీల మార్కెట్‌పరంగా ఇన్వెస్టర్లకు రక్షణ విధానాలు ఏవీ కూడా వర్తింపచేయలేమని వెల్లడించింది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్‌పార్టీ, నిర్వహణ రిస్కులు పొంచి ఉంటాయని తెలిపింది. సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణ పరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని తెలిపింది. ఫండ్స్ అందించే ఇటిఎఫ్‌లు, స్టాక్ ఎక్ఛేంజిల్లో ట్రేడ్ అయ్యే ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌లు వంటివిసెబీ పరిధిలో ఉంటాయని వీటిని రిజిస్టరుఅయిన మధ్యవర్తులనుంచి కొనుగోలుచేసుకోవచ్చని సెబీ సూచించింది.



### వచ్చే 3 నెలల్లోనూ

# ఆటోమొబైల్ సేల్స్ వృద్ధి

## జిఎస్టీ తగ్గింపు, గ్రామీణ ఆదాయం వృద్ధి కీలకమని ఫాడా అంచనాలు

**న్యూఢిల్లీ,నవంబరు 8:** భారత్ ఆటోమొబైల్ సేల్స్ వచ్చేమూడునెలల్లో కూడా ఆశాజనకంగా ఉంటాయన్న అంచనాలున్నాయి. జిఎస్టీ రేట్ హేతుబద్ధీకరణ, గ్రామీణుల ఆదాయంలో వృద్ధి వంటి వాటితో వచ్చే మూడు నెలల్లోకూడా కొనుగోళ్లు పెరగవచ్చని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ ఫాడా తెలిపింది. అక్టోబరులో ఆల్‌టైమ్ గరిష్టస్థాయిలో అంటే4.02 మిలియన్ వాహనాలు విక్రయించామని,గత ఏడాదితోపోలిస్తే 40.53శాతం వృద్ధినమోదయిందని చెపుతోంది. జిఎస్టీ 2.0 అమలులోకి వచ్చినతర్వాత గ్రామీణ ఆదాయవనరులు పెరిగాయిన, పెళ్లిళ్ల వంటిశుభకార్యాలయాల సందర్భంగా సీజనల్ డిమాండ్‌కూడా పెరిగిందని చెపుతున్నారు. ఏడాదిచివరిలో ఇచ్చే ఆఫర్లతోపాటు కొత్త సంవత్సర రిజిస్ట్రేషన్లు కూడా పెరుగుతాయని ఫాడా డీలర్ సర్వేప్రకారం 70శాతం వృద్ధి ఉండవచ్చని చెపుతున్నారు. అక్టోబరులో ప్యాసింజర్ వాహనాలు 11శాతం పెరిగి ఐదులక్షలు క్రాస్ అయ్యాయి. టూవీలర్లుకూడా 3.15 మిలియన్ యూనిట్లు సేల్స్‌తో 52శాతం పెరిగాయి. అక్టోబరులో రిటైల్ విక్రయాలు 40.5శాతం వృద్ధినమోదు చేసాయని ఫాడా అధ్యక్షుడు సిఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. 2025లో ఉన్న 42 రోజుల పండుగల కాలంలో మొత్తంగా రిటైల్ వాహనాల విక్రయాలు 21శాతంపెరిగి 5.23 మిలియన్ యూనిట్లువరకూ అమ్ముడుపోయినట్లు ఫాడా చీఫ్ తెలిపారు.

# మార్కెట్ విలువల్లో జియో 170 బిలియన్ డాలర్లు!

## ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల అంచనాలు

**ముంబయి, నవంబరు 8:** మార్కెట్లలో లిస్టింగ్ అవుతున్న జియో ప్లాట్‌ఫామ్స్ మార్కెట్ విలువలు 170 బిలియన్ డాలర్లుగా ఇన్వస్ట్‌మెంట్ బ్యాంకర్లు విలువలు కట్టడంతో సంస్థ విలువలు మరింతపెరిగాయి. భారత్‌లో ముందెన్నడూ లేనివిధంగా ఐపిఒ ఆఫరింగ్స్ తెస్తోందని కూడా ఇన్వెస్టర్లు చెపుతున్నారు. భారతి ఎయిర్‌టెల్ 143 బిలియన్ డాలర్ల విలువలు కడితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు 185 బిలియన్ డాలర్లుగా అంచనావేసారు. ఈ మూడు టాప్ కంపెనీలు మార్కెట్ విలువలపరంగా భారత్‌లో దిగ్గజకంపెనీలుగానే కొనసాగుతున్నాయి. అదే జియో మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు 225 బిలియన్ డాలర్లు అంటే 20 లక్షల కోట్ల రూపాయలుగా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు చెపుతున్నారు. 2026 మొదటి అర్ధభాగంలో జియో ఐపిఒకు వస్తుందని చెప్పినట్లుగానే సంస్థ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు, లీడ్‌మేనేజర్లను సిద్ధంచేసుకుంది. జియో మొట్టమొదటి ఐపిఒయే ప్రపంచ వాణిజ్యంలో రికార్డుస్థాయిలో ఉంటుందన్న అంచనాలున్నాయి. 2006లో రిలయన్స్ పెట్రోలియం



ఇదేవిధంగా ఐపిఒ జారీచేసిందని ఇన్వెస్టర్లు అంటున్నారు. జియో ఇప్పటివరకూ వ్యూహాత్మక పెట్టుబడులద్వారా 10 బిలియన్ డాలర్లు ఐదేళ్ల క్రితమే సాధించింది. మెటా, ఆల్ఫాబెట్ వంటి దిగ్గజకంపెనీలు టెక్నాలజీసాయం అందిస్తున్నాయి. పెట్టుబడులు పెట్టాయి. తొలిదశలో సుమారు 6 బిలియన్ డాలర్లకుపైగా ఐపిఒ ఉంటుందని అంచాలున్నాయి. జియోలో 2.5 శాతం ఈక్విటీ తోనే సుమారు 150 బిలియన్ డాలర్లవరకూ పెట్టుబడులు ఆకర్షించవచ్చన్న అంచనాతో ఉంది. ఎగువసర్క్యూట్ విలువలకు వెళితే 4.3 బిలియన్ డాలర్లవరకూ ఉంటుందని అంచనా. సెప్టెంబరునాటికి జియో 50.6 కోట్లమంది కస్టమర్లు ఉన్నారు. సగటు చందారూపంలో జియోకు 211.4 రూపాయలుగా వస్తోంది.



# రూ.13,740.43 కోట్ల ఎఫ్‌పిఐలు విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, నవంబరు 8:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈ వారంలో అధికశాతం విక్రయాలు జరిపారు. మార్కెట్లనుంచి 13,740.43 కోట్ల విలువైన పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారు. ఈనెల 3 నుంచి ఏడో తేదీవరకూ విత్‌డ్రాల పరంపర కొనసాగిందని ఎన్ఎస్‌డిఎల్ గణాంకాలు చెపుతున్నాయి. ఎఫ్‌పిఐలు సోమవారం ఒక్కరోజే 6422.49 కోట్లు వెనక్కి తీసుకన్నారు. ఆతర్వాత శుక్రవారం 3754కోట్లు విత్‌డ్రాచేసారు. గురువారం ఒక్కరోజే స్వల్పంగా పెట్టుబడులు అంటే 20.14 కోట్లు వచ్చాయి. మళ్లీ మంగళవారం కూడా 1583.52 కోట్లు ఇన్వెస్టర్లు విత్‌డ్రాచేసుకున్నారు.

అక్టోబరులో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 3902 కోట్లు కొనుగోళ్లుజరిపితే నవంబరులో తమ పెట్టుబడులు విత్‌డ్రాచేసుకున్నారని జియోజిత్ ఇన్వెస్ట్ ఛీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త డా.వికె విజయకకుమార్ తెలిపారు. నవంబరులో ఎనిమిదోతేదీవరకూ పరిశీలిస్తే 13,367 కోట్లు విత్‌డ్రాచేసారని, దీన్నిబట్టి మొత్తం విదేశీ ఇన్వెస్టర్లు 2025లో ఇప్పటివరకూ 2,07,568కోట్లు వెనక్కితీసుకున్నట్లు తేలిందని ఆయన వివరించారు. ఇందుకు రూపాయి క్షీణత కూడా ఒకకారణం అని చెప్పవచ్చు. 88.72 రూపాయలుగా చెలామణీలో కొనసాగింది. అదే శుక్రవారం 88.60 రూపాయలుగా కొనసాగింది. దీనివల్లనే ఎఫ్‌పిఐలపై అమ్మకాల ఒత్తిడిపెరిగిందనే చెప్పాలి. ఇక డెట్ విభాగంలో ఎఫ్‌పిఐలు మిశ్రమంగా ఉన్నాయి. డెట్ ఎఫ్ఎఆర్ కేటగిరీలో విదేశీ ఇన్వెస్టర్లు బయ్యర్లుగా ఉన్నారు. 1,003.81 కోట్లుగా ఇన్వెస్ట్‌చేసారు. డెట్ విఆర్ఆర్ సెగ్మెంట్‌లో 1,416.67 కోట్లు ఇన్వెస్ట్‌చేసారు. ఇక జనరల్ డెట్ లిమిట్‌కేటగిరీలో 1857.59 కోట్లు విత్‌డ్రా అయ్యాయి.

### వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలో

# టాప్ టెన్‌లో ఎస్‌బిఐ!



**న్యూఢిల్లీ, నవంబరు 8:** భారతీయ స్టేట్‌బ్యాంకు వచ్చే ఐదేళ్లలో ప్రంచంలోనే టాప్ పది బ్యాంకుల్లో ఒకటిగా నిలిచేందుకు కృషిచేస్తోంది. ఇప్పటికే దేశంలో నంబర్‌వన్ బ్యాంకుగా నిలిచిన ఎస్‌బిఐ 100 లక్షలకోట్ల బిజినెస్ టర్నోవర్ అధిగమించింది. ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి మాట్లాడుతూ క్యాపిటల్ అడక్వసీ రేషియో 15శాతం, కోర్ ఈక్విటీ టైర్ అంటే సిఇటి-1 12శాతంగా ఉండాలన్న లక్ష్యం ఉందన్నారు. 2025లో సెప్టెంబరునాటికి బ్యాంకు సిఎఆర్ 14.62శాతంగా ఉంది. బ్యాంకుకు ఆరు నుంచి ఏడులక్షలకోట్ల మూలధన నిల్వలునానయని, లాభాలను పెంచుకోవడంద్వారా మూలధన వనరులను కూడా పెంచుకోగలిగామని వెల్లడించారు.

ఈ టర్నోవర్ పెరగడం ద్వారా ఇతర హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, రిలయన్స్, భారతి ఎయిర్‌టెల్, ఐసిఐసిఐబ్యాంకుల జాబితాలో చేరింది. సెప్టెంబరు త్రైమాసికంలోనే బ్యాంకు 10శాతం లాభాలను పెంచుకోగలిగింది. 20,160 కోట్ల నికరలాభాలు ఆర్జించింది. వనయవసాయం, ఎంఎస్ఎంఇ, రిటైల్ రంగాల్లో పటిష్టమైన పనితీరు చూపింది. అలాగే యెస్‌బ్యాంకులో వాటా విక్రయం కూడా బ్యాంకుకు కలిసొచ్చింది.

# మూడేళ్లకు గాను అమెరికాలో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్



**శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబరు 8:** మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్ తమ కంపెనీ అమెరికాలో 2028 నాటికి 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతుందని ప్రకటించారు. మౌలిక వనరులు, ఉపాధికల్పనలోనే ఈ పెట్టుబడులుంటాయని వెల్లడించారు. ప్రత్యేకించి ఎఐ టెక్నాలజీ ఆధారిత డేటా కేంద్రాలను అమెరికా వ్యాప్తంగా ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేకించి ఎఐ టెక్నాలజీ వృద్ధికోసం 600 బిలియన్ డాలర్లు వెచ్చించనున్నది. అలాగే ఉద్యోగుల నియామకాలు కూడా మరింతపెరగనున్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటు ఇందుకు కీలకమని ప్రకటించిన జుకర్‌బెర్గ్ మౌలికవనరులు కూడాముఖ్యమేనన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టుల్లో 30 వేల మంది నిపుణులతో కూడి ఉన్నాయని, మరో ఐదేవేల మంది ఆపరేషనల్ విభాగంలో 2010 నుంచి కొనసాగుతున్నట్లు తెలిపింది. అమెరికా కస్టమర్లు, జనరల్ కాంట్రాక్టర్లు, ఉత్పత్తిదారులనుంచిదేశవానయప్తంగా మరో 20 బిలియన్ డాలర్ల బిజినెస్ రాగలదన్న ధీమా వ్యక్తంచేసారు. అలాగే అమెరికా పవర్‌గ్రిడ్స్ ఇంధన ఉత్పత్తిలో తాము 15 గిగావాట్ల కొత్త ఇంధన సామర్థ్యం పెంచుకోగలిగామని చెప్పారు. సిఎస్ఆర్ పరంగా స్కూళ్లకు గ్రాంట్లుగా 58 మిలియన్ డాలర్లు ఇచ్చామని మెటా జుకర్‌బెర్గ్ వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14